ప్రజాశక్తి
శుక్రవారం 09 ఆగస్టు 2024
5
కర్నూలు





వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, నాయకులు

శిశువులకు అందని వైద్యం

- సిహెచ్‌సిల్లో సౌకర్యాల కొరత
- శ్రద్ధ చూపని అధికార యంత్రాంగం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో శిశువులకు సరైన వైద్యం అందడం లేదు. సిహెచ్‌సిల్లో ప్రత్యేక యూనిట్లు ఉన్నా వాటిలో సౌకర్యాల కొరతతో మెరుగైన వైద్య సేవలు లభించడం లేదు. పెద్దాసుపత్రులకు రెఫర్ చేస్తుండటంతో సామాన్యులకు వైద్యం భారంగా మారుతోంది. అధికార యంత్రాంగం శ్రద్ధ చూపకపోవడంతో ప్రత్యేక యూనిట్లు ఉన్నా వాటిలో సేవలు అందడం లేదు..

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 87 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 18 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు(సిహెచ్‌సిలు), రెండు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలోని కొన్ని సిహెచ్‌సిల్లో ఏర్పాటు చేసిన స్పెషల్ న్యూబార్న్ కేర్ యూనిట్లు (ఎస్ఎన్‌సియు) సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. నవజాత శిశుశుల్లో నిమోనియాను గుర్తించేందుకు శిశువు దగ్గరికి వెళ్లి తీసేందుకు వీలుగా పోర్టబుల్ ఎక్స్‌రే పరికరంయ ఉండాలి. గుండె సంబంధింత సమస్యలను తెలుసుకునేందుకు 2డి ఏకో పరికరం అవసరం. వీటిని అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచన చేయడం లేదు. దీంతోపాటు ఫొటోథెరపే యూనిట్స్, న్యూబార్న్ బసెనెట్స్, బిలిరూబినోమిటర్లు, బిలిమిటర్, పల్స్‌ఆర్సీమీటర్లు అందుబాటులో ఉండాలి. చాలా చోట్ల ఇవి అందుబాటులో లేక పెద్దాసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు. వారంతా కర్నూలు సర్వజన ఆసుపత్రిపై ఆధారపడాల్సి వస్తోంది. అక్కడా పడకలు సరిపోక ప్రైవేటుకు తీసుకెళ్తున్నారు. ఇది పేదలకు భారంగా మారింది. హైరిస్కు ప్రసవాలతో పాటు పుట్టిన వెంటనే చిన్నారులకు సమస్యలుంటేకర్నూలు సర్వజన వైద్యశాలలోని చిన్న పిల్లల విభాగానికి తీసుకొస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచే కాక తెలంగాణ రాష్ట్రం, అనంత పురం, వైఎస్ఆర్ కడప, ప్రకాశం తదితర జిల్లాల నుంచి రెఫరల్ కేసులు ఎక్కువగా వస్తుంటాయి. కర్నూలు జిజిహెచ్‌లో మూడు ఎన్ఐసియు వార్డులు ఉండగా వాటిల్లో 60 పడకలున్నాయి. పుట్టిన వెంటనే ఏడవని పిల్లలు, బరువు తక్కువగా ఉండటం, ఇన్ఫెక్షన్, మూర్ఛ బారిన పడినవారు, గుండె, ఊపిరితిత్తుల వంటి సమస్యలకు చికిత్స అందిస్తారు. అక్కడున్న పడకల కంటే చేరే వారి సంఖ్య అధికంగా ఉండటంతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తున్నారు. ఆదోని పట్టణంలో మాతా శిశుఆసుపత్రిలో పది పడకలతో నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పడకలు సరిపోకపోవడంతో ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్తున్నారు. పత్తికొండ సిహెచ్‌సిలో సమజాత శిశువు సంరక్షణ కేంద్రం లేకపోవడంతో ఆదోని, కర్నూలు వెళ్తున్నారు. ఎమ్మిగనూరు ప్రభుత్వ అనుపత్రిలోని నవజాత శిశు కేంద్రంలో ఆధునిక యంత్రాలున్నా స్థలం చాలకపోవడంతో వాటిని వినియోగించకుండా మూలన పడేశారు. కోసిగి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెలా 120 నుంచి 150 ప్రసవాలు జరుగుతున్నాయి. శిశు సంరక్షణ కేంద్రం లేకపోవడంతో పెద్దాసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు. డోన్‌లో నవజాతు సంరక్షణా కేంద్రం ఉన్నా సరైన సౌకర్యాలు లేకపోవడంతో కర్నూలుకు రెఫర్ చేస్తున్నారు. అధికారులు శ్రద్ధ పెట్టకపోవడం వల్లే శిశువులకు మెరుగైన వైద్యం అందడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



ప్రయివేటులో దోచేస్తున్నారు..

పిహెచ్‌సిలు, సిహెచ్‌సిల నుంచి కర్నూలుకు రెఫర్ చేసిన కేసుల్లో ఎక్కువగా ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్తున్నారు. అక్కడికెళ్లిన తర్వాత ఆరోగ్యశ్రీ పేరుతో దగా చేస్తున్నారు. ఆసుపత్రిలో చేర్చుకున్న తరవుఅత కొన్ని పరీక్షలకు ఆరోగ్యశ్రీ వర్తించదంటూ పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారు. అప్పుడే పుట్టిన శిశువుకు పచ్చ కామెర్లు ఉన్నట్లు నిర్ధారణ అయితే ఫోటోథెరపీ ద్వారా చికిత్స అందించాల్సి ఉంది. అందుకు ప్రయివేటులో రోజుకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకూ వసూలు చేస్తున్నారు. దీంతో సామాన్యుల జేబు ఖాళీ అవకతప్పడం లేదు.

హంద్రీనీవా కాల్వ గండితో నష్టపోయిన

రైతులను ఆదుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

వెల్దుర్తి మండలం మల్లెపల్లి దగ్గర గత మూడు రోజుల క్రితం హంద్రీనీవా కాల్వకు గండి పడటంతో మూడు మండలాలకు సంబంధించిన దాదాపు 250 ఎకరాల భూమి కోతకు గురై భారీ నష్టం జరిగిందని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ప్రతినిధి బృందం తరపున జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి ఇతర నాయకులతో కలిసి జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, డిఆర్ఒ మధుసూదన్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ సిపిఎం ప్రతినిధి బృందం గండి పడిన హంద్రీనీవా కాల్వను, కోతకు గురైన పంట పొలాలను పరిశీలించినట్లు తెలిపారు. గండి పడిన ప్రాంతంలో మూడు మండలాలకు సంబంధించిన రైతులు ఉన్నారని చెప్పారు. ఈ ఘటనలో హెచ్ఎన్ఎస్ఎస్ అధికారుల నిర్లక్ష్యం ఉందని, ఈ ప్రాంతంలో గతంలోనే రెండుసార్లు గండి పడినప్పటికీ శాశ్వతమైన సిమెంట్ బండ్ వేయకుండా పైపైన మట్టి కట్ట వేయడంతో రైతులకు భారీ నష్టం జరిగిందని తెలిపారు. ఆ రైతులు వేసుకున్న పంటతో పాటు భూమి కోతకు గురి కావడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. భూమి దాదాపు 3 నుంచి 4 అడుగుల లోతు కోతకు గురి కావడంతో రైతులు కోలుకోలేని పరిస్థితి ఉందని అన్నారు. అగ్రికల్చర్ అధికారులు, రెవిన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయం చేసుకొని భారీగా నష్టపోయిన రైతులకు కోతకు గురైన భూమికి, నష్టపోయిన పంటకు నష్ట పరిహారం ఇచ్చేలా నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి ఇవ్వాలని కోరారు. ప్రతిసారి కోతకు గురవుతున్న హంద్రీనీవా కాల్వకు ఆ ప్రాంతంలో సిసి బండ్ వేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్ బాబు, గురు శేఖర్ తదితరులు ఉన్నారు.

సెప్టెంబర్ 30లోగా

పురోగతి సాధించాలి

- నీతి అయోగ్ సిఇఒ బివిఆర్.సుబ్రమణ్యం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఆస్పిరేషనల్ జిల్లా, బ్లాకులకు సంబంధించిన ఇండికేటర్స్‌లో సెప్టెంబర్ 30వ తేదిలోపు పురోగతి సాధించాలని నీతి అయోగ్ సిఇఒ బివిఆర్.సుబ్రమణ్యం ఆదేశించారు. గురువారం ఢిల్లీ నీతి అయోగ్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని రాష్ట్రాలలోని జిల్లాల కలెక్టర్లతో ఆస్పిరేషనల్ బ్లాక్‌కు సంబంధించిన వివిధ అంశాలపై నీతి అయోగ్ సిఇఒ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నీతి అయోగ్ సిఇఒ మాట్లాడుతూ భారతదేశంలోని వెనుకబడిన మండలాలను అభివృద్ధి చేయడం కోసం 500 మండలాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీటిని అభివృద్ధి చెయ్యడం కోసం ఆస్పిరేషనల్ బ్లాక్స్ అనే కార్యక్రమం నీతి అయాగ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు. ఈ మండలాల్లో అభివృద్ధి చేయడం కోసం 39 ఇండికేటర్స్‌ను ప్రవేశ పెట్టి వంద శాతం పురోగతి సాధించాలనేది కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. అందుకు 39 ఇండికేటర్స్‌లో మొదటిగా 6 ఇండికేటర్స్ ఎంపిక చేసి సంపూర్ణత అభియాన్ అనే కార్యక్రమం ద్వారా (యాంటినేటల్ కేర్) 3 నెలలలోపు ఉన్న గర్భిణులను గుర్తించి వారిని రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. డయాబిటీస్, హైపర్ టెన్షన్‌ను పూర్తి స్థాయిలో స్క్రీనింగ్ చేయాలన్నారు. ఐసిడిఎస్‌కు గర్భిణులకు సంబంధించి వంద శాతం టేక్ హోం రేషన్ అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో సాయిల్ హెల్త్‌కార్డ్స్ అందజేయాలని ఆదేశించారు. డిఆర్‌డిఎకు సంబంధించి ఉన్న గ్రూపులలో అర్హులైన వారికి రివాల్వింగ్ ఫండ్స్ అందజేయాలన్నారు. ఈ ఇండికేటర్స్‌కు సంబంధించి సెప్టెంబర్ 30వ తేదిలోపు పురోగతి సాధించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, సిపిఒ హిమప్రభాకర్ రాజు, ఇంఛార్జి డిఎంహెచ్ఒ భాస్కర్, ఇంఛార్జి ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మి, డిఆర్డిఎ పిడి సలీం బాషా, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుల గొంతుక ప్రజాశక్తి

- నిజాలను నిర్భయంగా రాస్తుంది
- ప్రజాస్వామ్యానికి ఊపిరి పోసే సాధనం
- ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ సభలో వక్తలు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

సామాన్యుల గొంతుక ప్రజాశక్తి అని, నిజాలను నిర్భయంగా రాస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ సభను కర్నూలు ఎంపీపీ హాల్‌లో ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహా అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ప్రజాశక్తి ప్రచురించిన వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధాన్ని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, అతిథులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అండదండగా ఉంటూ సమస్యలను ఎలుగెత్తి చాటే పత్రిక ప్రజాశక్తి అని తెలిపారు. ప్రజల కోసమే ప్రజాశక్తి పనిచేస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తుందని, పాలకుల తప్పులను సరి చేసేలా వార్తలు, కథనాలు ఉంటాయన్నారు. ప్రజాశక్తితో తమకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల తరపున నిలబడి పనిచేస్తుందన్నారు. కర్నూలు వరదల సమయంలో, కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు కూడా చేపట్టిందన్నారు. జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తన వంతు కృషి చేస్తుందని, దీనికి అందరూ కలిసి రావాలని ఆమె కోరారు. ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ బి.శంకర్ శర్మ మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థలో మీడియా నాలుగో స్తంభంగా నిలిచిందని, ప్రజాస్వామ్యానికి ఊపిరి మీడియా అని చెప్పారు. ప్రజాశక్తి బాధ్యతాయుతంగా పనిచేస్తుందన్నారు. ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశక్తి మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి పుల్లయ్య మాట్లాడుతూ ప్రజల కోసం బ్రతికే పత్రికకు చావు లేదని, అది ప్రజాశక్తి అని తెలిపారు. అనేక మీడియా సంస్థలు మూతపడుతుంటే ప్రజాశక్తి నూతన ఉత్తేజాన్ని నింపుకొని కొత్తదనంతో యంత్రాలను సమకూర్చుకొని కలర్ పేజీల్లోకి వెళ్లడం అభినందనీయమన్నారు. ప్రజాశక్తి పాఠకుడిగా తాను గర్వపడుతున్నానన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ ప్రధాన మీడియా కార్పొరేటు శక్తుల చేతుల్లో బంధీ అయిందన్నారు. దేశంలో మీడియాపై దాడులు పెరిగాయని, ఎన్‌డిటివిపై కార్పొరేట్ సంస్థల ఆధిపత్యమే అందుకు నిలువెత్తు సాక్ష్యమని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా జడియకుండా ముందుకు సాగుతున్న పత్రిక ప్రజాశక్తి అని చెప్పారు. కారల్ మార్క్స్ జర్నలిస్టుగా పనిచేసే రోజుల్లో నాటి పార్లమెంటులో జరిగిన చర్చల సారాంశాన్ని ప్రజాకోణంలో ఎలా రాశాడో వివరించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కె.బాబురావు మాట్లాడుతూ ప్రజాశక్తి అభివృద్ధిలో సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. కత్తికన్నా కలం గొప్పదన్న నానుడిని ప్రజాశక్తి నిరూపించిందన్నారు. తన విద్యార్థి దశలో ప్రజాశక్తి ఏజెంట్‌గా పనిచేసిన జ్ఞాపకాలను ఆయన గుర్తు చేశారు. ప్రయివేటు ఇంజనీరింగ్ కాలేజీల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కెవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మదగజం లాంటి నాయకులను సైతం కదిలించే సాధనం ప్రజాశక్తి అన్నారు. ప్రభుత్వానికి ప్రశ్నల పత్రంగా ప్రజాశక్తి నిలుస్తుందన్నారు. ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు పిబివి సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థి దశలో నుంచి ప్రజాశక్తితో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విజానాన్ని పెంపొందించే పత్రికగా ప్రజాశక్తి ఉంటుందన్నారు. ప్రయివేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం జిల్లా అధ్యక్షులు వాసుదేవయ్య మాట్లాడుతూ తన చిన్నతనంలో లైబ్రరీకి వెళితే అక్కడ ప్రజాశక్తి మరికొన్ని పత్రికలు మాత్రమే కనిపించేవన్నారు. ప్రజాశక్తి దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. క్రెడాయ్ కన్వీనర్ నగరూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాశక్తి తమ కుటుంబంలో భాగం అన్నారు. తన తండ్రి కాలంనాటి నుంచి పత్రికతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర జిల్లాల విభజన తరువాత కర్నూలు జిల్లా అత్యంత వెనుకబాటుకు గురైందన్నారు. కొత్త పరిశ్రమలను, ప్రాజెక్టులను నిర్మించడంతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకు నూతన ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆనంద్ బాబు మాట్లాడుతూ ప్రజాశక్తికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాశక్తి డెస్క్ ఇంఛార్జి పానుగంటి చంద్రయ్య వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురు శేఖర్, ప్రజాశక్తి జిల్లా ఇంఛార్జి రాజు, ఎడిషన్ కమిటీ సభ్యులు ఎస్ఎడి బాషా, ఎంయు వినయ్ కుమార్, మంగయ్య, ఎల్లాగౌడ్, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, డిసిసి అధ్యక్షులు బాబురావు, ప్రముఖులు జి.పుల్లయ్య, కెవి.సుబ్బారెడ్డి, పిబివి సుబ్బయ్య, నగరూరు శ్రీనివాసులు, వాసుదేవయ్య తదితరులు



మాట్లాడుతున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత



మాట్లాడుతున్న ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్ శర్మ

పాఠశాల కమిటీ చైర్మన్లు ఏకగ్రీవం

ప్రజాశక్తి - వెల్దుర్తి

మండలంలోని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 47 మండల ప్రాథమికోన్నత పాఠశాలలకు, 13 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు టిడిపి బలపరిచిన వారిని చైర్మన్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెల్దుర్తి కస్తూరిబా స్కూల్ ఎన్నిక మాత్రం వాయిదా పడింది.

కర్నూలు హాస్పిటల్ : కల్లూరు మండలంలోని 76 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు ఎంఇఒలు శ్రీనివాసులు, వనజ కుమారి తెలిపారు.

కర్నూలు హాస్పిటల్ : కస్తూరి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్‌గా టిడిపి బలపరిచిన శ్రీనివాసులు, వైస్ చైర్మన్గఆ లక్ష్మీ నరసమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిడిపి 29వ డివిజన్ ఇన్‌ఛార్జ్ ఎస్‌కె.శ్రీనివాసరావు, 30వ డివిజన్ ఇన్‌ఛార్జ్ ఈ.పుల్లయ్య గౌడ్, వార్డు నాయకులు సి.చంద్రమౌళీశ్వర రెడ్డి, టి.భాస్కర్ రెడ్డి, కె.రామకృష్ణ, నాగమద్దిలేటి, జిజి.రమేష్ బాబు, రాజేష్ పాల్గొన్నారు. చైర్మన్ టి.శ్రీనివాసులు, వైస్ చైర్మన్ కమిటీ సభ్యులందరికీ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు గౌరు వెంకట రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. **కోడుమూరు (రూరల్)** మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగినటుల ఎంఇఒ వసంతలక్ష్మి భాయి తెలిపారు. మండలంలోని 48 పాఠశాలలో ఎన్నికలు జరిగాయి. 6 పాఠశాలలో మాత్రం కోరం లేనందున జరగలేదని ఎంఇఒ తెలిపారు. **కర్నూలు (క్రైమ్)** మండలం ఈ.తాండ్రపాడు గ్రామ ఉన్నత పాఠశాల చైర్మన్‌గా బెస్త శాంతన్న రెండోసారి ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా నాగలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సర్పంచి బాలపీరా మాట్లాడారు. శాంతన్న రెండో సారి చైర్మన్‌గా ఎన్నిక కావడం హర్షిణీయమని తెలిపారు. **గూడూరు** నగర పంచాయతీలో తూర్పు బీసీ కాలనీలోని జడ్‌పి స్కూల్‌లో ఎన్నికలు నిర్వహించారు. చైర్మన్‌గా కె.నాగరాజును, వైస్ చైర్మన్‌గా ఎ.మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలుగు యువత కర్నూలు పార్లమెంట్ కార్యదర్శి చరణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ నరసింహులు, కె.మధుసూదన్, అయ్యవారి నాయుడు, చెట్టు కింద నారాయణ, గుంటి రంగడు, పిక్కిలి శేఖర్, కె.సురేష్, వి.పెద్ద రంగడు, గొల్ల మద్దిలేటి, పి.నాగరాజు, చంటి పాల్గొన్నారు. **సిబెళగల్** మండలంలోని 47 స్కూళ్లలో ఎన్నికలు జరగగా 41 స్కూళ్లలో ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ తిమ్మారెడ్డి బందోబస్తు చేపట్టారు. కొత్తకోట హైస్కూల్, సింగవరంలో ప్రాథమిక పాఠశాల, కంబదహాల్ రెగ్యులర్, బీసీ స్కూలు, బెళగల్ వంటి పాఠశాలల్లో వాయిదా పడ్డాయి.

మారందొడ్డి హైస్కూల్‌కు రూ.2 లక్షల విరాళం

మారందొడ్డి హైస్కూల్‌కు ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్ నరసింహులు పాఠశాల అభివృద్ధికి రూ.2 లక్షలు విరాళం అందించారు.

సామాజిక సమస్యలను పరిష్కరించాలి

- దళిత, ప్రజా సంఘాల డిమాండ్


ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

సామాజిక సమస్యలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని దళిత, ప్రజాసంఘాల నాయకులు కోరారు. గురువారం కర్నూలు కలెక్టరేట్ గాంధీ విగ్రహం ముందు ధర్నా చేపట్టారు. కర్నూలు న్యూ సిటీ అధ్యక్షులు ఏసు రాజు అధ్యక్షతన జరిగిన ధర్నానుద్దేశించి కెవిపిఎస్, రజక వృత్తిదారుల సంఘం, కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం, ఎస్ఎఫ్ఐ, చర్మకార వృత్తిదారుల సంఘం, దళిత ఉద్యోగుల సంఘం, దళిత మహిళా సంఘం, స్కావెంజర్స్, కార్మిక హక్కుల పోరాట సంఘం, పిఎన్ఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎమ్‌డి.ఆనంద్ బాబు, సి.గురుశేఖర్, ఎన్‌జి.కృష్ణ, ఎస్.అబ్దుల్లా, సుమాల ఆంథోని, కె.రాజ్ కుమార్, డి.విజయమ్మ, ఆంధ్ర గురుస్వామి, రాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మారెల్ల రామాంజనేయులు, సమాచార హక్కు ఐక్యవేదిక నాయకులు టి.లక్ష్మీనారాయణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు మాట్లాడారు. దేశంలో ఏలికలుగా ఉన్న పాలకుల కారణంగా తేదీలు మారుతున్నాయి తప్ప దళితుల బాధలు తీరడం లేదన్నారు. దళితుల సామాజిక స్థితిగతులు మారాలంటే స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్‌ను అమలు పరిచి తీరాలని ఆనాటి కేంద్ర ప్రభుత్వం చెప్పిందని తెలిపారు. బడ్జెట్‌లో కేటాయింపులు, కేటాయించిన బడ్జెట్‌లో అమలు చేయడంలోనూ లోపాలు కొనసాగుతూ వస్తున్నాయన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నీతి అయోగ్ పేరుతో పంచవర్ష ప్రణాళికలను తీసి వేసి దళితుల సంక్షేమం అన్నది మాటకు మాత్రమే పరిమితం చేశాయని విమర్శించారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించినప్పుడు, ఎపి తరహాలో దేశం మొత్తం సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేస్తామన్న హామీతో ముందుకెళ్లిన మోడీ మూడోసారి అధికారాన్ని చేపట్టినా దాని ఊసే ఎత్తడం లేదన్నారు. దళిత గిరిజనులకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో నిధులు కేటాయించే విధంగా జాతీయ స్థాయిలోనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే జాతీయస్థాయిలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు రోశయ్య, చిన్న వ్యాపారుల సంఘం నాయకులు లాలు, చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.చక్రపాణి, నాయకులు బీదన్న, డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు బైరాపురం కృష్ణ, రామకృష్ణ, ఐద్వా నాయకులు జయమ్మ, పిఎన్ఎం నాయకులు బతకన్న, బాలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆనంద్‌బాబు

ఉచిత కంటి వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

నగరంలోని అమీర్ హైదర్ ఖాన్ నగర్‌లో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం, భరత హాస్పిటల్ సౌజన్యంతో కోహినూరు ఎస్–ఎల్ఎఫ్ షహనాజ్ సహాయ, సహకారాలతో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎస్‌కె.రియాజ్, సుందరయ్య అభిమాని వెంకటేశ్వర్లు మాట్లాడారు. భరత్ హాస్పిటల్స్ కంటి వైద్య బృందం పేద, బడుగు, బలహీన వర్గాలు నివసించే ప్రాంతాల్లో ఇలాంటి కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి సమస్యలు ఉన్న వారిని పరీక్షించి, అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ కింద భరత్ హాస్పిటల్స్‌లో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసేందుకు రెఫర్ చేశారు. ప్రతి రెండు నెలలకోసారి సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ నగర్‌లోని సుందరయ్య భవన్‌లో బిపి, షుగర్, మూర్ఛ, పక్షవాతానికి రూ.3వేల విలువ చేసే రెండు నెలల మందులు కేవలం రూ.300కే అందిస్తున్నట్లు తెలిపారు. భరత్ హాస్పిటల్ ఆప్తమాల జిస్ట్ రవి, సిబ్బంది తరుణ్ పాల్గొని పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలను ఇచ్చారు.

డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

నగరంలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఇందిరా శాంతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని కోరారు. ఈ శిబిరంలో 53 మంది విద్యార్థులు రక్తదానం చేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

వినేష్ ఫొగాట్ అనర్హతపై

ఆంతర్యం బయట పెట్టాలి

- ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

రెజ్లర్ వినేష్ ఫొగాట్ అనర్హత వేటులో ఆంతర్యమేమిటో బయట పెట్టాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. వినేష్ ఫొగాట్‌కు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గురువారం ధర్నా చేపట్టారు. ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు అమర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ నగర్ కార్యదర్శి సాయి మాట్లాడారు. ప్యారిస్‌లో జరుగుతున్న ఒలంపిక్స్ ఉత్సవాల్లో రెజ్లర్ వినేష్ ఫొగాట్ ఫైనల్‌కు చేరుకున్నారని తెలిపారు. ఫైనల్ ఆడాల్సిన వినేష్ ఫొగాట్‌పై అనర్హత వేటు ప్రకటించిందని చెప్పారు. అనర్హత వేటుపై సరైన సమాధానాలు చెప్పకుండా కాకమ్మ కథలు చెబుతున్నారని విమర్శించారు. ఏదైనా క్రీడలో పాల్గొనక ముందే అన్ని విధానాలుగా విచారణ చేసిన తర్వాతే ప్రవేశం కల్పిస్తారని తెలిపారు. ఫైనల్స్‌లో ఆడాల్సిన సమయంలో ఉండాల్సిన బరువు కంటే ఎక్కువ ఉన్నారనే సాకుతో అనర్హత వేటు వేయడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. గతేడాది రెజ్లర్ ఫెడరేషన్ అధ్యక్షులు, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని గమనంలో పెట్టుకొని రాజకీయ కక్ష సాధింపు సాధించారా అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వానికి వారు నియమించిన శాఖలకు వ్యతిరేకంగా ఎవరు పోరాడినా వారికి ఇదే గతి పడుతుందని చెప్పడానికి చేసిన పనేనా అని వారు మండిపడ్డారు. అవినీతి, అక్రమాల క్రీడా శాఖపై సమగ్ర విచారణ చేపట్టాలని, రెజ్లర్ల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధికారులపై దర్యాప్తు చేపట్టాలని కోరారు. వినేష్ ఫొగాట్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ నగర్ కార్యదర్శి హుస్సేన్ బాష, ఎస్ఎఫ్ఐ నాయకులు అబుబాకర్, ఆర్యన్, భాస్కర్ పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు



పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ శంకర్ శర్మ

ఒలంపిక్ పోటీల్లో పాల్గొనే స్థాయికి

కర్నూలు క్రీడాకారులు ఎదగాలి

- సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ
- అంతర్ పాఠశాలల రగ్బీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - కర్నూలు

ఒలంపిక్ పోటీల్లో పాల్గొనే స్థాయికి కర్నూలు క్రీడాకారులు ఎదగాలని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ ఆకాంక్షించారు. గురువారం నగరంలో ఏర్పాటు చేసిన అంతర్ పాఠశాలల రగ్బీ పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు, హాకీ అసోసియేషన్ కార్యదర్శి దాసరి సుధీర్, జిల్లా రగ్బీ అసోసియేషన్ కార్యదర్శి రామాంజనేయులు, రాఘవేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నగరంలో క్రీడారంగం ఎదుగుతోందని తెలిపారు. నగరంలో క్రీడలను ప్రోత్సహించేందుకు మాజీ ఎంపీ టిజి.వెంకటేష్, రాష్ట్ర మంత్రి టిజి.భరత్ అందిస్తున్న సహకారం అందరికీ ఆదర్శప్రాయమని చెప్పారు. క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. నగరంలో జరుగుతున్న అంతర్ పాఠశాల రగ్బీ పోటీలకు వాతావరణం కూడా అనుకూలించడం శుభసూచకమని చెప్పారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలు పెంచండి

- ఇన్‌ఛార్జి జెసి మధుసూదన్ రావు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ఓపెన్ స్కూల్ కింద పది, ఇంటర్ ప్రవేశాల పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి జెసి మధుసూదన్ రావు అధికారులను కోరారు. గురువారం కలెక్టరేట్‌లో ఆయన తన చాంబర్‌లో ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఓపెన్ స్కూల్ ద్వారా పది, ఇంటర్మీడియట్ చేసేందుకు ఇది సువర్ణ అవకాశమని తెలిపారు. అనంతరం ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ సలీం బాషా, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకట లక్ష్మమ్మ, డివిఇఒ పరమేశ్వర్ రెడ్డి, డిపిఒ నాగరాజు నాయుడు, జిల్లా లేబర్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆరోగ్య శాఖ డెమో చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - ఆదోని


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే

ఆదోనిలోని ఎపి ఎన్‌జిఒస్ హోమ్‌లో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు, ప్రిన్సెన్స్‌కు గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలిపారు. శిబిరాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సత్యవతితో కలిసి ప్రారంభించారు. బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి వైద్య, ఆరోగ్య శాఖ తరపున మందులను ఉచితంగా అందజేశారు. వైద్యాధికారులు డాక్టర్ మహేష్, డాక్టర్ షైనాజ్ బేగం, డాక్టర్ హర్షిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఒత్తిడికి దూరంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులందరూ రోజువారీ కార్యక్రమాల్లో, పనిలో ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉండాలని, పనిలో ఒత్తిడిని ఇంటి దాకా తీసుకెళ్లకుండా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వంలో పేకాట క్లబ్‌గా ఉన్న ఎపి ఎన్‌జిఒస్ కార్యాలయం నేటి ప్రభుత్వంలో ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ఇచ్చే మెడికల్ క్యాంపుగా మారిందని తెలిపారు. ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ అధ్యక్షులు ఉషారాణి, కార్యదర్శి బజారప్ప, అసోసియేట్ ప్రెసిడెంట్ లక్ష్మీ, వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జున, జాయింట్ సెక్రటరీ మంజునాథ్, జాయింట్ సెక్రటరీ థామస్, డిప్యూటీ తహశీల్దార్ వలీ, షేకప్ప, నాగేంద్ర ఉన్నారు.

తుది స్వాతంత్ర్య పోరాటం..

క్విట్ ఇండియా ఉద్యమం...

- విశ్రాంత అధ్యాపకులు రామకృష్ణయ్య

ప్రజాశక్తి - ఆదోని


సన్మానిస్తున్న సిబ్బంది

ప్రజలే నాయకులుగా ముందుండి నడిపిన తుది స్వాతంత్ర్య పోరాటం క్విండియా ఉద్యమమని విశ్రాంత అధ్యాపకులు ఎం.రామకృష్ణయ్య తెలిపారు. గురువారం ఆదోనిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 'క్విట్ ఇండియా ఉద్యమం' సందర్భంగా రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం.అయ్యప్ప ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ పి.మురళీ మోహన్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1942 ఆగస్టు 8న 'విజయమో.. వీరస్వర్గమో' అంటూ గాంధీ పిలుపునకు ఉత్తేజితులైన భారతీయులు ఆ మర్నాడు నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేశారని తెలిపారు. ఐదేళ్ల తిరిగే సరికల్లా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని చెప్పారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.బాలస్వామి పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ఊరేగింపు


ప్రజాశక్తి- దేవనకొండ

దేవనకొండలో చెన్నకేశవ, శ్రీలక్ష్మి వెంకటేశ్వర, ఆంజనేయ స్వామి, బొడ్రాయి, నవగ్రహాల విగ్రహాల ప్రతిష్ఠాపన సందర్భంగా విగ్రహాల ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య బుధవారం నుంచి ప్రారంభమైన వేడుకల్లో భాగంగా గురువారం ఆయా దేవాలయాల విగ్రహాల ఊరేగింపును గ్రామస్తుల ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ ప్రధాన పురవీధుల గుండా మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ విగ్రహాల ఊరేగింపు కనుల పండువగా సాగింది. శుక్రవారం విగ్రహాల ప్రతిష్ఠాపన చేపట్టనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పారిశుధ్య పనులను పరిశీలించారు. గురువారం ఆయన ట్యాంక్ బండ్ రోడ్డు, కమిటీ రోడ్డు సర్కిల్, పాత ఆంజనేయ స్వామి టెంపుల్ మేజర్ డ్రెయినేజీ పూడికతీత, ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు చేపట్టిన పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. మున్సిపల్ డిఇఇ మనోహర్ రెడ్డి, ఆర్ఒ బేబీ, హెల్త్ అసిస్టెంట్ రాఘవేంద్ర పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి

ఆర్‌టిసి డ్రైవర్ రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - ఆదోని

ఉద్యోగ విరమణ పొందినా సెటిల్‌మెంట్‌లో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గురువారం ఆదోని ఆర్‌టిసి డిపో ఆవరణలో రిటైర్డ్ డ్రైవర్ హయత్ దాదా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉద్యోగ విరమణ తర్వాత సెటిల్‌మెంట్ విషయంలో డిఎం కార్యాలయ హెడ్ క్లర్క్ నిర్లక్ష్య వైఖరిపై అసహనం వ్యక్తం చేశారు. విరమణ పొందిన ఉద్యోగుల సమస్యలు పట్టించుకునే పాపానా పోలేదని విమర్శించారు. కార్యాలయం చుట్టూ తిరిగినా స్పందించడం లేదన్నారు. తనకు జరిగిన అన్యాయం ఏ ఉద్యోగికీ జరగకూడదనే తాను రిలే నిరాహార దీక్షకు పూనుకున్నానని తెలిపారు. డిఎం స్పందించి సమస్య పరిష్కారం చేసేంత వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తానన్నారు. జూన్ 30న విరమణ పొందానని, ఇంత వరకు పిఎఫ్, గ్రాట్యుటీ, ఇతర ఆర్థిక ప్రయోజనం రాలేదని తెలిపారు. తనకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని కార్యాలయంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగానే తాను విసుగు చెంది ఈ దీక్షకు పూనుకున్నానని తెలిపారు. స్పందించకపోతే సోమవారం నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. దీక్షకు ఆర్‌టిసిలోని అన్ని యూనియన్ల నాయకులు సంఘీభావం తెలిపారు.

డిఎం రఫీక్ అహ్మద్ మాట్లాడుతూ... దీక్షకు పూనుకున్న డ్రైవర్ జూన్ 30న విరమణ పొందారని తెలిపారు. ఆయనకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన వివరాలన్నీ సిద్ధం చేశామని చెప్పారు. ఇబ్బందులు ఉన్నాయని తనను ఈనెల 8న కార్యాలయంలో కలిశారని చెప్పారు. అన్ని విషయాలూ వివరంగా చెప్పానన్నారు. రిపోర్టులు తయారు చేయడంలో నిర్లక్ష్యం చేసిన క్లర్క్‌కు మెమో ఇచ్చామన్నారు. ప్రస్తుతం పిఎఫ్, గ్రాట్యుటీ, ఇతర ఆర్థికపరమైన వివరాలను ప్రభుత్వానికి పంపామని తెలిపారు. ఇందులో తమ నిర్లక్ష్యమేమీ లేదని చెప్పారు.


దీక్ష చేపడుతున్న హయత్ దాదా

ప్రజాసేవలో రెవెన్యూ కార్యాలయం

ప్రజాశక్తి - హొళగుంద

హొళగుందలోని రెవెన్యూ కార్యాలయం ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తోంది. తహశీల్దార్‌తో పాటు కిందిస్థాయి ఉద్యోగులు, విఆర్ఒలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారు. భూతగాదాల విషయం, ప్రజా పంపిణీ వ్యవస్థ సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ పూర్తిస్థాయిలో పనిచేస్తూ అందరికీ అందుబాటులో ఉంటున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లు మంజూరు చేయడంలో ఎలాంటి అలసత్వమూ లేకుండా ముందుకెళ్లారు. సరైన రికార్డులున్న రైతులకు పాస్ పుస్తకాలు మంజూరు చేయడంతో పాటు ఆర్ఒఆర్ అడంగల్ వన్‌బి తదితర వాటిని ఆన్‌లైన్ ఎక్కించడంలో రైతులు ఎలాంటి ఇబ్బందులూ పడకుండా పని చేస్తున్నారని మండల ప్రజలు పేర్కొంటున్నారు. తహశీల్దార్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ... తాము ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సేవలందిస్తున్నామని తెలిపారు. కొంతమంది గిట్టనివారు అనవసరమైన నిందలు వేయడం తగదన్నారు. ఏమైనా ఆధారాలుంటే చూపాలన్నారు. అలాకాకుండా ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తూ రెవెన్యూ శాఖను భ్రష్టు పట్టిస్తే సహించేది లేదన్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.



ఎండియులతో లాభం లేదు

- బాబు, బీవీ చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్ర విభజన తర్వాత గత వైసిపి ప్రభుత్వం తెచ్చిన ఎండియుల వ్యవస్థ భారం తప్ప, ఎలాంటి ఉపయోగమూ లేదని రేషన్ డీలర్ల పట్టణ అధ్యక్షులు ఎస్.మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులు ఈరన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్, రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ తెలిపారు. గురువారం వారు మాట్లాడారు. రేషన్ డీలర్లే సరుకులను పంపిణీ చేసే పద్ధతిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రేషన్ డీలర్లు అఫ్జల్ బాష, తాయన్న, పాల ఈరన్న, శివకుమార్, చంద్రశేఖర్, రకీబు, గంగన్న, రబియా, శాంత శీన, నూరా, ఫొటో శీన, నాగూర్ బాష పాల్గొన్నారు.


పాలాభిషేకం చేస్తున్న రేషన్ డీలర్లు

వయనాడ్ బాధితులకు అండగా నిలవాలి

- కర్నూలు నగరంలో విరాళాల సేకరణ

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కేరళ వయనాడ్ వరదలలో సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేందుకు దేశ ప్రజలంతా అండగా నిలవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి.నిర్మల, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ కోరారు. వయనాడ్ బాధితుల కోసం సిపిఎం న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిధి సేకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్, కూరగాయల మార్కెట్, కొత్త బస్టాండ్ ఏరియా, సి క్యాంప్ సెంటర్ తదితర ప్రాంతాలలో వ్యాపారస్తులు, కార్మికులు, ప్రజల నుండి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయనాడ్ జిల్లాలో వరద బీభత్సవానికి కొండ చర్యలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. సర్వం కోల్పోయి దిక్కు తోచని స్థితిలోఉన్నారని, కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు, కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.సాయి బాబా, ఆర్.నరసింహులు, కె.సుధాకరప్ప, కె.ప్రభాకర్, జిల్లా నాయకులు సి.గురు శేఖర్, కె.వెంకట్ రాముడు, ఎస్.మొహమ్మద్ రఫీ, మార్కెట్ యార్డ్ యూనియన్ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, నాగరాజు, వెంకటస్వామి, మనోహర్, రామకృష్ణ, నాగన్న, దస్తగిరి, వెంకటేశ్వర్లు కేశవులు, కృష్ణ, నగర నాయకులు బి.రాధాకృష్ణ, యేసు, శేషాద్రి, శంకర్, భాస్కర్, వెంకటేశ్వర్లు, జనార్దనరావు, మాలిక్, హుస్సేన్ వలి, ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓర్వకల్లు మండల కేంద్రంలో

కర్నూలు కలెక్టరేట్ : ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండల కేంద్రంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, మాట్లాడుతూ వయనాడ్ బాధితులకు ఓర్వకల్లు ప్రజలు అడిగిన తక్షణమే పది రూపాయలు మొదలుకొని 1000 రూపాయలు దాకా విరాళంగా ఇచ్చారని తెలిపారు. అఖిలభారత రైతు సంఘం కమిటీ పిలుపుమేరకు ఈ నెల 10వ తేదీ అన్ని మండల, గ్రామ కమిటీలు కదిలి విరాళాలు సేకరించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న, రైతు సంఘం కార్యకర్తలు మాసుం బాషా, శ్రీరాములు శివకుమార్, భాస్కర్, రామచంద్రుడు పాల్గొన్నారు.


విరాళాలు సేకరిస్తున్న నాయకులు

సిల్వర్ జూబ్లీకి రూపాయి కిలో బియ్యం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

సిల్వర్ జూబ్లీ కళాశాల విద్యార్థులకు రూపాయి కిలో బియ్యం కింద బియ్యం సరఫరా చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి.సుబ్రహ్మణ్య కుమార్ గురువారం తెలిపారు. విద్యార్థులకు సబ్సిడీ కింద రేషన్ బియ్యం సరఫరాకు సంబంధించి ఉత్తర్వులు ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

రైతు సేవా కేంద్రంలోనే పంట నమోదు

ప్రజాశక్తి - సి బెళగల్

రైతు సేవా కేంద్రంలోనే ఈ పంట నమోదు చేస్తున్నారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎఒ మల్లేష్ కుమార్ తెలిపారు. గురువారం రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేసి సిబ్బంది పని తీరు బాగా ఉండాలని సూచించారు. అలాగే పంట నమోదు ప్రయోజనాలను రైతులకు తెలిపి వేగవంతం చేయాలన్నారు.

11న మలబార్ గోల్డ్ షోరూమ్ పునః ప్రారంభం

- షోరూం స్టోర్ హెడ్ ఫయాజ్

ప్రజాశక్తి - కర్నూలు

మలబార్ గోల్డ్ అండ్ డైమాండ్స్ కర్నూలు షోరూమ్‌ను ఈనెల 11న ప్రారంభిస్తున్నామని షోరూం స్టోర్ హెడ్ కె.ఫయాజ్, మయిజ్, మార్కెటింగ్ మేనేజర్ నూరుల్లా తెలిపారు. గురువారం వారు మాట్లాడారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, మలబార్ గ్రూప్ జోనల్ హెడ్ సిరాజ్, ఎపి, తెలంగాణ క్లస్టర్ హెడ్స్ నిఖిల్ చంద్రన్, కె.షానిబ్ హాజరు కానున్నారన్నారు. పునః ప్రారంభం సందర్భంగా కొన్ని ప్రత్యేక ఆఫర్లను ప్రజలకు అందిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంత బంగారం కొంటే అంత వెండిని ఇస్తామన్నారు. జెమ్ స్టోన్, అన్కట్ అండ్ పోల్కీ ఆభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 25శాతం తగ్గింపు, అలాగే బంగారు ఆభరణాలు, వజ్రాభరణాల కొనుగోలుపై వెండి నాణేలు ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఈ ఆఫర్ ఈనెల 25 వరకు మాత్రమే ఉంటుందని, ఈ ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఖరీఫ్ పంటలను నమోదు చేయాలి : ఎఒ

ప్రజాశక్తి - చిప్పగిరి

ఖరీఫ్ సీజన్‌లో పంటలను సాగు చేసిన ప్రతి రైతూ ఈ-పంట యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఎఒ జయలక్ష్మి తెలిపారు. గురువారం చిప్పగిరి రైతు సేవా కేంద్రంలో ఆమె మాట్లాడారు. మండలంలో ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులందరూ పట్టాదారు పాసు పుస్తకం, వన్ బి అడంగల్, ఆధార్ కార్డు, ఆధార్‌కు లింకప్ అయిన బ్యాంకు పాసు పుస్తకం జిరాక్స్ కాపీలను రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌కు అందజేసి పంట నమోదు చేయించుకోవాలన్నారు. అలాగే కౌలు రైతులు కూడా పైన పేర్కొన్న జిరాక్స్ కాపీలతో పాటు సిసిఆర్‌సి కార్డు తప్పనిసరిగా జత చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందించే ఏ పరిహారమైన వర్తించాలంటే నమోదు తప్పనిసరి అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వక్ఫ్ బోర్డ్ బిల్లును వెనక్కి తీసుకోవాలి

- డిసిసి అధ్యక్షులు బాబురావు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో పెట్టిన వక్ఫ్ బోర్డ్ భూముల ప్రతిపాదన బిల్లును వెనక్కి తీసుకోవాలని డిసిసి అధ్యక్షులు కె.బాబురావు డిమాండ్ చేశారు. గురువారం డిసిసి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 40 సవరణలు చేయడానికి బిల్లు పెట్టిందని తెలిపారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టడానికి పూనుకున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పార్లమెంట్‌లో ఈ బిల్లును వ్యతిరేకించాలని కోరారు. డిసిసి ఉపాధ్యక్షులు బి.బతుకన్న, డిసిసి కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ అనంతరత్నం మాదిగ, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖాద్రీ బాష, మైనార్టీ సెల్ సిటీ ఛైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, డిసిసి సెక్రటరీ అబ్దుల్, మైనార్టీ సెల్ సెక్రటరీ వసిం బాషా, ఎస్సీ సెల్ డబ్ల్యు.సత్యరాజు పాల్గొన్నారు.

బైక్, ఆటో ఢీకొని ఎఎస్‌ఐకి గాయాలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

బైక్, ఆటో ఢీకొని ఎఎస్ఐ బాలనాయక్‌కు గాయాలయ్యాయి. ఎమ్మిగనూరు రూరల్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్ఐ బాల నాయక్, కానిస్టేబుల్ సర్వేశ్వర్ రెడ్డి గురువారం పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికల సందర్భంగా విధులకు బయల్దేరారు. కందనాతికి బైక్‌పై వెళ్తుండగా మాసుమాన్ దొడ్డి సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టింది. వారిని వెంటనే స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎఎస్ఐ బాల నాయక్ పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



విద్యాభివృద్ధికి కృషి చేయండి

- టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, సతీష్ నాయుడు

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలో వివిధ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్లుగా ఎన్నికైన వారు విద్యాభివృద్ధికి కృషి చేయాలని టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, యువ నాయకులు సతీష్ నాయుడు తెలిపారు. గురువారం మండలంలో ఎస్ఎంసి ఛైర్మన్ ఎన్నికల సందర్భంగా కస్తూరిబా బాలికల గాంధీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్షరాస్యతలో వెనుకబడిన కౌతాళం మండలంలో విద్యారంగం అభివృద్ధి చెందేలా కృషి చేయాలన్నారు. మండలంలో 59 పాఠశాలలకు 56 పాఠశాలల్లో టిడిపి మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలుగు రైతు నాయకులు వెంకటపతి రాజు, వీరేష్, రాజానందు, రామలింగ, లింగేశి, గిరి, మల్లయ్య పాల్గొన్నారు. కామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిఎంసి ఛైర్మన్‌గా నాగేంద్ర, వైస్ ఛైర్మన్ వరలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ సర్పంచి రంగస్వామి, నాయకులు గురు రాజా, వీరారెడ్డి పాల్గొన్నారు. మండలంలో సిఎంసి ఛైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎంఇఒ శోభారాణి తెలిపారు. 59 పాఠశాలలకు గాను 58 పాఠశాలలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. తోవి గ్రామంలో ఎన్నిక వాయిదా పడిందని తెలిపారు. **నందవరం** మండలంలో మాజీ జడ్‌పిటిసి ఈరన్న గౌడ్, జడ్‌పి మాజీ వైస్ ఛైర్మన్ పుష్పవతి, వెంకట్రామిరెడ్డి, బండే గురు స్వామి, రైస్ మిల్ నారాయణరెడ్డి, కాసీం వలీ, గురురాజ్ దేశాయ్, వీరేష్, బజారి, వీరారెడ్డి, గజేంద్ర రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, సత్య రెడ్డి, పరశురాముడు, శివారెడ్డి, మిట్టా సోమారంపురం వీరేష్, సామ్యేల్, లక్ష్మీకాంత్, శ్రీరాములు, నరసింహులు ఆధ్వర్యంలో విద్యా కమిటీ ఛైర్మన్ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. కనకవీడులో ఎంపిపి స్కూల్‌లో ఎన్నికలు నిర్వహించిన తర్వాత కోరం లేదని ఎన్నికలను వాయిదా వేశారు. అదే సమయంలో జడ్‌పి స్కూల్‌లో కూడా ఇరు గ్రూపులు ఘర్షణకు దిగి ఒకరుపై ఒకరు పిడు గుద్దులు గుద్దుకున్నారు. పోలీసులు రంగప్రవేశం చేసి గొడవలకు దిగుతున్న వారిని చెదరగొట్టారు. ఆ రెండు పాఠశాలలో ఎన్నికలను వాయిదా వేస్తున్నామని ఎంఇఒ రఘునాథ్, ఎస్ఐ తిమ్మయ్య తెలిపారు. **ఆదోని** పట్టణంలోని హైస్కూళ్లలో జనసేన మద్దతుదారులు ఎస్ఎంసి ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. పట్టణంలోని మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్‌గా వెన్నెల ఉరుకుందు, వైస్ ఛైర్మన్‌గా మల్లేకర్ లక్ష్మి, మున్సిపల్ హైస్కూల్‌లో ఛైర్మన్‌గా వి.లక్ష్మి, వైస్ ఛైర్మన్‌గా సోఫియా బేగం, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఛైర్మన్‌గా ప్రకాష్, వైస్ ఛైర్మన్‌గా సావిత్రి చేత ప్రధానోపాధ్యాయులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని డిప్యూటీ డిఇఒ వెంకటరమణారెడ్డి, ఎంఇఒ శ్రీనివాసులు తెలిపారు. ఏడు చోట్ల అనివార్య కారణాలవల్ల వాయిదా వేశామని తెలిపారు. **ఆలూరు** మండలంలోని 51 పాఠశాలల్లో ఎన్నికలు జరిగాయి. 49 పాఠశాలల్లో టిడిపి బలపరిచిన వారు ఏకగ్రీవం కాగా, రెండు పాఠవాలల్లో జనసేన, వైసిపి బలపరిచిన ఇద్దరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమ్మరచేడులో అధికారుల తీరుపై మండిపడుతూ బాయికాట్ చేసి నిరసన తెలిపి వాయిదా వేయాలని కోరినా ఎన్నుకున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. మోడల్ స్కూల్‌లో ఎంఇఒ-1 కోమల దేవి, ఎంఇఒ-2 చిరంజీవి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఛైర్మన్‌గా విశ్వేశ్వరయ్య, వైస్ ఛైర్మన్‌గా లక్ష్మిని ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఆలూరు పట్టణంలో మూడు పాఠశాలల్లో వామపక్షాలు బలపరిచిన అభ్యర్థులను వైస్ ఛైర్మన్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని ఎంపిపి మెయిన్ స్కూల్‌లో సిపిఎం బలపరిచిన గౌసియాబీ వైస్ ఛైర్మన్‌గా, ఎంపిపి ఉర్దూ పాఠశాలలో షేకున్ బీ వైస్ ఛైర్మన్‌గా, జడ్‌పి హైస్కూల్ (ఉర్దూ)లో సిపిఐ బలపరిచిన షబానా వైస్ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. **ఎమ్మిగనూరు** మండలంలోని సోగనూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (న్యూ) ఛైర్మన్‌గా ఎస్.తిమ్మన్న, వైస్ ఛైర్మన్‌గా జయంతిని ఎన్నుకున్నారు. ఎస్.తిమ్మన్న కెవిపిఎస్ విభాగంలో పని చేస్తున్నారు. టిడిపి నాయకులు జగదీష్, రాఘవేంద్ర, గౌస్ పీరా, భగవంతు, మనోహర్ పాల్గొన్నారు. **చిప్పగిరి** మండలంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినట్లు విద్యాధికారులు తెలిపారు. మాజీ జడ్‌పిటిసి ఏరూరు మీనాక్షి నాయుడు, మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు, బెల్డోన సర్పంచి సావిత్రి, టిడిపి నాయకులు గోవిందు, మాజీ సర్పంచి మారాతి భీమప్ప ఎస్ఎంసి ఎన్నికలను దగ్గరుండి పర్యవేక్షించారు. కుందనగుర్తిలో సర్పంచి కొండా పురుషోత్తం, ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఎంపియుపి పాఠశాలలో టిడిపి బలపరిచిన సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బెల్డోన, దౌల్తాపురం, ఏరూరు, ఖాజీపురం, నంచర్ల గ్రామాల్లో టిడిపి నాయకులు బలపరిచిన వ్యక్తులను ఎస్ఎంసి ఛైర్మన్‌గా, వైస్ ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఆరు పంచాయతీల్లో ఎన్నికలు వాయిదా పడినట్లు అధికారులు తెలిపారు. **హొళగుంద** మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. **మంత్రాలయం** మండలంలో మొత్తం 48 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 41 పాఠశాలల్లో ఛైర్మన్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంఇఒలు మోహినుద్దీన్, రాఘన్న తెలిపారు. మిగిలిన 7 పాఠశాలల్లో ఘర్షణ వాతావరణం ఏర్పడడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయని చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఛైర్మన్‌గా మాద్రి నరసింహులు (నతానియేలు), వైస్ ఛైర్మన్‌గా బి.సుష్మా, రాఘవేంద్ర నగర్ ఎంపియుపి ఛైర్మన్‌గా కె.రాముడు, వైస్ ఛైర్మన్‌గా బుడగ జంగాల కాశమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో టిడిపి నాయకులు అశోక్ రెడ్డి, వరదరాజులుతో ప్రధానోపాధ్యాయులు హంపయ్యను పూలమాలలు వేసి సన్మానించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, నియోజకవర్గ నాయకులు ఎన్.రాఘవేంద్ర రెడ్డి గ్రూపులు చెరో రెండు చొప్పున వాటాలు పంచుకున్నారు. డేవిడ్, వెంకటేష్, శివ, గుడిసె రాజన్న, పేతురు, ఇర్మియ, వీరేష, రఘు, శేఖర్, అడవి రాజు పాల్గొన్నారు. రామచంద్ర నగర్ కాలనీలోని ఆర్ఎస్ఎస్ ప్రాథమిక పాఠశాలలో టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామిని ఛైర్మన్ గనేకంటి గురురాజ శాలువా, పూలమాల వేసి సన్మానించారు. టిడిపి నాయకులు వట్టెప్ప గారి నరసింహ, హండే హనుమంతు, గనేకంటి రఘు, గణేకంటి రామకృష్ణ, మద్రి ఏబు పాల్గొన్నారు. పెద్దకడబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఛైర్మన్‌గా టిడిపి బలపరిచిన గుమ్మల స్వామిరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వామిరాజును తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి, నాయకులు ఆశప్ప, ఆదాము, ఇమ్మానుయేల్ అభినందించారు. చిన్నకడబూరు పాఠశాల ఛైర్మన్‌గా టిడిపి బలపరిచిన కంపాటు లక్ష్మన్న, వైస్ ఛైర్మన్‌గా నాగమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారిని టిడిపి నాయకులు ఎంజి.నరసన్న, లక్ష్మన్న, రామాంజనేయులు, అనుమయ్య, మహాదేవ అభినందించారు. **దేవనకొండ** మండలంలోని 57 ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికలు జరగాల్సి ఉండగా పాలకుర్తి, మాదాపురం గ్రామాలు మినహాయించి 55 పాఠశాలల ఎన్నికలు పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిశాయి. 50 ప్రభుత్వ పాఠశాలలకు విద్యా కమిటీ ఛైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం అయ్యాయి. 5 పాఠశాలలకు పోటీ జరిగాయి. సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. వాయిదా పడిన పాలకుర్తి, మాదాపురం గ్రామాల ఎన్నికలు జిల్లా విద్యాధికారుల ఆదేశాలతో నిర్వహిస్తామని ఎంఇఒ తిమ్మారెడ్డి తెలిపారు. **ఆదోని (రూరల్)** మండలంలోని పాండవగల్లు గ్రామంలో సిపిఎం, ఉమ్మడి అవగాహనతో ఛైర్మన్‌గా స్వామి తాయన్న (సిపిఎం), వైస్ ఛైర్మన్‌గా పీకలగట్టు జయలక్ష్మి (వైసిపి)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికకు సహకరించిన పోలీసులకు, సిపిఎం, వైసిపి నాయకులు, కార్యకర్తలకు ఛైర్మన్ స్వామి తాయన్న, వైస్ ఛైర్మన్ పీకలగట్టు జయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున పాల్గొన్నారు.



ఆదోనిలో ఛైర్మన్‌గా ఎన్నికైన జనసేన నాయకులు



ఆదోని : తాయన్న


ఆదోని : జయలక్ష్మి


కౌతాళంలో ఎన్నికైన ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ను అభినందిస్తున్న నాయకులు, అధికారులు


కౌతాళం : కామవరంలో...


ఆలూరులో వైస్ ఛైర్మన్లను సన్మానిస్తున్న నాయకులు, అధికారులు


మంత్రాలయంలో నరసింహులును అభినందిస్తున్న టిడిపి నాయకులు


పన్నగ వెంకటేష్ స్వామికి కృతజ్ఞతలు తెలుపుతున్న గురురాజ


చిప్పగిరిలో ఎన్నికైన సభ్యులతో సర్పంచి కొండా పురుషోత్తం


నందవరంలో మాట్లాడుతున్న ఎంఇఒ రామాంజనేయులు

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) :: ADONI
I.P. NO-13/2018

Between:
Ontela Lalappa. ...Petitioner
Vs
Somi reddy and 15 others. ...Respondents
To:
(R4). Chintaginjala Rama Krishna
S/o. Sunkanna, Financier, age 40 years,
R/o. Putchakayalamada Village of
Pattikonda Mandal.
(R13). M. Nagaraj S/o. M. Anjinaiah,
Reporter NTV, age 38 years,
R/o. Mandagiri Village,
Chinna Hulthi Post, Pattikonda Mandal.

The above named Petitioner has filed the above case for Insolvency Petition. The case is now posted for appearance of you on 13/08/2024. You are hereby directed to appear in person or through your pleader on the aforesaid date at 10:30 A.M., failing which you will be set ex-parte.

T. MADHU SUDAN,
Advocate,
adoni.


ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
44వ వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధం - కర్నూలు
ఆగస్టు 2024 పేజీలు : 32

44 ఏళ్ల ప్రజాశక్తి...

ప్రజాశక్తి - కర్నూలు ప్రత్యేక ప్రతినిధి

దోపిడీ రహిత సమ సమాజ నిర్మాణానికి 'ప్రతి అక్షరం... ప్రజల పక్షం' అన్న నినాదంతో నడుస్తున్న ప్రజాశక్తి దినపత్రికలోని ప్రతి అక్షరం ప్రజల పక్షంగానే ఉంటోంది. ప్రస్తుతం మన చేతుల్లో ఉన్న ప్రజాశక్తి దినపత్రిక 43 ఏళ్ల క్రితం పురుడు పోసుకున్నది. ప్రజాశక్తి పత్రిక జాతీయోద్యమ కాలం నుంచే వెలువడుతోంది.జాతీయోద్యమ కాలంలోనే 1942లో కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రికగా మద్రాసులో మొదటిసారి ఆవిర్భవించింది. 1945 నుంచి విజయవాడ కేంద్రంగా ప్రజాశక్తి మొదలయింది. జాతీయోద్యమ నాయకులకు ప్రజాశక్తి పత్రిక కరదీపికగా మారడంతో బ్రిటీషు హయాంలో నిషేధానికి గురైంది. ఈ పత్రిక స్వాతంత్ర్యం వచ్చాక 1948లోనూ నిషేధానికి గురైంది. తెలంగాణ విముక్తి కోసం ప్రజాశక్తి నిర్వహించిన పాత్రపై అప్పటి పాలకులు తట్టుకోలేక నిషేధానికి గురిచేశారు. 1969లో వారపత్రికగా తిరిగి ప్రజాశక్తి పునఃప్రారంభమైంది. ఆ తర్వాత 1981 ఆగస్టు 1 నుంచి దినపత్రికగా రూపుదిద్దుకొని దాదాపు 4 దశాబ్దాలపాటు శ్రామిక వర్గం, శ్రామికవర్గానికి పీడిత, తాడితులకు, అభివృద్ధి కాముకులకు, అభ్యుదయ వాదులకు కరదీపికగా ప్రజాశక్తి కొనసాగుతోంది. భూ పోరాటమైనా, వ్యవసాయ కార్మికుల కూలి పోరాటాలైనా, అన్నదాతల ఆకలి పోరాటాలకైనా, ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసమైనా ప్రజాశక్తి 'నేనున్నాన'ంటూ వారికి అండగా

వార్త 6లో



ప్రజాశక్తి విజయవాడ ఎడిషన్ ప్రారంభ సభలో మాట్లాడుతున్న పుచ్చలపల్లి సుందరయ్య

కేటాయింపుల్లోనే పరిశ్రమలు...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పాణ్యం నియోజకవర్గ పరిధిలో ఓర్వకల్లు పరిసరాల్లో వేలాది ఎకరాల భూములను ఎపిఐఐసి సేకరించింది. ఓర్వకల్లు మండల పరిధిలో సుమారుగా 11 గ్రామాల్లో 7,227 ఎకరాల భూములను సేకరించారు. ఆ పరిశ్రమలు కేవలం కేటాయింపులకే పరిమితమయ్యాయి. ఏళ్లు గడుస్తున్నా పరిశ్రమల ఏర్పాటుకు అడుగులు ముందుకు పడటం లేదు. సేకరించిన భూముల్లో 7,182.67 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో 2016లో జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ఫ్యాక్టరీ కోసం 413.19 ఎకరాలను కేటాయించారు. బ్రాహ్మణపల్లె వద్ద 43.93 ఎకరాల్లో ఎంఎస్ఎం పార్క్ పేరుతో భూములను కేటాయించారు. ఇక్కడ మౌలిక వసతుల కల్పన పేరుతో రహదార్ల నిర్మాణం, సిసి డ్రెయిన్ల నిర్మాణం చేపట్టారు. ఇక్కడ 9 మంది మాత్రమే పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కంపెనీల పేరుతో రిజిస్ట్రేషన్లు చేయించారు. గుట్టపాడు వద్ద 1,081 ఎకరాలు, కన్న మడకల వద్ద 213 ఎకరాలు, కొమరోలు వద్ద 1,557 ఎకరాలు, మిదివేముల వద్ద 1,564 ఎకరాలు, ఎన్ కొంతల పాడు వద్ద 95.98 ఎకరాలు, ఓర్వకల్లు వద్ద 35.62 ఎకరాలు, పాలకొలను గ్రామంలో 241.12 ఎకరాలు, పూడ్చెర్ల వద్ద 284 ఎకరాలు, సోమయాజుల పల్లె వద్ద 1,129 ఎకరాలు, ఉప్పలపాడు వద్ద 757 ఎకరాల చొప్పున మొత్తం ఆయా గ్రామాల శివార్లలో భూములను పరిశ్రమల పేరుతో సేకరించి పెట్టారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జిల్లాను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఓర్వకల్లులో మెగా ఇండస్ట్రియల్ హబ్‌కు వేలాది ఎకరాలను కేటాయించారు. పంటలు పండే భూములను రైతుల నుంచి తీసకున్న అప్పటి సర్కార్ పారిశ్రామిక వేత్తల నుంచి పరిశ్రమలను స్థాపించటంలో చొరవచూపలేక పోయిందన్న విమర్శలను మూటగట్టుకుంది. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు 2016 ఆగస్టు 17న, 2018లో జైరాజ్ ఇస్పాత్ స్టీల్ కంపెనీకి ఓర్వకల్లు సమీపంలో అప్పటి సిఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. ఇది 2,989 కోట్లతో ఏర్పాటవుతుందని, 2019లో భూములను కంపెనీల పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. ప్రస్తుతం ఈ కంపెనీ పనులను ప్రారంభించింది. ఇది పూర్తయితే ఆరు వేల మందికి ఉపాధి కలగనుంది. ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్‌కు దాదాపుగా 13 వేల ఎకరాల భూమిని కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ మౌలిక వసతుల కల్పన సంస్థ వాటిని సేకరించింది. అయితే ఆయా గ్రామాల్లో రోడ్లు, విద్యుత్, నీరు ఇతర సదుపాయాలను కల్పించి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టేలా ప్రభుత్వం ఆకర్షించాలి. వైసిపి ప్రభుత్వం వచ్చాకా బ్రాహ్మణపల్లె వద్ద రూ.10 కోట్లతో బ్రాహ్మణపల్లి దగ్గర రోడ్లు, డ్రయినేజి, విద్యుత్ లైన్ పనులు చేపట్టారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల నుంచి నీటిని సరఫరా చేస్తామని చెప్పినా తరువాత దానిపై శ్రద్ధ పెట్టలేదు. ఓర్వకల్లు వద్ద ఓ రిజర్వాయర్, తగండెంచ వద్ద మరో రిజర్వాయర్‌ను నిర్మించి అక్కడి నుంచి సమీప గ్రామాల పరిశ్రమలకు సరఫరా చేయాలని నిర్ణయించారు. ఇందు కోసం రూ.450 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు కర్నూలు ఎమ్మెల్యేగా గెలుపొందిన టిజి భరత్‌కు పరిశ్రమల శాఖ కేటాయించడంతో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ మళ్లీ వైభవాన్ని సంతరించుకుని పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని జిల్లా వాసులు ఆశతో ఎదురుచూస్తున్నారు. తాజాగా కేంద్ర బడ్జెట్‌లో ఓర్వకల్లు పారిశ్రామికవాడలో రోడ్లు, నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఎంత మేర నిధులు కేటాయిస్తున్నారో స్పష్టతనివ్వలేదు. కేంద్రం ప్రకటనతోనూ జిల్లా వాసుల్లో ఆశలు పెరుగుతున్నాయి.

జిల్లాలో సారవంతమైన భూములున్నాయి

- రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ



జిల్లాలో సారవంతమైన భూములున్నాయి. ప్రధానంగా నల్లరేగడి నేలలు, ఎర్రరేగడి నేలలు ఉండడం వల్ల అన్ని రకాల పంటలకు అనువైన భూమిగా ఉంది. జిల్లాలో ప్రధానంగా పశ్చిమ భాగంలో నీటి లభ్యత లేక ఎక్కువ భూభాగం వర్షాధారంపై ఆధారపడింది. ఈ ప్రాంతంలో సాగునీటి సౌకర్యానికి అవకాశాలున్నా పాలకులకు చిత్తశుద్ధి లోపించడం వల్ల నిత్యం కరువు బారిన పడి నాగరికంగా వెనుకబాటుకు గురైంది. వ్యవసాయ కార్మికులతో పాటు చిన్న, సన్నకారు రైతులు, చివరికి 20 ఎకరాల భూములున్న రైతులు కూడా దేవనకొండ, ఆలూరు, ఆస్పరి, పత్తికొండ, తుగ్గలి ప్రాంతాల్లో వలసలు వెళ్తున్నారు.

జిల్లాలో సాగు మొత్తం భూమి 10,53,800 ఎకరాలు. ఇందులో వ్యవసాయానికి పనికిరాని భూమి 4,60,529 ఎకరాలుగా ఉంది. ప్రస్తుతం నీటి పారుదల ఉన్న భూమి 1,68,890 ఎకరాలు మాత్రమే. ఈ భూమి మొత్తం కాలువలు, బోర్లు, బావులు, చెరువులు కింద సాగవుతోంది. ఇరిగేషన్ సౌకర్యం లేని భూమి 9,65,000 ఎకరాలకు పైగా ఉంది. వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలు 3,25,000 ఉన్నాయి. చిన్న, సన్నకారు రైతులు 2,80,000 కుటుంబాలున్నాయి. వీరి చేతిలో అత్యంత తక్కువ భూమి ఉంది. ధనిక భూస్వాములు (30 శాతం మంది) చేతిలో 70 శాతం భూమి ఉంది. అదే విదంగా జిల్లాలో 20,000 ఎకరాలకు పైగా దేవదాయ భూమి ఉంది. ఈ భూములన్నీ రాజకీయ పలుకుబడి కలిగిన వారు చేజిక్కించుకొని అనుభవిస్తున్న పరిస్థితి ఉంది.

నీటి వనరులు

జిల్లాలో తుంగభద్ర, కృష్ణానదులు ప్రవహిస్తున్నాయి. వీటి ద్వారా ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సి, కెసి కెనాల్, హంద్రీనీవా కాలువలు ఉన్నాయి. గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకం ఉంది. తుంగభద్ర నది నుంచి మనకు రావాల్సిన నీటి వాటా 73 టిఎంసిలు. ఆ నీటితో ఆరు నియోజక వర్గాల్లో 1,58,805 ఎకరాల్లో పంటలు పండాల్సి ఉంది. కాగా కర్ణాటక రాష్ట్ర జలచౌర్యం వల్ల ఎగువ ప్రాంత రైతులు అక్రమ ఆయకట్టు వల్ల 65 వేల ఎకరాలకు కూడా నీరందడం లేదు. 75 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ పైపులైన్ వేసి మనకు రావాల్సిన నీటి వాటాను తెచ్చుకోగలిగితే ఆరు నియోజక వర్గాల్లో కొంతైనా భూములు సాగు చేసుకొనేందుకు వీలుంటుంది. కెసి కాలువ కింద సాగవుతున్న భూమి కేవలం కర్నూలుకు 3000 ఎకరాలకు ఇస్తున్నది. గురురాఘవేంద్ర ప్రాజెక్టు కింద 50 వేల ఎకరాలకు గాను ఇస్తున్నది 4 వేల ఎకరాలకు మాత్రమే. ఎల్ఎల్‌సి కింద 1.51 లక్షల ఎకరాలకు గాను 30 వేల ఎకరాలకు మాత్రమే ఇస్తున్నారు. హెచ్ఎల్‌సి కింద 15 వేల ఎకరాలకు గాను ఏమీ ఇవ్వడం లేదు. గాజులదిన్నె ప్రాజెక్టు కింద 25,500 ఎకరాలకు గాను ఏమీ ఇవ్వడం లేదు. హంద్రీ నీవా కింద 80,000 ఎకరాలకు గాను ఏమీ ఇవ్వడం లేదు. బోర్‌వెల్స్ కింద 1,14,832 ఎకరాలు సాగు అవుతోంది. జిల్లాలో వర్షపాతం సగటున 670 మిల్లీమీటర్లు కురవాలి. ఒకే రోజు ఎక్కువ కురిసిన వర్షాన్ని లెక్కలేస్తూ సగటు వర్షపాతం నమోదైనట్లు ప్రభుత్వం చెబుతోంది. జిల్లా అంతటా సగటు వర్షపాతం కురవక గత కొన్ని సంవత్సరాలుగా కరువు, కాటకాలతో జిల్లాలో దుర్భిక్షం నెలకొంది. ఖరీఫ్‌లో సుమారు 10,00,000 ఎకరాలు సాగవుతుండగా, రబీలో 3,00,000 ఎకరాలు మాత్రమే సాగు చేస్తారు. జిల్లాలో ప్రధాన పంటలుగా పత్తి, మిరప, వేరుశనగ, పప్పుశనగ, జొన్న, మొక్కజొన్న, ఉల్లి, టమోటా, సజ్జలు, ఆముదాలు, వరి, వాము తదితర పంటలు సాగు చేస్తారు. సాగునీరు అందుబాటులోకి వస్తే వలసలు తగ్గి ఆర్థిక వెసలుబాటుతో నాగరికత పెంపొంది జిల్లా అభివృద్ధికి దోహదపడుతుంది.




9 లక్షల ఎకరాలు నీటి సౌకర్యం లేక వర్షాధారంతో పంటలు వేస్తే వర్షాలు కురవక వేసిన పంటలు ఎండి రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2008 నుంచి 2023 వరకు వరుసగా కరువు తాండవిస్తోంది. అధిక వర్షాలు, వర్షాలు లేక కరువులు వచ్చి రైతులు ఆర్థికంగా చితికిపోయారు. వలసలు అధికమయ్యాయి. వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు, మందుల ధరలు పెరగడం, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు తమ భూములను కౌలుకు ఇస్తున్నారు లేదా అమ్ముకుంటున్నారు. కౌలు దారులు గణనీయంగా పెరుగుతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల్లో కౌలు రైతులే అధికంగా ఉన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. 2011, 2023 సంవత్సరంలో జిల్లా అంతటా కరువుగా ప్రకటించిన ప్రభుత్వం నష్టపరిహారం మాత్రం తక్కువ ఇచ్చింది. వేలాది మంది లబ్దిదారులు నష్టపరిహారం అందక ఆందోళన చేసినా ప్రభుత్వం స్పందించలేదు.


జిల్లాలో కౌలుదారుల సంఖ్య పెరుగుతోంది. రైతులు తమ భూములను కౌలుకిచ్చి ఇతర వ్యాపారాలు, వృత్తులు చేసుకుంటూ పట్టణాలకు వెళ్తున్నారు. జిల్లాలో సుమారు లక్ష మంది కౌలురైతులున్నారని ప్రభుత్వ గణాంకాల ద్వారా తెలుస్తోంది. కౌలుదారులకు గుర్తింపు కార్డులిచ్చి పంట రుణాలు, నష్ట, బీమా పరిహారాలు ఇవ్వడం లేదు. కౌలు కార్డు ఇవ్వడానికి భూ యజమానితో లింక్ పెట్టడం వల్ల కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందడం లేదు. కౌలుదారులు బయట ఎక్కువ వడ్డీకి అప్పులు తెచ్చుకుంటూ కౌలు, అప్పులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

గతంలో రైతు పండించిన పంటలో కొంత భాగం విత్తనాల కోసం తీసి పెట్టి వాటితోనే పంటలు వేసేవారు. కానీ ప్రాసెసింగ్ పేరుతో ప్రభుత్వం, బహుళజాతి కంపెనీలు విత్తనాలు శుద్ధి చేసి ప్యాకెట్ల రూపంలో అమ్మడం, బహుళ జాతి కంపెనీలు వాటి ధరను విపరీతంగా పెంచి వేయడం ద్వారా రైతులపై విపరీతమైన భారం పడింది. ప్రభుత్వ పరిశోధన సంస్థలకు నిధులు ఇవ్వకపోవడం వల్ల మంచి విత్తనోత్పత్తి చేయలేకపోతున్నారు. 80 శాతం విత్తన మార్కెట్ బహుళజాతి కంపెనీల చేతుల్లోకి వెళ్లిపోయింది. ఎరువులు సరిపడా నిల్వ చేయకపోవడం, సీజన్‌లో బ్లాక్ మార్కెట్‌కు తరలిపోవడం వల్ల ధరలు పెంచి ప్రయివేట్ వ్యాపారులు సొమ్ముచేసుకుంటున్నారు. ప్రభుత్వం సబ్సిడీలు ఎత్తి వేసి ధరలపై నియంత్రణ ఎత్తివేయడం వల్ల డిఎపి లాంటి ఎరువులు 400 శాతానికి పైగా పెరిగి రైతులపై భారం పడింది. రైతుకు సరిపడ ఎరువులు ప్రభుత్వం అందించే స్థితిలో లేదు. సబ్సిడీ పథకాలు ముఖ్యంగా యంత్రాలు, షెడ్లు, డ్రిప్ పథకాలు, గోదాములు మొదలగునవి ధనిక భూస్వాములకు మాత్రమే అందుతున్నాయి. పేద రైతులకు పెట్టుబడి పెట్టే శక్తిలేదు. సబ్సిడీ పథకాలు వారికి అందవు.

రైతులు పండించిన పంట మార్కెట్‌కు తరలించే సీజన్‌లో ధరలు తగ్గిపోతున్నాయి. రైతులు పంటలు అమ్ముకున్న తర్వాత ధరలు పెరుగుతాయి. ఉల్లి గోదాములు లేక తక్కువ ధరకే ఉల్లి పంటను అమ్ముకుంటున్నారు. టమోటాను నిల్వ చేసేందుకు శీతల గిడ్డంగులు లేక పైసలకు అమ్ముకుంటున్నారు. వరి క్వింటాలు రూ.1600 లేదా రూ.1700 అమ్ముకుంటే నేడు రూ.2300 పైగా దళారులు అమ్ముతున్నారు. మిరప రూ.150 రైతు అమ్మితే రూ.220 దళారులు అమ్ముతున్నారు. అదే విధంగా పత్తి, వేరుశనగ, ఆముదం మొదలగు పంటల రైతులు దళారుల చేతుల్లో మోసపోతున్నారు. జిల్లాలో వ్యవసాయం అభివృద్ధి కావాలంటే సాగునీటి వనరులు పెంచాలి. హగరి నది పరిధిలో రిజర్వాయర్లు నిర్మించాలి. హంద్రీ నీవా ద్వారా లిఫ్టులు ఏర్పాటు చేసి చెరువులు నింపాలి. పంట కాలువలు ఏర్పాటు చేయాలి. తుంగభద్ర నది పొడవునా రిజర్వాయర్లు ఏర్పాటు చేసి లిఫ్టుల ద్వారా నీరు నింపాలి. గాజులదిన్నె, సుంకేసుల సామర్థ్యం పెంచాలి. తుంగభద్ర నది నుంచి మన వాటా నీటిని రాబట్టుకోవాలి. రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలి. ఉల్లి గోదాములు, టమోటా శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలి. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. కౌలు రైతులను గుర్తించి వారందరికీ రుణాలు ఇవ్వాలి. విత్తనాలు, ఎరువులు ప్రభుత్వమే సరఫరా చేయాలి. కరువు బారిన పడిన ప్రతి ఎకరాకూ రూ.10 వేల నష్టపరిహారం చెల్లించాలి. కౌలు రైతుకు నష్టపరిహారాన్ని అందించాలి. జిల్లాలోని దేవాలయాల భూములు ప్రభుత్వమే కౌలు నిర్ణయించి చిన్న, సన్న కారు రైతులకు కౌలుకు ఇవ్వాలి.



కర్నూలు ప్రసిద్ధిగాంచిన ప్రాంతం



- ఆచార్య ఎస్.మన్సూర్ రహ్మాన్
సామాజిక - ఆర్థిక విశ్లేషకులు, మానవశక్తి
పరిశోధన అండ్ అభివృద్ధి కేంద్రం, కర్నూలు,
ఆంధ్ర ప్రదేశ్
drmansoors@gmail.com
9441067984

కర్నూలు జిల్లా దక్షిణ భారతదేశంలోనే ఒక చరిత్ర ప్రసిద్ధిగాంచిన ప్రాంతం. 1953 నాటికీ వైశాల్యంలో మొదటి స్థానంలో ఉండి 1970లో జరిగిన ప్రకాశం జిల్లా ఏర్పాటుతో రాష్ట్రంలో రెండో స్థానానికి మారింది. దేశంలో 10వ విశాలమయిన జిల్లాగా ఉండేది. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఈ జిల్లాలోని సగం కంటే ఎక్కువ భాగంతో నంద్యాల జిల్లాను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కర్నూలు జిల్లా విస్తీర్ణం 7,980 చదరపు కిలోమీటర్లు. ఇది నంద్యాల జిల్లా విస్తీర్ణం కంటే తక్కువ. బహుశా దేశంలో ఇంకెక్కడా ఈ విధమైన, అశాస్త్రీయమైన విభజన జరిగి ఉండదు. 2022కు ముందు కర్నూలు జిల్లా జనాభా విషయంలో 'లిబేరియా దేశ' జనాభాకు సమానం. అమెరికా దేశపు 'ఒరిగాన్ రాష్ట్ర' జనాభాకు సమానం.

కర్నూలు జిల్లా భౌగోళిక స్వరూపం

1. కర్నూలు జిల్లా సరిహద్దులు

కర్నూలు జిల్లాకు ఉత్తరాన తుంగభద్ర, కృష్ణానదులు, మహబూబ్ నగర్ జిల్లా. దక్షిణాన బళ్లారి జిల్లా. పశ్చిమాన కడప, నంద్యాల, అనంతపురం జిల్లాలు. తూర్పున నంద్యాల జిల్లా సరిహద్దులు ఉన్నాయి.

2. వాతావరణం

కర్నూలు జిల్లాది ఉష్ణ మండల వాతావరణం. వేసవిలో 26 నుంచి 45 డిగ్రీల సెల్సియస్, చలికాలం 12 నుంచి 31 డిగ్రీల సెల్సియస్ నమోదవుతుంది. వార్షిక సరాసరి వర్షపాతం 30 అంగుళాలు (762 మిల్లీమీటర్లు)గా నమోదవుతుంది.

3. నదులు

కర్నూలు జిల్లాలో తుంగభద్ర, హంద్రీ నదులు ప్రధానమైనవి. తుంగభద్ర నదిపై సుంకేసుల ప్రాజెక్ట్, హంద్రీనదిపై గాజులదిన్నె ప్రాజెక్ట్ మాత్రమే కర్నూలు జిల్లాకు మిగిలాయి.

4. సాగు భూమి

జిల్లాలో ఎక్కువ భాగం వ్యవసాయం వర్షాధారిత మెట్ట సాగయినా కెసి కెనాల్ కింద కొంత ప్రాంతం సాగుబడికి వస్తుంది. ఈ కాలువ ఆయకట్టు సింహభాగం నంద్యాల జిల్లాకు వెళ్లిపోయింది. నది పరివాహక ప్రాంతాల్లో వరి పండిస్తున్నారు. స్థూల నీటిపారుదల పంట పొలాలు 97.97 హెక్టార్లు ఉండగా నికర నీటి పారుదల కేవలం 70.62 హెక్టార్లు మాత్రమే.

5. ఖనిజ సంపద

పూర్వం రత్నాలకోట (ప్రస్తుత రామల్లకోట), జొన్నగిరి గ్రామాల్లో రత్నాలు లభ్యమయ్యేవి. ఖనిజాలు లభ్యమవుతున్న ప్రాంతమంతా నంద్యాలకు వెళ్లిపోవడం వల్ల జిల్లాలో ఖనిజాల లభ్యత తక్కువ.

6. అటవీ సంపద

స్థూలంగా చెప్పాలంటే జిల్లా తూర్పు భాగం మెరుగైన వృక్షసంపదను కలిగి ఉంది. ఆదోని, పెద్దకడబూరుతో కూడిన పశ్చిమాన ముఖ్యంగా వాయువ్య భాగం, ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, హాలహర్వి, హోళగుంద, పత్తికొండ, దేవనకొండ, క్రిష్ణగిరి, వెల్దుర్తి, కోడుమూరు, కల్లూరు మండలాలు ఎడారి ప్రాంతాలను తలపిస్తాయి. వృక్ష సంపద అక్కడక్కడ పరిమిత స్థాయిలో దర్శనం ఇస్తుంది. కర్నూలు జిల్లా పూర్తిగా కోల్పోయిన అడవిని అనుకూలమయిన ప్రాంతాల్లో అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉంది.

7. జనాభా

2011 జనగణన ఆధారంగా జిల్లా జనాభా 22.717 లక్షలు.

కర్నూలు జిల్లా రెవెన్యూ వ్యవస్థ స్వరూపం

ప్రస్తుతం కర్నూలు జిల్లాను మూడు రెవెన్యూ డివిజన్లుగా, 26 మండలాలుగా విభజించారు. కర్నూలు మండలాన్ని కర్నూలు (నగర), కర్నూలు (గ్రామీణ) మండలాలుగా విడదీశారు.

ఆదోని డివిజన్ : 1.ఆదోని, 2.కోసిగి, 3.కౌతాళం, 4.గోనెగండ్ల, 5.నందవరం, 6.పెద్దకడబూరు, 7.మంత్రాలయం, 8.ఎమ్మిగనూరు, 9.హోళగుంద

కర్నూలు డివిజన్ : 1.వెల్దుర్తి, 2.ఓర్వకల్లు, 3.కర్నూలు (నగర), 4.కర్నూలు (గ్రామీణం) 5.కల్లూరు, 6.కోడుమూరు, 7.గూడూరు, 8.సి.బెళగల్

పత్తికొండ డివిజన్ : 1.ఆలూరు, 2.ఆస్పరి, 3.క్రిష్ణగిరి, 4.చిప్పగిరి, 5.తుగ్గలి, 6.దేవనకొండ, 7.పత్తికొండ, 8.మద్దికెర (తూర్పు), 9.హాలహర్వి.

కర్నూలు జిల్లాలో రెండు ప్రధాన నగరాలు, 1.కర్నూలు, 2.ఆదోని, రెండు పట్టణాలు 1.ఎమ్మిగనూరు, 4.గూడూరు ఉన్నాయి.

రాజకీయాలు, ప్రజాప్రాతినిధ్యం

కర్నూలు జిల్లాలో 2 లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్నాయి. 1.కర్నూలు, 2.నంద్యాల (పాక్షికం). 8 శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి. 1.ఆదోని, 2.ఆలూరు, 3.ఎమ్మిగనూరు, 4.కర్నూలు, 5.కోడుమూరు (ఎస్సీ), 6.పత్తికొండ, 7.మంత్రాలయం, 8.పాణ్యం (పాక్షికం) ఉన్నాయి.

స్థానిక నగర పరిపాలన వ్యవస్థలుగా కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపాలిటీలు ఉన్నాయి. స్థానిక గ్రామీణ పరిపాలన వ్యవస్థలుగా కర్నూలు జిల్లా పరిషత్, 25 మండల పరిషత్‌లు, 484 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

కర్నూలు జిల్లా ఆర్థిక వ్యవస్థ - తీరుతెన్నులు, వ్యవసాయరంగం

కర్నూలు జిల్లా అత్యంత క్షామ పీడిత ప్రాంతంగా కొన్ని వందల సంవత్సరాల ఆర్థిక చరిత్ర కలిగి ఉంది. కర్నూలు జిల్లా వ్యవసాయాధారిత ఆర్థిక వ్యవస్థ. జిల్లా గణాంకాలను పరిశీలిస్తే వ్యవసాయ రంగం వాటా 36 శాతం, పారిశ్రామిక రంగం వాటా 18 శాతం, సేవారంగం వాటా 46 శాతం ఉంది. ఆదాయాల తీరుకు భిన్నంగా శ్రామికుల వృత్తుల వారి జనాభాను చూడగలం. వ్యవసాయరంగంలో 66 శాతం, వ్యవసాయేతర రంగాల్లో 34 శాతం శ్రామికుల జనాభా ఉండడం జిల్లా ఆర్థిక వ్యవస్థ వెనుకబడిన విషయాన్ని తెలియజేస్తుంది. నంద్యాల జిల్లాకు లభించిన 28 మండలాలు అభివృద్ధి చెందినవి కాగా కర్నూలు జిల్లాకు కేటాయించిన 26 మండలాల్లో కేవలం 8 మాత్రమే అభివద్ధి చెందినవి. 18 మండలాలు అత్యంత వెనుకబడిన క్షామ పీడిత ప్రాంతాలు.

జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులు పరిమితంగా ఉన్నాయి. అవి, కెసి కెనాల్, గాజులదిన్నె ప్రాజెక్ట్, తుంగభద్ర దిగువ కాలువ, ఆలూరు బ్రాంచ్ కాలువ, పత్తికొండ రిజర్వాయర్ మొదలగునవి. పంటల తీరును పరిశీలిస్తే వరి ఉత్పత్తిలో జిల్లా అగ్రస్థానంలో ఉంది. కంది, వేరుశనగ, జొన్నలు, ఇతర ప్రధాన పంటలు. వాణిజ్య పంటలు కూడా ఈ మధ్య గణనీయంగా పెరిగాయి. ఒక సర్వే అంచనా ప్రకారం జిల్లాలో 80 శాతం మంది రైతులు రుణగ్రస్తులుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగా వారు వలస కూలీలుగా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లడాన్ని గమనిస్తున్నాం.

పారిశ్రామికాభివృద్ధి - ఓర్వకల్ నోడ్

హైదరాబాద్, బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (HBIC)లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్ నోడ్‌ను మెగా ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నారు. ఇది హైదరాబాద్, బెంగళూరు మధ్య ప్రాంతంలోని అనేక తయారీ క్లస్టర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఈ కారిడార్ దక్షిణ భారతదేశంలోని చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ (CBIC), విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (VCIC) అనే రెండు ఇతర ప్రధాన ఆర్థిక కారిడార్ల మధ్య విలువైన అనుసంధానంగా కూడా పనిచేస్తోంది. ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్ 11 గ్రామాల పరిధిలో 10,900 ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామికాభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయి. ప్రస్తుత బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఓర్వకల్ నోడ్ పాయింట్‌కు నీరు, రహదారులు, విద్యుత్, రైల్వే లైన్లు, జాతీయ రహదారుల అనుసంధానం ఏర్పాటు చేస్తానని ప్రకటించింది.

ఓర్వకల్ నోడ్ పాయింట్ హైదరాబాద్ నుంచి కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి మీదుగా చెన్నైకి కలిపే ఎన్‌హెచ్40 నుంచి 3 ల్యాండ్ పార్శిళ్లలో సుమారు 4,742 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఈ భూభాగాలు ఒకదానికొకటి దగ్గరగా ఉంటాయి. ప్రత్యేకమైన భౌగోళిక, స్థాన ప్రయోజనాలను కలిగి ఉంటాయి.

అనంతపురం మీదుగా హైదరాబాద్ నుంచి బెంగళూరుకు కలిపే బ్రాడ్ గేజ్ రైలు మార్గం ప్రధానంగా ఉత్తర-దక్షిణ దిశలో ఎన్‌హెచ్44కు సమాంతరంగా ఉంది. కర్ణాటకలోని హుబ్లీ-ధార్వాడ్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు అనుసంధానించే మరొక రైలు మార్గం సైట్ దక్షిణ భాగానికి దగ్గరగా తూర్పు-పశ్చిమ దిశలో నడుస్తోంది. ప్రాజెక్ట్ సైట్ వ్యూహాత్మకంగా కర్నూలు విమానాశ్రయానికి సమీపంలో ఉంది. రోడ్డు కనెక్టివిటీని ప్రధాన జిల్లా రోడ్లు కాకుండా ఎన్‌హెచ్ 44, ఎన్‌హెచ్ 40, కర్నూలు బైపాస్, ఎస్‌హెచ్31, ఎస్‌హెచ్ 30 ద్వారా అందించబడుతోంది. కృష్ణపట్నం ఓడరేవు తూర్పున 320 కిలోమీటర్ల దూరంలో ఉంది.

OMIHలో కర్నూలు అల్ట్రా మెగా సోలార్ పార్కు ప్రారంభమయినది. జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్ త్వరలో ప్రారంభం కానున్నది. సుగాచి ఇండస్ట్రీస్, మారుతి-సుజికి కంపెనీ, ఫార్మా ఇండస్ట్రీస్, ప్రోమో పాలిప్యాక్, బ్లాక్‌హ్యాక్, వెటర్నరీ ఫార్మా లాంటి 39 పెద్ద కంపెనీలు రానున్నాయి. గట్టుపాడు క్లస్టర్‌లో అనేక పరిశ్రమలు రానున్నాయి.

కర్నూలులో డిఫెన్సె రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్, తాండ్రపాడులో రైల్వే వ్యాగిన్‌ల మరమ్మతు కర్మాగారం, మీదివేములలో న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, రామళ్లకోట, అంకిరెడ్డిపల్లె తదితర ప్రాంతాల్లో ఖనిజాధార పరిశ్రమలయిన సిమెంట్, ముతక ఇనుము పరిశ్రమలు, ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ క్లస్టర్, ఆస్పరిలో టమోటా క్రష్ యూనిట్, రామళ్లకోట, వెల్దుర్తిలో ఫ్రూట్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు మొదలగు వాటితో పాటు ప్రతిపాదించబడిన రైల్వే లైన్లను సాధించాలి. డబుల్ రైల్వే లైన్ సాధించినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యం. వృద్ధి కేంద్రాలుగా కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, ఓర్వకల్ ఉన్నప్పటికీ పారిశ్రామికీకరణ వేగంగా జరగకపోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివక్ష విధానాలే కారణం. జిల్లాలో టిజివి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ మాత్రమే ప్రస్తుతం విజయవంతంగా నడుస్తోంది.

కర్నూలు జిల్లా ఆర్థిక వ్యవస్థ - సేవారంగ విస్తరణ

కర్నూలు జిల్లా ఆర్థిక వ్యవస్థపై సేవారంగం ప్రభావం ఎక్కువ. విద్య, వైద్య రంగాలతో పాటు రవాణా రంగం కూడా కీలకపాత్ర నిర్వహిస్తోంది.

ఉన్నత విద్యా కేంద్రంగా కర్నూలు జిల్లా: కర్నూలు జిల్లాను ఒక 'ఎడ్యుకేషనల్ హబ్'గా నిలిపే నాలుగు విశ్వవిద్యాలయాలు, ట్రిపుల్ ఐటి (డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్) (2015), రాయలసీమ విశ్వవిద్యాలయం (2007), డాక్టర్ అబ్దుల్‌హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం (2016), క్లస్టర్ విశ్వవిద్యాలయం (2021)తో పాటు కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాల (1956), ఉస్మానియా కళాశాల (1947), సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల (1971), కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల (1957), ప్రభుత్వ పురుషుల కళాశాల (1970) ఆదోని, ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల (1962) తదితర ప్రతిష్టాత్మక విద్యాసంస్థలతోపాటు అనేక స్వయం ప్రతిపత్తి విద్యాసంస్థలు, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్ కళాశాలలు, ఉన్నత విద్యా శిక్షణ కేంద్రాలు కర్నూలు జిల్లా కీర్తిని చాటుతున్నాయి.

వేగంగా విస్తరిస్తున్న వైద్య రంగం : 125 ఎకరాల్లో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పబడిన ప్రభుత్వ సార్వజనిక వైద్యశాల రాష్ట్రానికే తలమానికం. మన రాష్ట్రంతోపాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రజలకు కూడా ఇది సేవలందిస్తోంది. రాష్ట్ర విభజన హామీల ప్రకారం ఇది ఎయిమ్స్ స్థాయిలో అభివృద్ధి చెందాల్సి ఉంది. ప్రభుత్వ వివక్ష కారణంగా దీని విస్తరణ, అభివృద్ధి కుంటుబడింది. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో రెండు వైద్య కళాశాలలు, ఒక దంత వైద్య కళాశాల ఉన్నాయి. అనేక కార్పొరేట్ వైద్యశాలల రాకతో కర్నూలు నగరం వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. దీనికి తోడు ఫార్మా కళాశాలలు కూడా ఉండడం వల్ల భవిష్యత్తులో ఫార్మా పరిశ్రమలు నెలకొల్పే అవకాశం కనిపిస్తోంది.

వ్యూహాత్మక రవాణా రంగం : రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అనుసంధానం చేసే విధంగా రహదారి వ్యవస్థ, రైల్వే మార్గాలు, విమాన సర్వీసులు ఉన్నాయి. కర్నూలు జిల్లా నాలుగు జాతీయ రహదారులు ఎన్‌హెచ్ 44, ఎన్‌హెచ్40, ఎన్‌హెచ్ 167, ఎన్‌హెచ్ 340లను కలిగి ఉంది. దీనివల్ల హైదరాబాద్, బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్, చెన్నై, సూరత్ ఇండస్ట్రియాల్ కారిడార్‌తో పాటు ప్రతిపాదిత మిగతా 6వ పేజీలో



ఓర్వకల్ పారిశ్రామిక వాడ

అభివృద్ధికి బాట

- ఎల్ఎల్సి ద్వారా 35 వేల ఎకరాలు నీటి విడుదల
- కేజీబీవీ గురుకుల విద్యాలయాల కు ప్రతిపాదనలు
- జిల్లాను అగ్రస్థానంలో పెట్టడమే లక్ష్యం
- కలెక్టర్ పి.రంజిత్ బాష



ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పారిశ్రామిక రంగ అభివద్ధిలో భాగంగా ఓర్వకల్లు పారిశ్రామిక వాడలో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని0 జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష అభిప్రాయం వ్యక్తం చేశారు . కేంద్ర ప్రభుత్వం కూడా దీనిపై స్పష్టమైన ప్రకటన చేయడం ఎంతో శుభ పరిణామామని పేర్కొన్నారు. ఇక్కడ స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఎల్ఎల్సీ ద్వారా రాబోయే ఖరీఫ్ సీజన్లోని పంటలకు 35వేల ఎకరాలకు సాగునీటి విడుదల చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష ప్రజాశక్తితో పలు అంశాలపై ప్రత్యేకంగా మాట్లాడారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు కషి చేయడం జరుగుతుందన్నారు. ఓర్వకల్ పారిశ్రామిక వాడలో పారిశ్రామిక నేతలు ముందుకు వచ్చి పరిశ్రమలు నెలకొల్పాలన్నారు. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ పారిశ్రామిక వాడకు ముచ్మరి నుండి నీటిని తరలించేందుకుగాను ప్రాజెక్టు గతంలో చేపట్టారన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.44 కోట్లకు పైగా అవసరం ఉంటుందని ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లు వెల్లడించారు. విమానాశ్రయంలో కూడా నైట్ ల్యాండింగ్ తోపాటు రన్వే అభివద్ధి కూడా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూసేందుకు ప్రత్యేక దష్టి పెట్టామన్నారు. . తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన నిధులను కూడా ఖర్చు చేసేందుకు జెడ్పి నుండి లేదా ప్రభుత్వం ద్వారా నిధులను రాబట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనెలాఖరులోగా గ్రామాల్లో క్షేత్రస్థాయి బందాలు పరిశీలించి అన్ని పంచాయతీలకు సంబంధించిన పారిశుద్ధ్యం తాగునీటి సమస్య వంటి వాటిపై నివేదికను సమర్పిస్తారన్నారు. ఇటీవల కాలంలో కేజీబీవీ గురుకుల విద్యాలయాల్లో అడ్మిషన్ల డిమాండ్ పెరిగిందన్నారు. తాత్కాలికంగా సీట్ల సంఖ్య పెంచుకున్న కొంత సమస్య ఏర్పడుతుందని అందుకే కొత్తగా కేజీబీవీ గురుకుల విద్యాలయాలు ఏర్పాటుకు గాను ప్రభుత్వానికి ప్రతిభానులు పంపుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం తయారీని ఇంకా ఆరు బయటనే తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు గ్యాస్ కనెక్షన్లు కూడా ఇచ్చేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపుతున్నామన్నారు. కర్నూలు జిల్లా అన్ని రంగాల్లో అభివద్ధి సాధించేందుకు ప్రణాళికను రూపొందించుకుంటున్నట్లు ఆయన తెలిపారు

ప్రజా సమస్యలపై ఎస్పీ స్పెషల్ మార్క్

- అనతి కాలంలోనే చర్యలు - నేరుగా సమస్యాత్మక ప్రాంతాలను సందర్శన
- 10 గంటల్లోనే కిడ్నాప్ కేసు చేదన

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

నూతనంగా జిల్లా ఎస్పీ బాధ్యతలు చేపట్టిన జి.బిందు మాధవ్ అనతి కాలంలోనే తన ప్రత్యేక ముద్రను జిల్లాపై వేస్తున్నారు. తనదైన శైలిలో విధులను చేపడుతూ ప్రజల ముందుకు దగ్గరవుతున్నారు. విధుల్లో చేరి నెలరోజులు కూడా కాకముందే హత్యకు గురైన దళితుల కుటుంబాన్ని సందర్శిస్తూ బాధితుల భద్రతకు బాసటగా ఉంటూ ధైర్యాన్ని కల్పించారు. ఇటీవల ఆదోని మండలం, నాగనాథనహళ్ళిలో పెత్తందార్ల చేతుల్లో హత్యకు గురైన దళిత మహిళ గుండమ్మ కుటుంబాన్ని నేరుగా సందర్శించి వారిలో ధైర్యాన్ని నింపారు. వారి కుటుంబానికి రావాల్సిన అన్ని రకాల



ప్రభుత్వ సహాయ సహకారాలను త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. ఇదే కాకుండా వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డి పల్లె హత్య ఘటన కేసులో బాధితుల కుటుంబాన్ని పరామర్శించారు. శాంతిభద్రతలను పరిరక్షించడంలో ప్రజల్లో మరింత విశ్వాసాన్ని నింపేలా గూడూరు బంగారు వ్యాపారి కిడ్నాప్ కేసులో ప్రత్యేక చొరవ తీసుకొని చేధించారు. దీని కోసం ఆరు ప్రత్యేక బృందాలను నియమించి కిడ్నాపర్లను ప్రత్యేక సాంకేతిక వ్యవస్థను ఉపయోగించి కేవలం 10 గంటల్లో దొంగలను అరెస్టు చేయించారు. ఇది ఎస్పీ పనితీరుకు అద్దం పట్టింది. ఇదిలా ఉండగా తన ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రత్యేక కృషిలో వచ్చిన ఖ్యాతిని ఆయన తన కిందిస్థాయి సిబ్బందికే అంకితం చేయడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది. తన దృష్టికి వచ్చే సమస్యలపైన ఎప్పటికప్పుడు నేరుగానే స్పందిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా కర్నూలు, ఆదోని, పత్తికొండతోపాటు మరికొన్ని ముఖ్య పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక దృష్టిని సారించి చర్యలకు ఉపక్రమించారు. మహిళలు, దళితులు, మైనార్టీలపై జరిగే నేరాల పట్ల ప్రత్యేక దృష్టిని సారిస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమ మద్యం, గంజాయి ఇతర మత్తు పదార్థాల రవాణా, వ్యాపారం విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆయన బాధ్యతలు చేపట్టిన తొలి రోజే వెల్లడించిన విషయం తెలిసిందే. గత కొంతకాలంగా ప్రజలు పోగొట్టుకున్న సెల్ఫోన్లను రికవరీ చేయడంలోనూ దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. ఇవే కాకుండా సైబర్ నేరాలలో కోల్పోయిన బాధితుల సొమ్మును కూడా రికవరీ అయిన సొమ్మును కూడా బాధితులకు ఇప్పించే ఏర్పాట్లను కూడా సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. జిల్లాలో చోటు చేసుకుంటున్నా నేరాల పట్ల పోలీసు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నేరులను అరికట్టేందుకు అవసరమైన చర్యలను చేపడుతున్నట్లు తెలుస్తోంది. బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ కాలంలోనే విధుల్లో తన నేర్పును ప్రదర్శిస్తూ ప్రజల మన్ననలను చూరగొంటున్నారు.

జిల్లాలో పోలీసు వ్యవస్థ ఇలా..

కర్నూలు జిల్లాలో పోలీసు భద్రత వ్యవస్థ ఇలా ఉంది. జిల్లాలో కర్నూలు నగరం, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ సబ్ డివిజన్లు ఉన్నాయి. వీటి పరిధిలో 43 పోలీసు స్టేషన్లు ఉండగా 27 ఫ్యాక్షన్, 108 సమస్యాత్మక గ్రామాలు ఉన్నాయి. 1700 మంది రౌడీషీటర్లు ఉన్నారు.



ఒరవడిని కొనసాగించాలి

- ఎస్పీ జి.బిందు మాధవ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైం


ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. వాస్తవాలను వార్తలుగా ఇచ్చే ఒరవడిని ప్రజాశక్తి కొనసాగించాలి. పక్షపాతం లేని పత్రిక ప్రజాశక్తి. నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించే బాధ్యతను తీసుకోవాలి. సైబర్ నేరాలపై, మహిళలపై జరిగే నేరాల నివారణపై కూడా ప్రజల్లో అవగాహన పెంచాలి. వాస్తవాలను ప్రజలకు అందించడంలో ముందుండాలి.

కర్నూలు ప్రసిద్ధిగాంచిన ప్రాంతం

3వ పేజీ తరువాయి...


అమరావతి, చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్లకు అనుసంధానం చేశారు.

పర్యాటక - ఆతిథ్య రంగపు ఆకర్షణలు : ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యాటక ఆకర్షణలు, దేవాలయాలు, అటవీ ప్రాంతం చాలావరకు నంద్యాల జిల్లాలో భాగమైనవి. మిగిలిన కొండారెడ్డి బురుజు, గోల్ గుమ్మజ్, జగన్నాథ గట్టు, మంత్రాలయం, కాల్వబుగ్గ, రాతివనాలు, జామియా మసీదు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఆతిథ్య రంగానికి కర్నూలు పెట్టింది పేరుగా మారింది. వినోద పరిశ్రమ కూడా ఇక్కడ విస్తరిస్తోంది. వీటితో పాటు రియల్ ఎస్టేట్ రంగం, సమాచార వ్యవస్థ, ప్రభుత్వ సేవలు, వాణిజ్య రంగం, విత్త రంగ విస్తరణలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.



అవకాశవాద రాజకీయాల కారణంగా చేజారుతున్న సువర్ణ అవకాశాలు - దోపిడీకి గురవుతున్న వనరులు

జిల్లా అభివృద్ధికి చొరవచూపని స్వార్థపరులైన రాజకీయ నాయకుల వల్ల, కర్నూలు జిల్లా కొన్ని దశాబ్దాలుగా సుభిక్షంగా వనరులుండి కూడా వెనుకబడిన జిల్లాగా నమోదు కావడం కఠిన వాస్తవం. **అందుకు కొన్ని ఉదాహరణలు** 1952లో కృష్ణా - పెన్నా ప్రాజెక్టు, 1956లో రాజధాని, 2004 - 2019 మధ్య కాలంలో పదుల సంఖ్యలో ప్రాంతీయ కార్యాలయాలు అనంతపురం, చిత్తూరు, కడపలకు తరలి పోయాయి. 2014లో ఎయిమ్స్‌ను మంగళగిరికి తరలించుకు పోయారు. క్షామ పరిస్థితుల కారణంగా వందల సంఖ్యలో గ్రామాలు ఖాళీ అయి ఇక్కడి రైతులు కూలీలుగా ఇతర జిల్లాలకు వలస వెళ్తున్నారు. చదువుకున్న నిరుద్యోగులు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి నగరాలకు వెళ్లి పోతున్నారు. ఇక్కడి సంపన్నులు మూలధనాన్ని మహానగరాల వైపునకు తీసుకెళ్తున్నారు. ప్రస్తుతం కర్నూలు జిల్లా రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లాగా నమోదయింది. ఈ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్‌లో 'వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గ్రాంట్ నిధి' ఇవ్వనున్నట్లు ప్రకటించింది. సామాజిక-ఆర్థిక సర్వే 2022-23 ప్రకారం కర్నూలు జిల్లాలో ప్రతి లక్ష జనాభాలో దాదాపు 9,400 మంది పేదలున్నట్లు 'బహుమితీయ పేదరిక సూచిక' (MPI) తెలియజేస్తోంది. అంటే దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న వారిలో అధిక శాతం మంది నిరుపేదలు, ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలను పొందలేకపోతున్నారు. మొత్తం జిల్లాల్లో కర్నూలు అట్టడుగు స్థాయికి నమోదవడం ఇదే మొదటిసారి.



44 ఏళ్ల ప్రజాశక్తి...

మొదటి పేజీ తరువాయి...

నిలుస్తోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజలు, కష్టజీవులు పడే ఇబ్బందులను ఇతర పత్రికలు పక్కదోవ పట్టించే ప్రయత్నం చేసినా వాస్తవాలను ప్రతిబింబించేలా ప్రజాశక్తి ముందు వరుసలో నిలుస్తోంది. ఆయా వర్గాల ప్రజల మన్ననలతో ప్రజాశక్తి దినదినాభివృద్ధి చెందుతుంది. 1981లో మొదలైన ఈ పత్రిక రాష్ట్రవ్యాప్తంగా 10 ఎడిషన్లతో మిగతా పత్రికలకు ధీటుగా పోటీలో నిలబడింది. కర్నూలు జిల్లాలో సమస్యలు, ప్రజాసమస్యలు వెలికితీయడం, ప్రజా పోరాటాలను రూపొందించడంలో ప్రజాశక్తి తనదైన పాత్ర పోషించింది. 1998లో మొదటిసారి కర్నూలులో పిసి సెంటర్‌ను ఏర్పాటు చేశారు. విజయవాడ ప్రచురణ కేంద్రంగా ఉండే ఈ పిసి సెంటర్‌కు కర్నూలు జిల్లాతోపాటు అనంతపురం, కడప జిల్లాల వార్తలు వచ్చేవి. 2003లో కర్నూలులోనే ఎడిషన్ ప్రారంభమై స్థానిక వార్తలకు, స్థానిక ఉద్యమాలకు ప్రాధాన్యమిచ్చేలా 8 పేజీలతో జిల్లా ప్రత్యేక సంచికను తీసుకొచ్చింది. కర్నూలు, మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాలకు కర్నూలులో ఉండే ప్రచురణ కేంద్రం ద్వారానే ప్రజాశక్తి దినపత్రికలు వెళ్లేవి. 2014లో రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలంగాణలో ప్రజాశక్తి స్థానంలో 'నవతెలంగాణ' ఏర్పడడంతో కర్నూలులో ఉన్న ప్రజాశక్తి ప్రచురణ కేంద్రం అనంతపురం, కర్నూలు జిల్లాలకు పత్రికలను పంపేది. అన్ని వర్గాల ప్రజల అండతో విస్తరణలో తనదైన ముద్ర వేసుకున్న ప్రజాశక్తి 2017లో అనంతపురంలో కూడా ప్రచురణ కేంద్రం ఏర్పాటవడంతో ప్రస్తుతం కర్నూలులో ఉన్న ప్రచురణ కేంద్రం కర్నూలు జిల్లాకు ప్రచురణ కేంద్రంగా మారింది. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు, యువజనులు, మహిళలు ఇలా అన్ని వర్గాలకు ప్రత్యామ్నాయ మీడియాగా ప్రజాశక్తి నిలుస్తోంది. గతంలో కేవలం పట్టణ ప్రాంతాలు, జిల్లా ప్రాంతాలకే పరిమితమైన పత్రిక మారుమూల గ్రామాలకు కూడా వెళుతోంది. జిల్లాలోని 54 మండలాలకు ప్రజాశక్తి వెళుతోంది. వ్యాపార ధోరణికి భిన్నంగా ప్రజల్లో ప్రజాస్వామిక చైతన్యాన్ని రగిల్చే పాత్ర పోషిస్తోంది. వార్తలతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ప్రజాశక్తి ప్రత్యేక పాత్ర పోషిస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో కరువు ఏర్పడినప్పుడు అంబలి కేంద్రాలు ఏర్పాటు చేసి పేదల ఆకలితీర్చింది. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించింది. 2009లో వచ్చిన వరదల సందర్భంగా కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వైద్యశిబిరాలు నిర్వహించింది. సర్వంకోల్పోయిన వారికి స్టౌలు, వంటపాత్రలు, దుస్తులు పంపిణీ చేసింది. శ్రమదానం చేసి కర్నూలు ఓల్డ్‌టౌన్‌లో బురదమట్టిని, చెత్తాచెదారంను తొలిగించింది. వివిధ సందర్భాల్లో ప్రజలకు అవగాహన కల్పించే ప్రత్యేక సంచికలు ప్రచురించింది. అవగాహన సదస్సులు నిర్వహించింది. కరోనా మహమ్మారి విస్తరించిన సందర్భంగా ప్రభుత్వం లాక్‌డౌన్ ప్రకటించింది. అన్నార్థులు, దినసరి కూలీలు తిండిదొరక్క ఇబ్బందులు పడ్డారు. వారి కాలేకడుపులు నింపేందుకు ప్రజాశక్తి సిబ్బంది 15 రోజులు వంటలు చేసి కర్నూలు నగరంలో ప్రధాన కూడళ్లలో ఆహారం అందించారు. రేషన్ కార్డులు లేని కొన్ని కాలనీలను గుర్తించి బియ్యం, పప్పు, మంచినూనె తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.


కరోనా నేపథ్యంలో ఆహార పొట్లాలను పంపిణీ చేస్తున్న ప్రజాశక్తి సిబ్బంది


ప్రజాశక్తి కలర్ ప్రింటింగ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న అప్పటి కలెక్టర్ ముఖేష్‌కుమార్‌మీన



కర్నూలు ఎడిషన్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న కీర్తిశేషులు నగరూరు సుబ్రమణ్యం

ఖాయిలా పడ్డ పత్తి పరిశ్రమ

- రుణాలు చెల్లించలేక అవస్థలు - ప్రభుత్వ ప్రోత్సాహకం కరువు : పారిశ్రామిక వేత్తలు

ప్రజాశక్తి - ఆదోని

పత్తి పరిశ్రమలు సంక్షోభంలో కూరుకుపోయాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా 90 శాతానికి పైగా మూతపడ్డాయి. మిగతా 10 శాతం పరిశ్రమలు కూడా వారానికి ఒకరోజు మాత్రమే నడుస్తున్నాయని పారిశ్రామికవేత్తలు వాపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన పత్తి జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ పరిశ్రమలు (టిఎంసి)లు నెలకొల్పేందుకు అవకాశాలు ఉన్నా ప్రభుత్వ ప్రోత్సాహం కరువు కావడంతో నెలకొల్పలేని పరిస్థితి ఉందని పేర్కొంటున్నారు.

జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ పరిశ్రమ

24 గంటల పాటు పత్తి జిన్నింగ్ చేసి దూదిగా మార్చి బేళ్లు తయారు చేస్తారు. ప్రతేడాది పది నెలలకు పైగా ఉత్పత్తి ఉండేది. ఈఏడాది వారానికి ఒక రోజు కూడా జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ పరిశ్రమలు నడవడం కష్టంగా మారింది. ఉత్పత్తికి అవసరమైన పత్తి మార్కెట్‌కు రాకపోవడం కూడా కారణంగా చెబుతున్నారు. ప్రెస్సింగ్ పరిశ్రమలు మరో 50కిపైగా ఉన్నాయి. ఈ పరిశ్రమలన్నీ రోజూ కుంటుపడకుండా నడవాలంటే 35 వేల క్వింటాళ్ల పత్తి దిగుబడులు అవసరం. అతివృష్టి, పత్తి నకిలీ విత్తనాల వల్ల దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి. మార్కెట్ యార్డులో పత్తిని దించేందుకు స్థలం కూడా దొరకని పరిస్థితి నుంచి దిగుబడుల కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ పరిశ్రమలు నడవడం కష్టమైంది. యజమానులు విద్యుత్ బిల్లులు, బ్యాంకు రుణాలు చెల్లించలేక ఆందోళన చెందుతున్నారు. పని దొరకక పరిశ్రమలపై ఆధారపడిన కూలీలు అవస్థలు పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని పరిశ్రమలూ ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. కర్నూలు జిల్లాలో ఆదోని, ఎమ్మిగనూరు, నంద్యాల, కర్నూలు సమీపంలోని పెంచికలపాడు టిఎంసి, పత్తి జిన్నింగ్ పరిశ్రమలు సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. పత్తి దిగుబడి గణనీయంగా తగ్గిపోవడంతో క్రయవిక్రయాలు భారీగా తగ్గిపోయాయి. ఆగస్టు నుంచి ఏప్రిల్ దాకా ఆదోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వేల క్వింటాళ్ల పత్తి దిగుబడితో కిటకిటలాడేది. గతేడాది పంట మొగ్గ దశ నుంచి కాయ వచ్చే వరకు అధిక వర్షాలు కురిశాయి. వీటి ప్రభావం దిగుబడిపై పడింది. అతివృష్టి, నకిలీ విత్తనాల వల్ల పట్టుమని రెండు నెలలు కూడా పత్తి సీజన్ కొనసాగలేదు. పత్తి సీజన్ వచ్చిందంటే మార్కెట్‌లో ప్లాట్ ఫారం తెల్ల బంగారంతో నిండిపోయేది. పత్తి మార్కెట్ యార్డులో విక్రయానికి దించేందుకు కూడా స్థలం దొరికేది కాదు. పత్తి విక్రయానికి వచ్చిన రైతులు కూడా వేసుకొని వెళ్లేలోపు అర్ధరాత్రి అయ్యేది. అలాంటిది ఈ ఏడాది ఒక్కరోజు కూడా పది వేల క్వింటాళ్ల పత్తి దిగుబడులు మార్కెట్‌కు రాలేదు. ఇలాంటి విపత్కర పరిస్థితి గత పదేళ్లలో ఏనాడూ చూడలేదని రైతులు, వ్యాపారులు చెబుతున్నారు. టిఎంసి పరిశ్రమల్లో పత్తి నుంచి దూదిని తీసి బేళ్లు తయారు చేస్తారు. ఒక్కో పరిశ్రమకు రోజూ 1330 క్వింటాళ్లు నుంచి 2000 క్వింటాళ్ల పత్తి అవసరం. ఆదోనిలో ఉన్న పరిశ్రమల సామర్థ్యానికి రోజుకు 30 వేల క్వింటాళ్ల వరకు పత్తి విక్రయానికి రావాలి. అతివృష్టి, అనావృష్టి, నకిలీ విత్తనాల వల్ల దిగుబడి గణనీయంగా తగ్గిపోయి విక్రయానికి పత్తి రావడం లేదు. రోజుకు 500 నుంచి వెయ్యి క్వింటాళ్లకు మించి పత్తి మార్కెట్‌కు రావడం లేదు. గత 2021 సంవత్సరం డిసెంబరు ఆఖరి నాటికి 4,64,182 క్వింటాళ్ల పత్తి మార్కెట్‌కు విక్రయానికి తెస్తే గతేడాది డిసెంబరు నెలాఖరు వరకు మూడు లక్షల్లోపు క్వింటాళ్లు మాత్రమే విక్రయానికి వచ్చింది. ఉత్పత్తి సామర్థ్యానికి అవసరమైన పత్తి లేకపోవడంతో జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ పరిశ్రమలు 10కి పైగా మూతపడ్డాయి. మిగతా పది శాతం వారానికి ఒక రోజు మాత్రమే నడుస్తున్నాయి.

ఉపాధి కోల్పోయిన కూలీలు

ఒక్కో జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ పరిశ్రమలో 200 నుంచి 500 మంది కూలీలు పని చేసేవారు. పరిశ్రమలో అవసరమైన పత్తి లేకపోవడంతో పరిశ్రమలు మూతపడ్డాయి. కూలీలు ఉపాధి కోల్పోవాల్సి వచ్చింది. అదే పని ఉంటే రోజుకు రూ.1000 నుంచి రూ.1500 వరకు సంపాదించుకునే వారు. పని లేకపోవడంతో పూట గడవడం కష్టంగా మారిందని కూలీలు వాపోతున్నారు.

పరిశ్రమలకు రాయితీ ప్రకటించాలి

పదేళ్లలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ చూడలేదు. ఏడాదిలో 8 నెలల పాటు జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ పరిశ్రమలు కచ్చితంగా నడిచేవి. పత్తి దిగుబడులు లేకపోవడంతో చాలా పరిశ్రమలు మూతపడ్డాయి. 5 నుంచి 8 మిల్లులు ఒక్కరోజు మాత్రమే నడుస్తున్నాయి. ప్రభుత్వం పరిశ్రమలకు రాయితీ కల్పించాలి. పరిశ్రమల స్థాపనకు తీసుకున్న బ్యాంకు రుణాల వడ్డీని రద్దు చేయాలి. విద్యుత్ చార్జీలను తగ్గించాలి.

దిగజారుతున్న ధరలు

గతేడాది పత్తి ధర ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రికార్డు స్థాయిలో క్వింటా రూ.15,600 పలికింది. రాష్ట్రంలోనే కర్నూలు జిల్లాలో రైతులు అత్యధికంగా 288 లక్షల హెక్టార్లలో పత్తిని సాగు చేశారు. ఈఏడాది కర్నూలు జిల్లా నుంచి 950 లక్షల దూది బేళ్ల ఉత్పత్తి అవుతాయని పత్తి వ్యాపారులతో పాటు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అంచనా వేసింది. వారి అంచనా తప్పింది. విత్తనాలు విత్తిన నెల రోజుల సమయంలో పత్తి పంటను చూసిన రైతులు ఈఏడాది దిగుబడి బాగా వస్తుందని ఆశించారు. అక్టోబరులో అధిక వర్షాలతో ఒక్కసారిగా పరిస్థితులు తలకిందులయ్యాయి. దిగుబడులు తగ్గాయి. కర్నూలు, డోన్, ఆత్మకూరు, కల్లూరు, కర్నూలు, కోడుమూరు, నందికొట్కూరు, ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, నంద్యాల, పాణ్యం, ఆళ్లగడ్డ, బనగానపల్లెలో పంట మొత్తం దెబ్బతినింది. ఎకరాకు దిగుబడి రెండు క్వింటాళ్లు కూడా రాలేదు. పత్తి ధరలు సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో క్వింటా రూ.11 వేలకు పైగా మార్కెట్‌లో పలికింది. తర్వాత పత్తి నాణ్యత దెబ్బతినడం, ఎగుమతులు లేకపోవడంతో ధరలు పతనమయ్యాయి. ప్రస్తుతం క్వింటా రూ.1800లోపే పలుకుతోంది. కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు 100 లక్షల బేళ్లు కూడా ఉత్పత్తి చేయలేకపోయామని కాటన్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు.

ఎగుమతులు, దిగుమతులు లేక...

- వెంకటరామిరెడ్డి, కాటన్ మర్చంట్ అసోసియేషన్ కార్యదర్శి




ఆగస్టులో క్వింటాకు రూ.13,500 ధర ఉన్నప్పుడు దూది క్యాండి (306 కిలోలు) ధర రూ.లక్ష వరకు ఉండేది. ప్రస్తుతం ఎగుమతి, దిగుమతులు లేకపోవడంతో పత్తి ధరలు అమాంతం పడిపోయింది. మార్కెట్‌లో పత్తి రూ.7 వేలు ఉండగా దూది క్యాండి ధర రూ.50 వేలు పలుకుతోంది. ప్రధానంగా ధారం, ఫ్యాబ్రిక్ (క్లాత్)కు డిమాండ్ లేకపోవడం, ఎగుమతులు నిలిచిపోవడంతో ధరలు పతనం కావడానికి కారణమయ్యాయి. ఇతర దేశాలతో పోల్చితే వస్త్రాలు, ధారం ధర మన దేశంలో ఎక్కువగా ఉండడంతో ఎగుమతులు నిలిచిపోయాయి. అక్కడ ధర తక్కువగా ఉండి దిగుమతి సుంకం 11 శాతం ఉండడంతో పూర్తిగా నిలిచిపోయాయి. పరిశ్రమలు సంక్షోభంలో పడ్డాయి. జిన్నింగ్ పరిశ్రమలు కోలుకోలేవు. ఎగుమతి, దిగుమతి ఆంక్షలు ఎత్తివేయాలి. కేంద్ర ప్రభుత్వం ఫ్యాబ్రిక్ ధారంపై ఉన్న ఎగుమతి, దిగుమతి ఆంక్షలను ఎత్తివేయాలి. ధారం, క్లాత్ మార్కెట్‌లో డిమాండ్ లేకపోవడంతో పత్తి పరిశ్రమలు సంక్షోభంలో ఉన్నాయి. పత్తి దిగుబడి గణనీయంగా తగ్గిపోవడంతో పరిశ్రమలు నడపలేకపోతున్నాం. ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించి టెక్స్‌టైల్ రంగాన్ని కాపాడాలి.







నల్లమల అందాలు.. భైరవ గుండాలు



రిజర్వాయర్ ప్రక్కనే ఉన్న అతిపురాతన శివాలయం

ప్రజాశక్తి - చాగలమర్రి

నల్లమల ప్రకృతి సోయగాల నడుమ వెలసిన ఆలయం భక్తులను ఆకట్టుకోంటుంది. రాచరికపు గురుతులు ఉన్న అతి పురాతన ఆలయం. పక్కనే తెలుగుగంగ జలాశయం పర్యాటకుల్ని ఎంతో ఆకర్శిస్తోంది. ఈ ఆలయంలో దేవతలు సంచరించారని ప్రతీతి.

మండలం లోని చింతలచెరువు గ్రామ సమీపం లో నల్లమల అటవీ ప్రాంతంలో మూడు కిలోమీటర్ల దూరంలో శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన భైరవీశ్వరాలయం. ఇది అత్యంత పురాతన మైనది. ఇక్కడ ఈశ్వరుడు కోలువుదీరాడని, కొన్నివందల సంవత్సరాల నాటి ఆలయంగా ఇక్కడి పెద్దలు తెలిపారు. పురాణాల ప్రకారం శ్రీకృష్ణదేవరాయలు కాశీకి వెళ్ళే సమయంలో మార్గ మధ్యలో విశ్రాంతి కోసం ఇక్కడ భైరవీశ్వరాలయం నిర్మించారట. ఇక్కడ నీటితో నిండిన రెండు గుండాలు ఉన్నాయి. గతంలో ఈ గుండాలలో దేవతలు స్నానమాచరించి పూజలు చేసేవారని పెద్దలు చెబుతారు. కృష్ణానది ఒడ్డున ఈశ్వరాలయం ఉండటం ఇక్కడి ప్రత్యేకత. శివాలయం ప్రక్కన అమ్మవారు, సీతారాముల ఆలయాలు, అక్కదేవతలు, ఆంజనేయస్వామి గుడి నెలవై ఉన్నాయి. ఇక్కడ కాశిరెడ్డినాయన సంచరించడం వల్ల గ్రామస్తులు కాశినాయన గుడిని కూడా ఎర్పాటు చేశారు. ఈ ఆలయాన్ని ప్రతాపరుద్రుడు సందర్శించినట్లు పెద్దలు తెలిపారు. శివరాత్రికి ఇక్కడ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించుతారు. ఆలయం చెంతనే తెలుగు గంగ జలాశయం ఉండటంతో నీటి సౌకర్యం బాగానేఉంది. తెలుగు గంగ జలాశయం చూడటానికి కడప, కర్నూలు జిల్లాల నుండి పర్యాటకులు వస్తూవుంటారు. పర్యాటక శాఖ వారు ఈ ప్రదేశంపై దృష్టి సారించి అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తెలుగుగంగ రిజర్వాయర్‌కు జలకళ : మండలం లోని చింతలచెరువు గ్రామ సమీపంలోని భైరవ గుండాలవద్దగల తెలుగుగంగ మిని రిజర్వాయర్‌లోకి నీరు వచ్చి చేరుతున్నాయి. నల్లమల అటవీ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో వర్షపు నీరు రిజర్వాయర్‌లోకి వచ్చి చేరడంతో నీటితో రిజర్వాయర్ కళకల లాడుతుంది. మండలంలో ఈ ఏడాది వర్షాలు సక్రమంగా కురువక పోవడంతో రైతులు దిగాలు చెందారు. పైన కురిసిన వర్షాలలు, అదికారులు తెలుగుగంగ ప్రధాన కాల్వకు నీరు వదలటంతో రిజర్వాయర్‌కు నీరు భారీగాచేరుతున్నాయి. తెలుగుగంగ కాల్వకు తొమ్మిగి అడుగులమేర నీరు ప్రవహిస్తుం డటంతో రైతులు ఉపిరి పీల్చుకుంటున్నారు. రిజర్వార్‌లో నీరు ఉండటంతో పంటపొలాల్లోని బోర్లలో నీటి మట్టం పెరుగుతుందని రైతులు అంటున్నారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

- దిన్నెదేవరపాడు సర్పంచి మాధవస్వామి

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి అన్ని విధాలా సాధ్యమవుతుందని కర్నూలు మండలం, దిన్నెదేవరపాడు సర్పంచ్ మీసాల మాధవస్వామి అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఎంపికైన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరించిన అస్తవ్యస్త విధానాల కారణంగా రాష్ట్రం అధోగతిపాలయిందన్నారు. వైసిపి కేవలం గత ప్రతిపక్షం పై విమర్శలు, దాడులు చేస్తూ అభివద్ధిని విస్మరించిందన్నారు. నిరంకుశ పాలనకు నిలువెత్తు సాక్షంగా నిలిచిందన్నారు. ప్రజాస్వామ్యం సిగ్గుతో తలదించుకొందన్నారు. ప్రజలు ఎంతో విజ్ఞత కలిగిన వారిని, ప్రజాస్వామ్య వ్యతిరేకంగా వ్యవహరించే దుష్టశక్తులకు తగిన గుణపాటాన్ని చెప్పారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా రాజకీయాలు నిర్వహిస్తారని చెప్పారు. గ్రామాలను వాటి అభివృద్ధిని గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. చంద్రబాబు నాయుడు సారథ్యంలో విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే బొగుల దస్తగిరి ఎంపీ బస్తిపాటి నాగరాజు గ్రామాల అభివృద్ధికి సంపూర్ణ తోడ్పాటును అందిస్తారన్న విశ్వాసం ప్రజలు బలంగా ఉందన్నారు. అందుకు నిదర్శనమే ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు అన్నారు. ఎన్నికలు విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



ప్రత్యేక హోదా కోసం ప్రయత్నం చేయాలి

ఆటోమొబైల్ ఇండస్ట్రీ మరింత అభివృద్ధి చెందుతుంది

- ఎస్.అక్తర్ హుస్సేన్, భారత్ బజాజ్ షోరూమ్ యజమాని, కర్నూలు.

ఆటోమొబైల్ ఇండస్ట్రీ డెవలప్ కావాలంటే గవర్నమెంట్ పాలసీలు కీలకం. ప్రజా ప్రతినిధులు, నాయకులు స్పెషల్ స్టేటస్ కోసం ప్రయత్నం చేయాలి. స్పెషల్ స్టేటస్ ఇస్తే ఇండస్ట్రీస్‌కి ప్రత్యేకమైన రాయితీలు, సబ్సిడీలు వచ్చే అవకాశం ఉంది. పెద్ద పెద్ద కంపెనీలన్నీ చైనా, వియాత్నం, హాంకాంగ్‌లో ఇండస్ట్రీస్ పెట్టడానికి మొగ్గు చూపుతాయి. ఎందుకంటే అక్కడ స్పేర్ పార్ట్స్ తయారు చేయడానికి అతి తక్కువ ఖర్చు అవుతుంది. అక్కడి నుంచి స్పేర్ పార్ట్స్ మనం దిగుమతి చేసుకుంటూ ఇక్కడ అసెంబుల్ చేయాల్సి వస్తుంది. మన ప్రభుత్వం కూడా రాయితీలు, సబ్సిడీలు ఇస్తే అవే కంపెనీలు భారతదేశంలో పెట్టడానికి ముందుకు వస్తాయి. దీని ద్వారా చాలామంది యువతకు ఉపాధి దొరుకుతుంది. స్పేర్ పార్ట్స్ చాలా చౌకగా లభించే అవకాశం ఉంటుంది. కర్నూలు జిల్లాకు వంద ఎకరాలతో ఒక ఆటోనగర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అక్కడక్కడ షాప్‌లు పెట్టుకునేందుకు యజమానులకు తక్కువ బాడుగకు షాపులు కేటాయించాలి. విద్యుత్ చార్జీలలో రాయితీలు కల్పించాలి. వీటితోపాటు ప్రభుత్వం యువతకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. స్వయం ప్రతిపత్తితో తమ కాళ్ల మీద తాము నిలబడేలా వారికి రుణాలు తక్కువ వడ్డీకి ఇవ్వాలి. అందులో రాయితీలు కల్పిస్తే యువత కచ్చితంగా ఈ రంగంలో రాణిస్తారు. ఆటోమొబైల్ రంగం అనేది చాలా పెద్ద రంగం. ఈ రంగం మీద ఆధారపడి అనేక చిన్న చిన్న రంగాలు కూడా ఉన్నాయి. ఈ రంగం డెవలప్ అవడం వల్ల



వాటికి కూడా చాలా ఉపయోగం. కర్నూలు జిల్లాలో చాలా బీడు భూమి ఉంది. ఆ భూమిని సరైన విధంగా ఉపయోగించుకోగలిగితే కర్నూలు జిల్లాలో ఇండస్ట్రీ రంగం డెవలప్ అయ్యే అవకాశం ఉంది.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- వాసుదేవయ్య, ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్

యువతకు విద్య చాలా ముఖ్యమైనది. యువతకు ఉపాధి కోసం, సాధనాలు, క్లిష్టమైన నైపుణ్యాలను విద్య అందిస్తుందిన. భవిష్యత్తులో వారికి, వారి కుటుంబాలకు భరోసా అందిస్తుంది. ఇది ఆర్థిక వృద్ధి, పర్యావరణ సమస్యలు, స్థిరత్వంపై అవగాహన తీసుకురావడానికి కూడా సహాయపడుతుంది. విద్య యువతకు మార్గదర్శిగా పని చేస్తుంది. విద్య సహాయంతో యువత తమ ఆసక్తులను ఎంచుకోవచ్చు. వెతకవచ్చు. వారు తమ జీవిత మార్గాలను, దిశలను ఎంచుకుంటారు. దీంతో వారు తమ కోసం లక్ష్యాలను నిర్దేశించుకుంటారు. వాటిని సాధించడానికి ప్రయత్నిస్తారు. విద్య యువతను సరైన దిశలలో నడిపిస్తుంది. సమాజంలో యువతకు విద్య చాలా ముఖ్యం. ఇది యువతకు మంచి పౌరులుగా మారడానికి, మంచి జీతంతో కూడిన ఉద్యోగాన్ని పొందడానికి, మంచి, చెడుల మధ్య వ్యత్యాసాన్ని చూపుతుంది. విద్య యువతకు కృషి ప్రాముఖ్యతను చూపుతుంది. అదే సమయంలో ఎదగడానికి, అభివృద్ధి చెందడానికి సహాయపడుతుంది.



కర్నూలు జిల్లా చరిత్ర - సంస్కృతి



- డాక్టర్ బడేసాహెబ్, చరిత్ర అధ్యాపకులు

ఇహెచ్ కార్ పేర్కొన్నట్లు చరిత్ర అనగా గతానికి వర్తమానానికి మధ్యలో ఏడతెగని సంభాషణ చరిత్ర. ఎలా జీవించాలో, భవిష్యత్తులో ఎలా ఉండాలో తెలుసుకోవడమే చరిత్ర. చరిత్రను అధ్యయనం చేయడం వల్ల ప్రజల కష్టసుఖాలను, సంస్కృతిని, సాంప్రదాయాలను తెలుసుకోవడానికి వీలు కలుగుతుంది. చరిత్రను శాస్త్రీయంగా అధ్యయనం చేయడం వల్ల ఒక వాస్తవమైన చరిత్రను నిర్మించడానికి వీలవుతుంది. చరిత్ర అంటే కల్పిత కథల పుస్తకం కాదు శ్రీశ్రీ అన్నట్లు నైలునది పరివాహక ప్రాంతంలో సామాన్యుని జీవితం వంటిది. తాజ్‌మహల్ రాళ్లు ఎత్తిన కూలీలు ఎవరు..? ప్రభువు ఎక్కిన పల్లకీని మోసిందెవరు..? లాంటి సామాజిక చరిత్రను అధ్యయనం చేయడమే చరిత్ర.

కర్నూలు జిల్లా చరిత్ర

కర్నూలు ప్రాంతం భౌగోళికంగా, నీటి వనరులచే ఖనిజ ప్రాంతాల చేత సమృద్ధిగా ఉండటం వల్ల ఈ ప్రాంతాన్ని అనేకమంది రాజులు పరిపాలించడానికి పోటీపడ్డారు. భౌగోళికంగా తెలంగాణ రాష్ట్రానికి, కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దులు ఉండటం, అనేక నదీనదాలు ఈ ప్రాంతం నుండే కోస్తాకు వెళ్లడం మూలంగా కూడా ఈ ప్రాంతం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.

వేలాది సంవత్సరాలుగా కర్నూలు జిల్లా అనేక ప్రముఖ రాజుల వంశాల వారిచే పరిపాలించబడింది. మౌర్య శాతవాహనులు, పల్లవులు, బాదామి చాళుక్యులు, రాష్ట్ర కూటులు, కళ్యాణి చాళుక్యులు, యాదవులు, కాకతీయులు, విజయనగర రాజులు, బహుమని సుల్తానులు, బీజాపూర్ సుల్తానులు, గోల్కొండ సుల్తాన్‌లు, మొగలులు, అసఫ్ జాహీల పాలనలో కర్నూలు పరిపాలించబడింది. వీరి కాలం నాటి విశేషాలను తెలుసుకోవడానికి అనేక చారిత్ర ఆధారాలు, పురావస్తు ఆధారాలు అందుబాటులో ఉన్నాయి. స్థానిక పరిపాలకులు కదంబలు, తెలుగు చోళులు, వెలనాటి చోళులు, వెలుగోడు దొరలు, అవుకు దొరలు, కందనవోలు దొరలు, కర్నూలు, బనగానపల్లె నవాబులు, పాలెగాల ఆధిపత్యంలో కూడా కర్నూలు ఉండేది.

ప్రాచీన కాలంలో కర్నూలు ప్రాంతాన్ని నంద చక్రవర్తి పరిపాలించినట్లు శ్రీ చౌడేశ్వరి పురాణం ద్వారా తెలుస్తుంది. ఇందుకు నిదర్శనంగా నందవరం, నంద్యాల, మహానంది, నందికొట్కూరు గ్రామాలు ఉన్నట్లు తెలుస్తుంది. మౌర్యులు నంద సామ్రాజ్యాన్ని కూలదోసి మౌర్య సామ్రాజ్య స్థాపన చేశారు. దీంతో ఈ ప్రాంతం తూర్పు ఆధీనంలోకి వచ్చింది. మౌర్యుల కాలంలో జొన్నగిరి సువర్ణ గిరిగా పిలువబడి దక్షిణ ప్రాంతానికి రాజధానిగా ఉన్నట్లు తెలుస్తుంది. అశోకుడు వేయించి శాసనాలు జొన్నగిరి, మండగిరిలో ఉన్నాయి. దీని ద్వారా కర్నూలు ప్రాంతం మౌర్యుల కాలం నాటికే జన సమృద్ధి గల ప్రాంతాలుగా విలసిల్లినట్లు అర్థమవుతుంది. మౌర్యులు అనంతరం ఆంధ్రదేశాన్ని పరిపాలించిన శాతవాహనుల కాలంలో కర్నూలు కూడా ఒక భాగంగా కలదనే చరిత్రకారుల అభిప్రాయం. నందికొట్కూరు ప్రాంతంలో ఉండే శాతనకోట శాతవాహనుల పేరు మీదుగానే వచ్చిందని పేర్కొంటున్నారు. పల్లవులు, బాదామి చాళుక్యులు, రాష్ట్ర కూటులు, కళ్యాణి చాళుక్యులు కర్నూలు ప్రాంతాన్ని పరిపాలించారు. కళ్యాణి చాళుక్యుల రెండవ జగదేక మల్ల క్రీ.శ (1136-55) శాసనాలలో కర్నూలు గురించి ప్రస్తావన ఉంది.

మధ్యయుగంలో యాదవ, కాకతీయ, కొండవీడు రెడ్లు, విజయనగర ప్రభువులు, నంద్యాల ప్రభువులు, అరవీడు ప్రభువులు తదితరులు కర్నూలును పరిపాలించారు. మొగలుల పరిపాలనకు ముందు ఈ ప్రాంతాన్ని గోల్కొండ కుతుబ్ షాహీలు, బీజాపూర్ ఆదిల్ షాహిల పరిపాలనలో కొనసాగింది.

మొగల్ చక్రవర్తి ఔరంగజేబు పరిపాలన కాలంలో ఘాజిదున్ ఖాన్ మొగలుల ప్రతినిధిగా కర్నూలు, నంద్యాల ప్రాంతాలను ఆక్రమించి వాటికి తన కుమారుడు పేరు మీదుగా కర్నూలు నగరానికి ఖామర్ ఖాన్ అని, నంద్యాల ప్రాంతానికి ఘవిపూర్ అని పేరు పెట్టాడు. రాఖా భీమ్ సింగ్‌ను కర్నూలు ప్రతినిధిగా నియమించాడు.

ఆ తర్వాత ఔరంగజేబుల పఠాన్ తెగకు చెందిన దావూద్ ఖాన్ తమ్ముడు ఇబ్రహీం ఖాన్ ఈ ప్రాంతాన్ని పరిపాలించి మతసామరస్యాన్ని పాటించినట్లు తెలుస్తుంది. అసఫ్ జాహీ స్థాపకుడు నిజాం ఉతముల్క్‌కు ఇబ్రహీం ఖాన్ సహాయపడ్డాడు. నిజాం కాలంలో కర్నూలు నవాబులు అలుఫ్‌ఖాన్, హిమ్మత్ బహదూర్ ఖాన్‌లు పరిపాలించారు. అసఫ్‌జాహీ వారసత్వ తగాదాల్లో తలదూర్చిన కర్నూలు నవాబులు, హైదరాబాద్ నిజాంలు నాసర్ జంగ్, ముజఫర్ జంగ్‌లను హత్య చేశారు. దీంతో నిజాం అయిన సలాబత్ సింగ్ కర్నూలుపై దండెత్తి వచ్చి కర్నూలు నవాబులను హతమార్చారు. హిమ్మత్ బహదూర్ ఖాన్ ఇద్దరు కుమారులను హైదరాబాదుకు బందీలుగా తీసుకువెళ్లాడు. కర్నూలు నవాబు పాలన కింద ఉన్న ఎర్రగుంట్ల, రంగాపురం, బేతంచెర్ల ప్రాంతాలను గద్వాల సంస్థానాధిపతికి ఇచ్చాడు. హిమ్మత్ బహదూర్ ఖాన్ తమ్ముడు మున్వర్ ఖాన్ ఆర్కాట్ నుండి వచ్చి. క్రీ.శ 1761లో కర్నూలును ఆక్రమించాడు. కర్నూలు ప్రాంతంపై మహారాష్ట్రలోని మైసూర్ సుల్తాన్‌లు తరచుగా దండెత్తి వచ్చేవారు. హైదర్ అలీ క్రీ.శ 1767లో కర్నూలును, 1768లో కడపను ఆక్రమించాడు. క్రీ.శ 1775-1776లో మరో రెండు సార్లు దండెత్తి వచ్చి కోవెలకుంట్ల, కంభం పాలెగాళ్లను బంధించి అధికారాన్ని సయ్యద్ అలీ రాజాకు అప్పగించాడు. మైసూర్ పులిగా పేరుగాంచిన టిప్పుసుల్తాన్ క్రీ.శ 1786లో ఆదోనిపై దండెత్తి వచ్చి కోటను ధ్వంసం చేశాడు. నాలుగవ మైసూర్ యుద్ధంలో టిప్పు సుల్తాన్ కంపెనీ వారి చేతిలో ఓడిపోయి చనిపోవడంతో మైసూర్‌ను కంపెనీ ఆక్రమించింది. దీంతో రాయలసీమలోని చాలా ప్రాంతాలు కంపెనీ ఆధిపత్యం కిందకు వచ్చాయి. కంపెనీ వారు ఈ ప్రాంతాన్ని బహుమానంగా హైదరాబాద్ నిజాంకు ఇచ్చారు. కానీ లార్డ్ వెల్లస్లీ ప్రవేశపెట్టిన సైన్య సహకార పద్ధతిలో చేరిన నిజాం దత్త మండలాలను అనగా కర్నూలు, కడప, అనంతపురం, బళ్లారి ప్రాంతాలను ఆంగ్లేయులకు ఇచ్చి వేశాడు. దీంతో దత్త మండలాలు ఆంగ్లేయుల ప్రత్యక్ష పాలన క్రిందకి వచ్చాయి. 1799 నుండి 1947 వరకు ఆంగ్లేయుల పాలనలో ఉండిపోయాయి.

1940లో కొండారెడ్డి బురుజు



కర్నూలు నవాబులు

మొగల్ సామ్రాజ్య పరిపాలన కాలంలో కర్నూలు ప్రాంతాన్ని నవాబులు పరిపాలించారు. దావూద్ ఖాన్ అనే పఠాన్ కర్నూలుకు జాగీర్దార్‌లుగా ప్రకటించారు. అతని తర్వాత వరుసగా ఇబ్రహీం ఖాన్, అలుఫ్ ఖాన్, హిమ్మత్ బహదూర్ ఖాన్‌లు కర్నూల్ జాగీరును పరిపాలించారు. హిమ్మత్ బహదూర్ ఖాన్ బీజాపూర్ సుబేదార్ హిమ్మత్ ఖాన్‌తో సంఘర్షణ పడి ఓడిపోయి నష్టపరిహారాన్ని, బకాయిలను చెల్లించాడు.

మరాఠా సైన్యం ఫతేసింగ్ ఆధ్వర్యంలో చాగలమర్రి, సిరివెళ్ల, నంద్యాలపై దాడి చేసి ఆక్రమించి దోచుకున్నారు. హిమ్మత్ బహదూర్ ఖాన్, హైదరాబాద్ నిజాంలు నాసర్ జంగ్, ముజఫర్ జంగ్‌లను చంపడంలో కీలకపాత్ర పోషించి ఇద్దరు నిజాంల మరణానికి కారణమయ్యారు. ఆ తర్వాత హైదరాబాద్ నిజాం అయిన సలబత్ జంగ్ కర్నూలుపై దండెత్తి వచ్చి కర్నూలు నవాబు హిమ్మత్ బహదూర్ ఖాన్‌ను ఓడించి చంపాడు. ఆ తర్వాత తమ్ముడు హిమ్మత్ బహదూర్ ఖాన్ ఇంగ్లీష్ వారికి లక్ష రూపాయలు పేష్కషర్షగా చెల్లించడానికి ఒప్పుకున్నాడు. కర్నూలు నవాబు వరుసగా అలుఫ్ ఖాన్, ముజఫర్ ఖాన్‌లు పరిపాలించారు.

ముజఫర్ ఖాన్‌ను కుట్రదారునిగా భావించి చెరసాలలో పెట్టారు. 8 సంవత్సరాల తర్వాత గులాం రసూల్ ఖాన్ క్రీ.శం 1823లో కర్నూలు నవాబ్‌గా వచ్చాడు. పన్నులను అధిక మొత్తంలో వసూలు చేసి సైనిక వ్యవస్థను పటిష్ట పరచడానికి ప్రయత్నించాడు. ఈ చర్యలను గమనించి ఆంగ్లేయుల ప్రభుత్వం గులాం రసూల్ ఖాన్‌పై దండెత్తి వచ్చారు. ఆంగ్లేయుల అధికారి బ్లెయిన్, కల్నల్ స్టీల్ మిలిటరీ సెక్రటరీ సైన్యాన్ని తీసుకొని కర్నూలు నవాబు గులాంపై దాడి చేశారు. గులాం రసూల్ ఖాన్ వీరోచిత పోరాటం చేసిన ఫలితం లేకపోయింది. ఓడిపోయి తిరుచునాపల్లి జైలులో ఉన్నాడు. అక్కడ అతనిని కుట్ర చేసి చంపించారు. కర్నూలు జాగీరును ఆక్రమించి ఆంగ్ల కమిషనర్ ఆధ్వర్యంలో ఉంచారు. కమిషనర్ కర్నూలు జాగీరును క్రీ.శ 1839-1858 వరకు పరిపాలన చేశారు. క్రీ.శ 1858 నుండి కర్నూలు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేశారు.



కర్నూలు ఓల్డ్ సిటీలోని గోల్ గుమ్మజ్

భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న కర్నూలు జిల్లా వాసులు

1. అక్బర్ అలీ (టైలర్) - నేమకల్ గ్రామం. ఆలూరు తాలూకా.
2. అమరావతమ్మ, కర్నూలు సర్దార్ నాగప్ప గారి భార్య.
- నెల్లూరు జైలులో కఠిన కారాగారా శిక్ష అనుభవించారు
3. అంకిరెడ్డి - కోవెలకుంట్ల (స్వాతంత్ర్యం తర్వాత జనతా పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచారు.)
4. ఎస్ఎంకె బియబాని - కర్నూల్ వాసి. (జెండా సత్యాగ్రహంలో పాల్గొన్నారు.)
5. జంగం చిన్న తిప్పయ్య - చెరుకుచర్ల గ్రామం. నందికొట్కూరు తాలూకా. (రైతులు భూమిశిస్తూ చెల్లించరాదని ఉద్యమం నడిపారు)
6. ఎలుకూరు ఎల్లయ్య - నంద్యాల వాసి
7. గోవింద శెట్టి - ఆదోని
8. గద్దెల ఉబ్బోజి రావు (టైలర్) - కర్నూలు వాసి
9. కేశవరెడ్డి - ఆదోని వాసి
10. అవధం నరసింహ శాస్త్రి - అవుకు
11. లక్ష్మీ దేవమ్మ - నంద్యాల
12. పాలకుర్తి లక్ష్మిరెడ్డి - ఉల్చాల
13. సర్దార్ నాగప్ప - కర్నూల్ వాసి
- 1942-1950 మధ్య రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా పని చేశారు
14. జి.రామలింగారెడ్డి - నందికొట్కూరు వాసి
15.హాల్వి సత్యనారాయణ - కౌతాళం
16. శేషాచార్యులు - కర్నూలు
17. షంషీర్ బేగ్- కర్నూల్ (1966-1972 మధ్య ఎంఎల్‌సిగా చేశారు)
18. సుబ్బారత్నమ్మ - నంద్యాల వాసి
19. సుల్తాన్ మొహిద్దీన్ - పాండవగల్లు, ఆదోని వాసి.
20. యాలూరు స్వామి రెడ్డి - బీరవోలు గ్రామ వాసి.
21. తవురానాథ్ - కర్నూల్ వాసి
22. టిజిఎల్ తిమ్మయ్య - తుంబలం ఆదోనివాసి
- 1955లో కోస్గిలో ఎమ్మెల్యే
23. దోర్నాల వెంకట రత్నయ్య - పత్తికొండ వాసి
24. గుర్రం వెంకటరెడ్డి - వెలుగోడు వాసి
- రాయలసీమ భవితం గ్రంథకర్త, కర్నూలు జిల్లా స్వాతంత్ర్య వీరుల అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు
25. బివి సుబ్బారెడ్డి - కోవెలకుంట్ల
- సోవియట్ రష్యాను సందర్శించారు. పివి నరసింహారావు మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు.
26. వెంకట సుబ్బారెడ్డి అలియాస్ గా.మా.గో - భీమునిపాడు కోవెలకుంట్ల వాసి.
- కుల నిర్మూలన కొరకు పోరాటం చేశారు
27. నివర్తి వెంకటసుబ్బయ్య - పత్తికొండ వాసి
28. నేరెళ్ల యదార్థుడు - చిట్యాల చెరువు, ఆళ్లగడ్డ.
- ఆజాద్ హింద్ ఫౌజ్‌లో చేరి అరెస్ట్ అయ్యి 08-03-1946 వరకు జైలులో గడిపాడు

పై వారే కాక వందలాదిమంది స్వాతంత్ర్య సమర వీరులు తమ ధన ప్రాణాలను లెక్క చేయక సమరోత్సవాల్లో స్వాతంత్ర సముపార్జన కోసం కృషి చేశారు.

జిల్లా వెనుకబాటుకు కారణాలు .. పాలకుల వైఖరి...



జగన్నాథగట్టుపై నుంచి కర్నూలు ఏరియల్ వ్యూ



- డి.గౌస్‌దేశాయి, సిపిఎం జిల్లా కార్యదర్శి.

గత 75 సంవత్సరాలుగా దేశాన్ని, రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలకులకు కర్నూలు జిల్లా అభివృద్ధి పట్టడంలేదు. 2022లో జిల్లాల పునర్విభజన తరువాత కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లా అని అనేక ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఉమ్మడి జిల్లాగా ఉన్నపుడు కూడా జిల్లాలో పశ్చిమ ప్రాంతం వలసలకు నిలయమైంది. ప్రతి సంవత్సరం 3 నుండి 4 లక్షల మంది గ్రామీణ ప్రాంతాల ప్రజలు వలసలు వెళ్తున్నారు. ఈ జిల్లా నుండి అతిరథ మహారథులు రాజకీయంగా అత్యున్నతమైన ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు, రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా ఇలా ఎనెన్నో పదవులు అలంకరించారు. కర్నూలు జిల్లా అభివృద్ధికి వారు చేసింది శూన్యం. రాష్ట్ర విడిపోయినపుడు వెనుకబడిన ప్రాంతాలకు బుందేల్ తరహా ప్యాకేజిని ఇస్తామన్న పాలకుల వాగ్దానాలు నీటి బుడగలా మారాయి. రాయలసీమ డిక్లరేషన్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కేంద్రంలో అధికారాన్ని చెలాయిస్తున్న బిజెపి వెనుకబడిన ప్రాంతాలకు ఒక్కపైసా కూడా ఇవ్వలేదు. సంవత్సరానికి ముష్టి రూ. 50 కోట్లు ఇస్తామన్నవి కూడా ఇవ్వలేదు. 2014 ఎన్నికల ముందు బిజెపి, టిడిపి కలిసి ఎన్నికల సందర్భంగా మాకు అధికారాన్ని అప్పజెప్పండి రాష్ట్రానికి 10 సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర బుందేల్ తరహా ప్యాకేజీ ఇస్తామన్నారు. ఇచ్చేది మేమే, తెచ్చేది మేమే అన్నారు. అపుడు ప్రధాని మోడి చెంబులో నీళ్ళు, గుప్పెడు మట్టి మన మొకానా పారేశాడు. అపుడు టిడిపి ప్రభుత్వం మౌనం వహించడం తప్ప చేసింది ఏమిలేదు. 2019లో ఎన్నికల్లో 25 పార్లమెంటు స్థానాలు ఇవ్వండి రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజి తెస్తానన్న వైసిపికి ప్రజలు 23 ఎంపీ స్థానాలు ఇచ్చిన తరువాత మోడికి సాస్టాంగ దండాలు తప్ప జగన్ మోహన్‌రెడ్డి చేసింది శూన్యం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు రప్పించడం కోసం గతంలో టిడిపి, ఇపుడు వైసిపి ప్రభుత్వాలు ఏ మాత్రం ప్రయత్నం చేయలేదు.

2022లో జిల్లాలు పునర్విభజన తరువాత చూస్తే వ్యవసాయానికి ఉపయోగ పడే సాగునీటి ప్రాజెక్టు ఒక్కటీ లేదు. వర్షం వస్తే పంట సాగు లేకుంటే లేదు. జిల్లాలో వేదవతి, తుంగభద్ర నదులు ఉన్నాయి. వాటి ద్వారా ప్రతి సంవత్సరం వందలాది టిఎంసిల నీళ్ళు వృధాగా సముద్రం పాలవుతున్నాయి. ఈ ప్రాంతంలో వేదవతి నది నీళ్ళను లిఫ్ట్‌ద్వారా హాలహర్వి, మొలగవెల్లి గ్రామాల వద్ద రెండు చోట్ల రిజర్వాయర్లు నిర్మిస్తే 80 వేల ఎకరాలకు సాగు నీరు, 196 గ్రామాలకు తాగునీరు అందించవచ్చు. అదేవిధంగా ఆర్డీఎస్ కుడికాల్వ నిర్మాణం జరిగితే వరద జలాల ద్వారా కోసిగి నుండి కర్నూలు వరకు 160 కి.మీ అనేక చెరువులను నింపితే లక్ష ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. మేళిగనూరు వద్ద తుంగభద్ర నదికి వరద కాల్వ తవ్వడం ద్వారా తక్కువ ఖర్చుతో కౌతాళం, ఆదోని మండలాలకు సాగు, తాగు నీరు ఉపయోగపడుతుంది.

2024 ఎన్నికల్లో తెలుగుదేశంపై ఆధార పడి ఉన్నప్పటికీ ప్రత్యేక హోదా సాహసించడం లేదు. గతంలో వైసిపి గానీ ఇప్పుడు టిడిపి గానీ వారి స్వప్రయోజనాల కోసం కేంద్రానికి మద్దతు ఇస్తున్నాయి తప్ప వెనకబడిన ప్రాంతాలకు వైఫల్యం చెందుతున్నారు.

కర్నూలు ప్రజల చిరకాల కోరిక గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం. 20 టిఎంసిల నీటిని వినియోగించుకుని కర్నూలు, కడప జిల్లాలో 2.65 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వచ్చు. జిల్లా గుండా ప్రవహిస్తున్న నీటిని వడిసి పట్టుకొని పై ప్రాజెక్టుల నిర్మాణం జరిగితే నిత్యం వలసలకు, కరువుకు నిలయంగా ఉన్న జిల్లా సశ్యశామలం అవ్వడానికి అవకాశాలు ఉన్నాయి. అనేక పోరాటలు, ప్రజల వత్తిడితో గత టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు కొన్ని నిధులు కేటాయించినా వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత వాటిని విడుదల చేయక పోవడంతో అవి అలాగే ప్రారంభంలోనే ఆగిపోయాయి. రాష్ట్రాన్ని పాలించిన పాలకులు గత 40 సంవత్సరాల నుండి కర్నూలు జిల్లాకు నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నారు. ఎన్నికల సందర్భంగా పాలక పార్టీలు వీటిని వాగ్దాల కోసం వినియోగించుకుంటున్నారు. 'హంద్రీనీవా నుండి 106 చెరువులకు నీరు నింపి 80 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం. ప్రాధాన్యత జాబితాలో హంద్రీనీవాను పెట్టాం' అని వైసిపి ప్రకటన చేసింది. మిగిలిపోయిన పనులు పూర్తి చేయడానికి రూ. 161 కోట్లు కావాలని ఇంజినీర్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. నేటికీ ఆ నిధులు మంజూరు కాలేదు. పై ప్రాజక్టుల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం కనీసం రూ. 8 వేల కోట్లు కేటాయించి చిత్తశుద్ధితో నిత్యం పర్యవేక్షణ చేస్తే జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తవ్వడానికి అవకాశం ఉంటుంది.

పారిశ్రామిక రంగంలో చూసుకున్నా ఒక్క భారీ పరిశ్రమ లేదు. ఆదోని పట్టణంలో జిన్నింగ్, ప్రెస్సింగ్, అయిల్ లాంటి చిన్న చిన్న పరిశ్రమలు ఉన్నా అవి కూడా మూతపడ్డాయి. రెండవ బొంబాయిగా పేరు తెచ్చుకున్న ఆదోని పట్టణం పరిశ్రమల మూతతో వెలవెలబోతోంది.

కర్నూలు జిల్లా కేంద్రంలో ఉన్న రాయలసీమ పేపర్‌మిల్లు, బిర్లా కంపెనీ, కార్బైడ్ పరిశ్రమలు కూడా ప్రభుత్వాల అజమాయిషీ లేక, యాజమాన్యాల ఇష్టారాజ్యంతో నష్టాల పేరుతో అవి కూడా మూతపడ్డాయి. వాటిలో పని చేస్తున్న వేలాది మంది కార్మికులు వీధిపాలయ్యారు. ఆల్కాలీస్ లాంటి పరిశ్రమ ఉన్నా దానిలో స్థానికుల కంటే స్థానికేతరులే ఎక్కువ మంది కార్మికులు ఉన్నారు. అక్కడ కార్మిక చట్టాలు ఏవీ అమలు కావు. ఓర్వకల్లు మండలంలో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేసి అనేక పరిశ్రమలు నిర్మిస్తామన్న పాలకులు రాష్ట్ర విభజన అయ్యి 10 సంవత్సరాలు అవుతున్నా నేటికి ఒక్క పరిశ్రమ నిర్మించలేదు. కనీసం అటువైపు ఆలోచన కూడా లేదు. పంచలింగాల వద్ద నిర్మిస్తున్న రైల్వేవ్యాగిన్ వర్క్‌షాప్ పనులు నత్త నడకన సాగుతున్నాయి. ఈ ప్రాంతంలో ఉన్నత చదువులు చదివిన యువతీ యువకులు ఇక్కడ ఉద్యోగాలు లేక ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సిన దౌర్భాగ్య పరిస్థితి వచ్చింది. సహజ వనరులు ఎన్ని ఉన్నా పాలకుల నిర్లక్ష్యం వల్ల జిల్లా పారిశ్రామిక రంగంలో అట్టడుగునే వుంది. జిల్లాలో జిన్ని, ప్రెస్సింగ్, సిమెంట్, స్టీల్, ఐటి, ఫార్మా, బంగారపు గనుల పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలో భాగంగా జిల్లాలో పరిశ్రమల నిర్మాణానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి.

మూడు రాష్ట్రాలకు తలమానికంగా ఉన్న కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిని ఎయిమ్స్ లాగా అభివృద్ధి చేస్తామన్న పాలకులు దాని కోసం నిధులు మంజూరు చేయలేదు. క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం నిధులు లేక నత్తనడకన నడుస్తుంది. మందుల కొరత, సిబ్బంది కొరత, నిధుల కొరత వెంటాడుతుంది. అలాగే జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య వ్యవస్థ అధ్వానంగా ఉంది. మండలాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 50 పడకల ఆసుపత్రులుగా అభివృద్ధి చేసి డాక్టర్లు, సిబ్బంది, మందుల కొరతను నివారిస్తే గ్రామీణ ప్రాంతాలో వైద్య సౌకర్యాలు మెగురుపడే అవకాశం ఉంది.

జిల్లాలో ఉన్నత చదువులు చదవడానికి పేరుకే రాయలసీమ యూనివర్శిటీ ఉంది. అందులో ఫ్యాకల్టీలు లేరు. నిధులు లేవు. కోర్సులు లేవు. ఉర్దూ యూనియవర్శిటీ పరిస్థితీ అలాగే ఉంది. సొంత భవనం లేదు. అనాథలా వదిలేశారు. ఇక్కడి కంటే వెనక ఏర్పాటు చేసిన అన్నమయ్య యూనివర్శిటీ బాగా అభివృద్ధి చెందింది. క్లస్టర్ యూనివర్శిటీ అని పేరు మాత్రమే పెట్టారు. దాని గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు డిగ్రీ చేయాలంటే పట్టణ ప్రాంతాలకు వెళ్ళాల్సిన పరిస్థితి వస్తుంది. జిల్లాలో విద్యాభివృద్ధి గురించి అధికారులకు గానీ, ప్రజా ప్రతినిధులకు గానీ ఏ మాత్రం పట్టలేదు.

జిల్లాలో రోడ్డు, రవాణ వ్యవస్థ అధ్వాన్నంగా ఉంది. ఎక్కడ చూసినా గతుకులు పడిన రోడ్లే జిల్లాలో దర్శన మిస్తున్నాయి. రైల్వే సౌకర్యాలు కూడా మెరుగుబడడం లేదు. కొత్తలైన్లు, కొత్త రైళ్ల ఊసేలేదు. జిల్లా నుండి రాజధానికి రెగ్యులర్ రైళ్లు వేయాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం మంత్రాలయం నుండి శ్రీశైలం కొత్త రైల్వే లైన్‌కు, కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైల్వేలైన్‌కు నిధులు విడుదల చేయాలి.

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చే వరకు సరుకులను నిల్వ ఉంచుకోవడానికి మండలానికి ఒక శీతల గిడ్డంగిని నిర్మిస్తే అన్నం పెట్టే అన్నదాతకు ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే జిల్లాలో టమాటా పండించే రైతులకు ఉపయోగకరంగా జ్యూస్ పరిశ్రమను నిర్మించాలని ఈ ప్రాంత రైతులు అనే సంవత్సరాల నుండి డిమాండ్ చేస్తున్నారు. పాలక పార్టీలు వాగ్దానాలు కూడా చేస్తున్నాయి. రైతులను నమ్మించడానికి నివేదికలు కూడా తయారు చేస్తున్నాయి. ఆ తరువాత వాటి గురించి పట్టించుకునే పరిస్థితి లేదు.

కర్నూలు జిల్లా అభివృద్ధి పట్ల పాలక పార్టీలు అనుసరిస్తున్న పద్ధతి మారాలి. జిల్లా ఓట్లతో పదవులు అనుభవిస్తున్న ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా కళ్ళు తెరవాలి. కేంద్ర, రాష్ట్ర పభుత్వాలు ఈ జిల్లా అభివృద్ధికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి. వాటి కోసం నిధులను కేటాయించాలి. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, విద్య, వైద్య, రవాణ సౌకర్యాలకు కనీసం రూ. 10 వేల కోట్లు కేటాయించాలి. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయాలి. ప్రత్యేక ప్యాకేజీ విడుదల చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తే ఆ నిధులు రాబట్టడం కోసం ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఐక్యమై పోరాటాలు చేయాలి.



పూర్తిగా దెబ్బతిన్న రహదారి

ప్రజాశక్తి ప్రజల పక్షం

- డిసిసి అధ్యక్షుడు కె.బాబు రావు



ప్రజాశక్తి ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా పెట్టుకొని వార్తా రచన చేస్తుంది. ప్రజా సమస్యలపై నిలువెత్తు గొంతుకగా నిలిచిన ఏకైక పత్రిక ప్రజాశక్తి. ప్రజాశక్తి 44వ వసంతంలోకి అడుగుపెట్టడం ఎంతో అభినందనీయం. నాలుగు దశాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన ఈ పత్రిక రాబోయే రోజుల్లో ప్రజల తరపున నిలబడి మరింత పదునైన వార్తా రచన చేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాం.

వాస్తవాల పత్రిక ప్రజాశక్తి



- వీరాంజనేయులు, నూజివీడు సీడ్స్ రాయలసీమ రీజినల్ ఇంచార్జ్

నేటి సమాజంలో రైతులు, కార్మిక, కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు వాస్తవాలను అందిస్తూ నేటి తరంలో ముందుకు సాగుతున్న ప్రజల పత్రిక ప్రజాశక్తి. ప్రజాశక్తి దినపత్రికి మరింత అభివృద్ధి చెందాలి. ఇలాంటి వార్షికోత్సవాలను మరెన్నో నిర్వహించుకోవాలని కోరుతున్నాను. అలాగే ప్రజాశక్తి యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

మార్గదర్శిగా ప్రజాశక్తి దినపత్రిక



- జెడ్పి సిఇఓ నాసర రెడ్డి

సమకాలిక సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రజాశక్తి దినపత్రిక యథాతథంగా పాఠకుల దృష్టికి తీసుకొస్తూ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తోంది. అలాగే సమాజంలో ప్రభుత్వ, అధికారుల వైఫల్యాలు, సమస్యలను ఎత్తిచూపి సుపరిపాలనకు మార్గదర్శకం నిర్దేశిస్తోంది. ప్రజాశక్తి దినపత్రిక దిన దినాభివృద్ధి చెందాలని, టార్చ్ బేరర్‌గా పని చేయాలని ఆశిస్తూ 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా.

ప్రజాశక్తి మరింత అభివృద్ధి సాధించాలి



- నారాయణ మూర్తి, మార్కెటింగ్ ఎడిఎం

ప్రజాశక్తి దినపత్రిక ప్రతిరోజు జరుగుతున్న వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి అందరి మన్ననలను చూరగొంటోంది. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది. ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివృద్ధి సాధించాలని కోరుతున్నాను. అలాగే ప్రజాశక్తి యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

సమాజంలో మీడియా పాత్ర కీలకం



- టిడిపి ఎమ్మెల్సీ బిటి నాయుడు

సమాజంలో మీడియా పాత్ర ఎంతో కీలకమైంది. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా నిలుస్తుంది. ప్రజాశక్తి దినపత్రిక ప్రత్యేకంగా ప్రజా సమస్యలను వెలికి తీయడంలో తనదైన పాత్ర పోషిస్తోంది. ప్రజల పక్షంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాం.

గ్రామాన్ని నందనవనం చేస్తా

- బి.తాండ్రపాడు సర్పంచి ఎ.జయన్న



ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి నందనవనంగా తీర్చిదిద్దుతానని కర్నూలు మండలం బి.తాండ్రపాడు సర్పంచి ఆకెపోగు జయన్న అన్నారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆయను ప్రజాశక్తి పలకరించింది. ఈ సందర్భంగా ప్రజాశక్తికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రజాశక్తితో ముచ్చటించారు. గ్రామంలో మంగళగిరి కాలనీలో గత అనేక ఏళ్లుగా కాలనీవాసులు ఇంటి నుంచి కాలు అడుగు పెట్టడానికి ఇబ్బందిగా ఉండేది అన్నారు. సుమారు రూ. 20 లక్షలు ఖర్చు చేసి రెండు కిలోమీటర్ల పొడవున గ్రావెల్ రోడ్లు వేశామన్నారు. పోలీస్ కాలనీ నుండి మంగళగిరికి రూ.11 లక్షలతో నూతన పైపులైను వేశామన్నారు. మంగళగిరి కాలనీ నుంచి శిఖామణి కాలనీ కి కొత్త పైపులైన్ వేశామన్నారు. 20 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఆర్‌టిఒ ఆఫీస్ కాలనీ తాగునీటి సమస్యను రూ.10 లక్షలు ఖర్చు చేసి రెండు బోర్లు నూతన పైపులైన్లు వేయించా మన్నారు. ఇదే కాలనీలో జంగిల్ తొలగించి గ్రావెల్ రోడ్లు వేశా మన్నారు. పదేళ్లుగా పరిష్కృతంగా ఉన్న శిఖమణి కాలనీ నుంచి బిసి కాలనీ మర్రిచెట్టు వరకు డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తూ కొత్త డ్రైనేజీలు నిర్మించి ప్రధాన డ్రైనేజీకి అనుసంధానించామన్నారు. రూ. ఏడు లక్షలు ఖర్చు చేసి 20 ఏళ్ల నాటి పాత పైపులైన్లను తొలగించి కొత్త పైపులైన్లను వేశామన్నారు. భవిష్యత్తులో రహదారుల సమస్య లేకుండా ఉండేందుకు నాలుగువేల మీటర్ల పొడవునా రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేశామన్నారు. తాగునీరు, రోడ్లు డ్రైనేజీ కొరతరహిత గ్రామంగా తీర్చిదిద్దాలనేది లక్ష్యమని పేర్కొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పాటుపడతా

- ఈ తాండ్రపాడు సర్పంచి బాలపీర

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పాటుపడతానని ఈ తాండ్రపాడు సర్పంచి సిపిఎం నాయకులు బాలపీరా అన్నారు. ప్రజా ప్రయోజనమే ప్రాధాన్యతగా గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామంలో బిసి స్మశానం వెళ్లేందుకు రోడ్డు లేక ప్రజలు గతంలో తీవ్రంగా అవస్థలు పడేవారని అన్నారు. రూ.20 లక్షల ఖర్చు చేసి సిసి రోడ్డును వేయించామన్నారు. రూ.40 లక్షల ఖర్చు చేసి ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీని నిర్మించామన్నారు. గ్రామంలో శాంతిభద్రతల దృష్ట్యా దాతల సహకారంతో సిసి కెమెరాలను ఏర్పాటు చేయించామన్నారు. అదేవిధంగా విద్యార్థులను నిరుద్యోగులకు ఉపయోగ పడేలా గ్రంథా లయాన్ని కూడా నిర్మిం చామన్నారు. లక్ష్మీనగర్‌లో సులభ్ కాంప్లెక్స్



ద్వారా మరుగుదొడ్లు నిర్మించా మన్నారు. తాండ్రమ్మ బిల్డింగ్స్‌లో మరో మరుగుదొడ్ల సమూహాన్ని నిర్మించడానికి కృషి చేస్తున్నామని ఇప్పటికే పనులను ప్రారంభించామని త్వరలో పూర్తి చేస్తామన్నారు. ప్రజల సహకారంతో ఇంటింటికి కులాయి సౌకర్యం కల్పించేలా గ్రామపంచాయతీ ద్వారా తీర్మానించామన్నారు. త్వరలోనే పనులను ప్రారంభిస్తామన్నారు. షాదిఖానా నిర్మించడానికి వక్ఫ్‌బోర్డుకు ప్రపోజల్స్ పంపామన్నారు. గ్రామంలో మరో 300 మీటర్ల పొడవునా సిసిరోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలను పంచాయతీరాజ్ శాఖకు సమర్పించామన్నారు.

ప్రజల పక్షం ప్రజాశక్తి

- పి.వాసు బాబు, ప్రిన్సిపల్, గాయత్రీ కళాశాల, కర్నూలు.

ప్రజల గొంతుక ప్రజాశక్తి దినపత్రిక. ప్రజాశక్తి 44వ వసంతంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో హృదయపూర్వక శుభాకాంక్షలు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతూ సాగుతున్న ప్రజాశక్తి దినపత్రిక కాబోయే రోజుల్లో మరింత కీలక పాత్ర పోషించాలని కోరుకుంటున్నాను.



వాస్తవాల ప్రతిబింబం ప్రజాశక్తి

- వెటర్నరీ అసిస్టెంట్ టి.రామచంద్రారెడ్డి



వాస్తవాలకు ప్రతిబింబంగా ప్రజాశక్తి నిలుస్తుందని కర్నూలు మండలం, నిర్జూరు పశు వైద్య సహాయకులు డాక్టర్ టి.రామచంద్రరెడ్డి అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులకు బెదరకుండా వాస్తవాలను నిక్కచ్చిగా రాసే పత్రిక ప్రజాశక్తి. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ప్రజా స్వామ్యానికి బావుటా అవుతోంది. ప్రజాశక్తి మరింత ఉన్నతంగా దినదినాభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నాను.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

ప్రజలకు, రైతులకు, మహిళలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...



పి.నిర్మల,
శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్.

ప్రజల కోసమే ప్రజాశక్తి దినపత్రిక

- కె.జీవరత్నం, ప్రిన్సిపల్, సర్వోదయ ఐటిఐ కళాశాల, కర్నూలు-2.



ప్రజాశక్తి దినపత్రిక 44వ వసంతంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉంది. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై బలమైన వాణిని వినిపించడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహిస్తుంది. వాస్తవాలను ప్రజలకు తెలియపరచడంలో ప్రజాశక్తి పాత్ర అభినందనీయం. రానున్న రోజుల్లో ప్రజాశక్తి మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని ఆశిస్తూ ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

ప్రజలకు, పి.ఎన్.యం కళాకారులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...



ఇ. రాజు
ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి.

ఆర్‌టిసి ఏర్పాటు - చరిత్ర



ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఆరవ నిజాంకు ముగ్గురు కోడళ్లు. మూడవ కోడలు టర్కీ రాజకుమారి జహీరా బేగం పెళ్లి సందర్భంగా వారి మామ మనోవర్తి (మహర్) రూపంలో 9 కోట్ల రూపాయలు విలువ చేసే బంగారు ఆభరణాలు, వజ్రాలు ఇచ్చారు. వాటిపై ఆమెకు సర్వహక్కులు ఉంటాయి. ఎవరికైనా ఇచ్చుకోవచ్చు. ఆమె పల్లకిలో పోతున్న సందర్భంలో నాంపల్లి స్టేషన్ వద్ద రైలుదిగి ప్రజలు నడిచి వెళుతుండడం చూసి ఆగారు. ఆమె పల్లకిని ఆపి ఎక్కడి నుండి వస్తున్నారని అడిగారు. ఔరంగాబాద్, నాందేడ్, వరంగల్ నుండి వస్తున్నామని చెప్పారు. మరికొందరు పిల్లలు, పెద్దలు, వికలాంగులు సామాన్లు మోసుకుంటూ నడుచుకుంటూ వస్తున్నామని కన్నీరు పెడుతూ చెప్పారు.

మానవులంతా ఒక్కటే అయినప్పుడు వారు నడిచి వెళ్లడం ఏమిటి..? నేను పల్లకిలో పోవడం ఎంతవరకు సమంజసమని భావించారు. మనోవర్తి కింద ఇచ్చిన 9 కోట్ల రూపాయలను తన మామ మీర్ మహబూబ్ అలీఖాన్ అనుమతితో 9 బస్సు డిపోలను ఏర్పాటు చేసి 50 బస్సులను కొని హైదరాబాద్, నాందేడ్, నార్పల్లి, వరంగల్, గుల్బర్గా, వనపర్తి, రాయచూర్ తదితర ప్రాంతాలకు బస్సులు నడిపారు. మొట్టమొదట నిజాం స్టేట్ రైల్వే ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్ తర్వాత ఎన్ఎస్‌టిడిగా మార్చి రైల్వే నుండి వేరు చేశారు.

మొదటి తరం బస్సు అల్బియాన్ కంపెనీ గ్లాస్ గో యునైటెడ్ కంపెనీ లండన్ నుండి, ఫుల్‌బిల్డ్ బస్సును బొంబాయి నుండి సముద్రమార్గంలో బోటు ద్వారా తీసుకువచ్చారు.

బస్సును 18-4-1932లో రిజిస్ట్రేషన్ చేశారు. బస్సులో మొత్తం 17 మంది ప్రయాణికులు, ఒక డ్రైవరు, ఒక కండక్టర్ మొత్తం 19 మంది ప్రయాణం చేసేలా ఉండేది. అప్పుడు బస్సు సెల్ఫ్ సిస్టం లేకుండా ర్యాంకింగ్ విధానం ద్వారా స్టార్ట్ చేసేవారు. ప్రధానంగా మూడు డిపోలు కాజీపేట, కాచిగూడ, మార్కెట్‌పల్లిలకు బస్సులు నడిచేవి.

17-7-1932 తేదీన గుల్జార్ హౌస్, రాణిగంజ్ వరకు నిజాంస్టేట్ రైల్వే ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్ నుండి అక్బర్ హైదర్ అనే నిజాం పర్మిషన్‌తో ఆర్‌టిసిగా మార్చి 3.71 లక్షల రూపాయలతో ప్రారంభించారు. జహీరా బేగం పేరుకు గుర్తుగా z అనే అక్షరంతో బస్సు నంబర్ ఉండేది. ప్రథమంగా బొగ్గు ద్వారా స్టీమ్ చేసి బస్సులు నడిపేవారు. ఆ బస్సు ఒక గంటకు 10 కిలోమీటర్లు మాత్రమే నడిచేది.

ఎపిఎస్‌ఆర్‌టిసి కర్నూలు జిల్లాలో...

కర్నూలు జిల్లాలో ఏపిఎస్‌ఆర్‌టిసి 1961లో మొదట మూడు రూట్లలో గద్వాల, అలంపూర్, రాయచూరుకు 8 బస్సులతో ప్రారంభించారు. కర్నూలు బస్టాండు కాంప్లెక్స్‌కు 1978 మే 6న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, ఏపి రవాణాశాఖ మంత్రి ఎ.వెంగళ్రెడ్డి, ఏపిఎస్‌ఆర్టీసీ అధ్యక్షులు పి. నరసింగరావులు శంకుస్థాపన చేశారు. కర్నూల్ బస్‌స్టేషన్ సముదాయమునకు 1985 అక్టోబర్ 17న రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, రవాణా, రహదారులు, భవనాల శాఖ మంత్రి కె.జానారెడ్డి, భారీ, మధ్య తరహా నీటిపారుదల శాఖ మంత్రి కెఈ.కృష్ణమూర్తి, చక్కెర పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్, ఏపిఎస్ఆర్టీసీ అధ్యక్షులు ఆరేటి. కోటయ్యల సమక్షంలో ప్రారంభించారు.

2022 ఏప్రిల్ 14వ తేదీ నుండి ప్రభుత్వంలో విలీనమై ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌ఫోర్ట్ డిపార్ట్‌మెంట్‌గా రూపాంతరం చెందింది. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో 5 డిపోలు, 16 బస్ స్టేషన్లు, 12 బస్ షెల్టర్లు ఉన్నాయి. కర్నూలు డిపో నుండి 146 రోడ్లలో ప్రతిరోజు 410 బస్సులతో రోజు సగటున 1.60 లక్షల కిలోమీటర్లు తిరుగుతూ 82,000 మంది ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుస్తున్నారు. కర్నూలు జిల్లా పరిధిలోని అన్ని డిపోలలో వివిధ స్థాయిలలో మొత్తం 1,747 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. జిల్లాలో విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు 8,578, రాయితీ బస్సు పాసులు 26,611 వరకు ఇవ్వడమే కాకుండా వారి కోసం జిల్లాలో 25 ప్రత్యేక విద్యార్థి బస్సులు నడుపుతున్నారు.

ప్రయాణికులకు సౌకర్యాలు

అన్ని బస్ స్టేషన్లలో ప్రయాణికులకు పలు సౌకర్యాలు కల్పించారు. క్యాంటీన్‌లో తాగునీరు, విచారణ కేంద్రాలు, రిజర్వేషన్, పబ్లిక్ అనౌన్స్మెంట్లు, టాయిలెట్స్, వసతి తదితర సౌకర్యాలు, ఎంఆర్‌పి రేట్లకే వస్తు విక్రయం. అన్ని బస్ స్టేషన్లలో బస్సులలో ముఖ్య కూడళ్లలో టైమింగ్ బోర్డులు ఏర్పాటు చేశారు. పండగలు, సెలవు దినాల్లో రద్దీకి తగ్గట్టు అదనపు బస్సులు ఏర్పాటు చేస్తున్నారు. ఏపీఎస్ఆర్టీసీ లైవ్ ట్రాకింగ్ ఆఫ్ ద్వారా బస్సు కదలికలను ప్రయాణికులు ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా వెహికల్ ట్రాకింగ్ విధానం ప్రధాన మార్గాల్లో అమలు చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం దేవదాయ శాఖ సమన్వయంతో శీఘ్ర, అతి శీఘ్ర, శ్రీశైలం టూర్ ప్యాకేజీ, తిరుమలకు కూడా ప్రత్యేక ప్యాకేజీ అమల్లోకి తీసుకువచ్చారు. స్థానిక ఆర్‌టిసి శిక్షణ కళాశాలలో హెవీ డ్రైవింగ్‌పై శిక్షణ ఇచ్చి లైసెన్సు కూడా ఇప్పిస్తున్నారు. ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా ఆర్టీసీ డ్రైవర్లకు ప్రతి మంగళవారం ఆర్‌టిసి జోనల్ శిక్షణ కళాశాలలో సేఫ్టీ డ్రైవింగ్ శిక్షకులచే శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా 35 ప్రత్యేక బస్సులను సాధారణ చార్జీలతో హైదరాబాదు, బెంగళూరు, విజయవాడ తదితర ప్రాంతాలకు నడుపుతున్నారు.

ప్రయాణికులకు రాయితీ, స్నేహపూర్వక సౌకర్యాలు

నిర్దేశించిన మార్గంలో 20 రోజులు ప్రయాణ చార్జీతో నెల మొత్తం ప్రయాణించే సౌకర్యం మంత్లీ సీజన్ టికెట్ ద్వారా ఆర్‌టిసి కల్పిస్తోంది. ఈ మంత్లీ సీజన్ టిక్కెట్ పథకం పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, అల్ట్రా డీలక్స్ బస్సులలో ప్రవేశపెట్టారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వెళ్లే భక్తుల కోసం ముందస్తు బస్సు టికెట్ రిజర్వేషన్‌తో పాటు తిరుమల శీఘ్ర దర్శనం టికెట్లను కూడా కేవలం 320 రూపాయలతో పొందవచ్చు. ప్రతి పౌర్ణమికి అరుణాచల క్షేత్రానికి ప్రత్యేక బస్సును రిజర్వేషన్ సౌకర్యంతో నడుపుతున్నారు. ఆదోని బిహెచ్ఈఎల్, మంత్రాలయం, బెంగళూరు మార్గాలలో స్టార్ లైనర్ నాన్ ఎసి స్లీపర్ గత నవంబర్ నుండి నడుపుతున్నారు. ఆర్‌టిసి కార్గో సర్వీస్ ద్వారా పార్సిల్స్, బల్క్ బుకింగ్ రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా 24 గంటల్లో చేరవేసే సదుపాయం కల్పించారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం పట్టణ పరిధిలో సిటీ బస్సుల ఏర్పాటుకు కేంద్ర కార్యాలయానికి ప్రతిపాదనలు పంపారు.

ఆన్‌లైన్ ప్యాసింజర్ సౌకర్యం :

అన్ని బస్ స్టేషన్లలో ఆన్‌లైన్ ద్వారా, 80 మంది అధికృత బుకింగ్ ఏజెంట్ల ద్వారా రిజర్వేషన్ పొందే సౌకర్యం ఉంది. టికెట్ రద్దు నిబంధనలు సరళీకృతం చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం సెప్టెంబరు 2022 నుండి అన్ని రిజర్వేషన్ సర్వీసుల నందు సరికొత్త టచ్ స్క్రీన్ ఈపిఓఎస్ ఇన్ మిషన్లను ప్రవేశపెట్టారు. దీని ద్వారా ప్రయాణికులు టికెట్ల కోసం వారి యూపీఐ, పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే, కార్డు వాలెట్లను ఉపయోగించి బస్సు నందు నగదు రహిత లావాదేవీలు చేసి టికెట్లను పొందవచ్చు. ఆన్‌లైన్ రిజర్వేషన్ల ద్వారా మందస్తుగా రానుపోను రిజర్వేషన్లకు చేసుకున్న వారికి మొత్తం చార్జీలో 10 శాతం రాయితీ పొందవచ్చును.


కర్నూలు బస్ స్టేషన్ విస్తీర్ణం

కర్నూలు బస్ స్టేషన్ మొత్తం విస్తీర్ణం 38.78 ఎకరాలు. అందులో కర్నూలు బస్ స్టేషన్ ఏరియా 8.78 ఎకరాలు. జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజ్ ఏరియా 13.00 ఎకరాలు. కర్నూలు 1 డిపో ఏరియా 3.40 ఎకరాలు, కర్నూలు 2 డిపో ఏరియా 5.90 ఎకరాలు, కమర్షియల్ కాంప్లెక్స్ ఏరియా 1.95 ఎకరాలు, బస్ స్టేషన్ ముందు స్థలం 5.75 ఎకరాలు.

బస్ స్టేషన్ మొత్తం ఏరియా:

గ్రౌండ్ ఫ్లోర్ 60,000 చదరపు అడుగులు. ఫస్ట్ ఫ్లోర్ 40,000 చదరపు అడుగులు.

కర్నూలు జిల్లా నుండి నంద్యాల విడిపోయిన తర్వాత కర్నూలు జిల్లాలో ఐదు డిపోలలో 16 బస్ స్టేషన్‌లు ఉన్నాయి. అందులో ఆర్టీసీ 341, ఎయిర్ బస్సులు 70 మొత్తం 411 బస్సులు నడుస్తున్నాయి. ప్రతిరోజు 1.60 లక్షల కిలోమీటర్లు తిరుగుతూ 73,248 మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నారు. ప్రతిరోజు సగటున 63.77 లక్షల రూపాయలు, కార్గో ద్వారా 1.51 లక్షల రూపాయలు ఆదాయం వస్తుంది. మొత్తం 474 స్టాల్స్ ద్వారా 69 లక్షల రూపాయలు ఆదాయం వస్తుంది. ప్రస్తుతం 477 మంది కండెక్టర్లు, 793 మంది డ్రైవర్లు, 474 మంది ఇతరులు పని చేస్తున్నారు. మొత్తం ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ నియోజకవర్గాలు కర్నూలు జిల్లాలో ఉన్నాయి. 466 గ్రామాలకు బస్ కనెక్టివిటీ ఉంది. నూతన టెక్నాలజీని ఉపయోగించుకొని ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ సుఖవంతమైన ప్రయాణం కల్పించడమే మా ప్రధాన లక్ష్యమని ఆర్ఎం టి.శ్రీనివాసులు తెలిపారు.



ఆర్‌టిసి కర్నూలు ఆర్ఎం టి.శ్రీనివాసులు

జిల్లాలో సామాజిక స్థితిగతులు

- ఎండి ఆనంద్ బాబు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కర్నూలు.



జిల్లాలో 17 శాతంగా 7 లక్షల 65 వేల జనాభా గలిగిన దళితులు నేటికీ రెండవ తరగతి పౌరులుగానే చూడబడుతున్నారు. 100కి 75 శాతం మంది గ్రామ సీమల్లో వ్యవసాయ కూలీలుగానే జీవిస్తున్నారు. గ్రామాల్లో పని దొరకక వలసలు వెళ్తున్న వాళ్లలో నూటికి 90 శాతం మంది దళితులే. గత ఐదు సంవత్సరాల కాలాన్ని పరిశీలిస్తే గ్రామాల్లో పనులు లేక వలసలు వెళ్లడమే కాక పనులు దగ్గర చూపుతున్న అవమానాలను భరిస్తూ బతకలేక పట్టణ ప్రాంతాలకు వలస వెళుతున్నారు. దీన్ని బట్టి మనం గమనించాల్సిన అంశం ఏమంటే నేటికి కర్నూలు జిల్లాలో అంటరానితనంతో పాటు కులవివక్ష విలయతాండవం చేస్తోంది. కెవిపిఎస్ పోరాట ఫలితంగా రాష్ట్రంలో ఏర్పడ్డ ఎస్సీ ఎస్టీ కమిషన్ మొదటి చైర్మన్ జస్టిస్ పున్నయ్య 1998లో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి, ఉమ్మడి రాష్ట్రంలోనే అంటరానితనం జటిలంగా ఉండి దళితులపై అత్యధికంగా దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్న జిల్లాల్లో కర్నూలు జిల్లా 3వ స్థానంలో ఉన్నట్లు పేర్కొన్నారు. వాటి నివారణ కోసం ప్రత్యేకంగా ఒక ఐఎఎస్ అధికారిని కేటాయించి నిర్మూలించాలని ప్రభుత్వానికి సిఫారసు చేశారు. నెలలో ఒకసారి ప్రతి గ్రామంలోనూ అంటరానితనంను నిర్మూలించేలా, మనుషుల మధ్య సమానత్వ భావన పెంచేలా, వివక్ష చూపిన వారి పట్ల చట్టం కఠినంగా వ్యవహరిస్తుందనేది తెలియజేసేలా గ్రామసభలను ఎమ్మార్వో, ఎస్సై, దేవదాయ శాఖ, సోషల్ వెల్ఫేర్ అధికారులు, ప్రజాసంఘాలతో కలిపి పౌర హక్కుల దినాలను జరపాలని జీవో ఇచ్చారు. ఐఎఎస్ అధికారిని కేటాయించేదాకా జిల్లా జాయింట్ కలెక్టర్ ఈ ప్రత్యేక బాధ్యతలను చూడాలని సిఫారసు చేశారు.

సిఫారస్ చేసి 25 సంవత్సరాలు పూర్తయినా.. ప్రత్యేక ఐఎఎస్ అధికారిని కేటాయించడం కానీ, ప్రత్యేక బాధ్యతలు చూడడం గాని జరగడం లేదు. అంటే వివక్ష పట్ల పాలకుల వైఖరి, బ్యూరో క్రాట్ల తీరు ఏ రకంగా ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. జిల్లాలో దళిత గిరిజనులపై చూపుతున్న అంటరానితనం, జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, భూ అక్రమణలపై కొంత చర్చ జరిగి పరిష్కారానికి ఉపయోగపడేలా గతంలో ఎస్సీ ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించేవారు. జిల్లాలోని అధికారులు దాన్ని సైతం నిలిపేసి అభద్రతాభావంలో ఉన్న సామాజిక తరగతులపై జరుగుతున్న అఘాయిత్యాలు మాకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. పాత కరుడుగట్టిన భూస్వామ్య భావజాలం వేల్లూనుకొని ఉన్న కర్నూలు జిల్లాలో వివక్ష, అంటరానితనం రోజురోజుకు రూపం మార్చుకుని కొనసాగుతోంది. 73 రకాలుగా జిల్లాలో దళితులు కుల వివక్షను భరిస్తున్నారు. జిల్లాలో 16 మండలాల్లోని 168 గ్రామాల్లో దళితులు ఏఏ రూపాలలో వివక్షను ఎదుర్కొంటున్నారు. దళిత వాడల్లో ఏ రకమైన సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు అనే 13 పేజీల నివేదికను జిల్లాకు వచ్చిన ప్రతి కలెక్టర్‌తో పాటు యస్‌పికి కూడా కెవిపిఎస్ ఇస్తూ వస్తోంది. నివారణ పట్టని అధికారులు నివేదికను కనీసం పరిశీలింప చేయించే ప్రయత్నం కూడా చేయడంలేదు. ఇక జిల్లాలో జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలకు అంతులేకుండా పోతోంది. దాడులు అంటే వ్యక్తిగత ఘర్షణలు కాదు, పెళ్లి సందర్భంగా వధూవరులను (మెరవన) ఊరేగింపుగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తిప్పుతామంటే రాకూడదని దాడి. మేము మీతో పాటు పెట్టుకున్న వినాయకున్ని మీతో పాటే గ్రామ బావిలో నిమజ్జనం చేస్తామంటే, దళిత వినాయకున్ని నిమజ్జనం చేయరాదు అంటూ.. దేవున్ని సైతం దళితుడిని చేసేసి అడ్డుకుంటున్నారు. గ్రామ సమైక్యతకు నిదర్శనంగా పండగల సందర్భంగా గ్రామంలో నిర్వహించే (పందేలు) పోటీల్లో మేము పాల్గొంటామని అడిగినందుకే దాడి చేస్తున్నారు. కులమతాలకు అతీతంగా నిర్వహించే మొహరం పండగ సందర్భంగా గ్రామాల్లో విచిత్ర వేషాలు వేయడంతో పాటు అలాయి చుట్టూ సావుసోని (సా హసన్, హుస్సేన్ దూలో) అనే ఆట ఆడుతూ సంబరాలు జరుపుకుంటారు. ఆ సావుసోన్ ఆడాలంటే దళితులు డప్పు కొట్టాలి కాని అందరితోపాటు దళితులు మాత్రం ఆడేందుకు వీల్లేదు. సమానత్వం అన్నది రాజ్యాంగం కల్పించిన హక్కు. మమ్మల్ని ఆడించండి లేదా ఆట ఆపేయండి అని పత్తికొండ మండలం హొసూరు గ్రామంలో అడిగిన సందర్భంగా దానిపై గ్రామంలోకి చర్చించేందుకు వెళ్లిన పోలీసుల జీపునే ధ్వంసం చేసి, ఎస్సైని చితకబాదిన ఘన చరిత్ర ఇక్కడ ఉంది. దేవనకొండ మండలం కుంకునూరు గ్రామంలో దేవాలయ ప్రతిష్టాపన సందర్భంగా అగ్రికల్చరల్ అధికారినిని సైతం నీవు దళితురాలు లోపలికి రారాదంటూ మెట్ల నుండి బయటికి నెట్టివేశారు. ఆదోని మండలం నాగనాథన హళ్లి గ్రామంలో ఆధిపత్య వర్గాల భూమిని కొన్నందుకు, మా దాయదుల భూమి నీవెలా కొంటావంటూ ఏకంగా ట్రాక్టర్‌తో గుద్ది చంపారు. మొహరం సందర్భంగా ఆదోని మండలం పెద్ద హరివాణం, సలకలకొండ గ్రామాలు, ఆదోని పట్టణంలో, ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామంలో వివక్షపూరితమైన దాడులు జరిగాయి. వెల్దుర్తి మండలం రత్నపల్లె గ్రామంలో దళితులు మూడు తరాలుగా అనుభవంలో ఉన్న భూమిని లాక్కొని పంటను నాశనం చేసి, విచక్షణ రహితమైన దాడి చేసి రెండు నెలలు కావస్తున్నా కేసు కూడా నమోదు చేయలేదు. ఇలా చెప్పుకుంటూ వెళితే వేల సంఖ్యలో వివక్షపూరితమైన దాడులు, దౌర్జన్యాలు రోజుకోచోట జరుగుతూనే ఉన్నాయి. దళిత వాడలను గమనిస్తే ఊరికి ఉత్తరాన విసరి వేయబడ్డట్టు, రోడ్లు, మురుగు కాలువలు లేక విద్యుత్ దీపాలు ఉన్నా వెలగక, మంచినీల్లు సరిగా రాక సమస్యలకు నిలయాలుగా ఉంటున్నాయి. దళితుల, దళిత వాడల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని 6 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాన్ని నిర్వహించి 2013లో దేశమే మనవైపు తిరిగి చూసేలా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించాం. చట్టం వచ్చి పది సంవత్సరాలు పూర్తయినా.. అమలు తీరు అంతంత మాత్రమే. నిధులు బదలాయించ కూడదనే నిబంధన ఉన్నా, నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్న చందంగా బదలాయిస్తూనే ఉన్నారు. ఉన్న ఎస్సీ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేసి ఒక్క రూపాయ కూడా నిధులు కేటాయించకుండా, టేబుల్‌పై ఉంచుకునే మూడు కోతుల బొమ్మలా గత ప్రభుత్వం మార్చేసింది. ఈ ప్రభుత్వమైనా కార్పొరేషన్లకు నిధులను కేటాయించి రుణాలను మంజూరు చేస్తుందో లేదో వేచి చూడాల్సి ఉంది. మరుగుదొడ్లను శుభ్రం చేసే స్కావెంజర్లకు ఇచ్చే ఎన్ఎస్ఎఫ్‌కేడిసి రుణాలు ఇవ్వడానికి వచ్చే నిధులను సహితం దారిమళ్లిస్తున్నారు. గతం లో అమలు చేస్తూ వచ్చిన 23 సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేయాలి. సమస్త వృత్తులకు సహకారం అందిస్తామంటున్న ప్రభుత్వాలు, దళిత వృత్తులను మాత్రం గాలికి వదిలేస్తున్నారు. అంటరానితనాన్ని భరిస్తూ వచ్చిన, ఆదిమ వత్తులుగా ఉన్న డప్పు, చర్మం వత్తిదారులకు ఇచ్చే పెన్షన్ను అందరితోపాటు నాలుగు వేలు మాత్రమే ఇస్తున్నారు. వత్తి ప్రాధాన్యత ప్రకారం 6000కు పెంచాలి. 2018లో చర్మకారులకు ఇస్తామని హామి ఇచ్చిన రూ. 20 వేల విలువ చేసే కిట్లు, ప్రత్యేక రుణాలు గత ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. వయసుతో సంబంధం లేకుండా డప్పు కళాకారులు అందరికీ డప్పు పండగ కార్యక్రమాన్ని నిర్వహించి ఇస్తామన్న డప్పు గజ్జలు డ్రెస్సు ను ప్రారంభంలో పెన్షన్ వచ్చిన వారికి మాత్రమే గత ప్రభుత్వం పరిమితం చేసింది. నూతన ప్రభుత్వమైన స్పందించి డప్పు కళాకారుల ఆత్మగౌరవాన్ని కాపాడేలా డప్పు కొట్టే ప్రతి ఒక్కరికి డప్పు గజ్జలు డ్రెస్సును ఉచితంగా ఇవ్వాలి. స్మశానాల్లో కరోనా కంటే భయంకరమైన రోగాలతో పోటీపడుతూ పనిచేసే కాటికాపరులను ఇప్పటిదాకా వత్తిదారులుగా కూడా గుర్తించలేదు, నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి ఉపాధినివ్వాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుంది. జిల్లాలోని మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ, ఆదోని నియోజకవర్గాల్లో సాంప్రదాయం పేరుతో దళిత మహిళలను బలి పశువులుగా చేసి కొనసాగిస్తున్న బసివిని వ్యవస్థను సంపూర్ణంగా నిర్మూలించి, వయసుడిగిన బసివినిలను ప్రత్యేకంగా ఆదుకోవాలి. ఏ కోణం నుండి వెతికినా దళితుల సామాజిక స్థితి జిల్లాలో అత్యంత అమానవీయంగా, సమస్యలకు నిలయంగానే ఉంది. చట్టాలను పేపర్లకు మాత్రమే పరిమితం చేస్తే సరిపోదు. వాటిని ఆచరణకు తీసుకురావాల్సిన ఆవశ్యకత చాలా ఉంది. మూఢ విశ్వాసాల పేరుతో అంటరానితనాన్ని అలాగే అంటిపెట్టుకొని జీవిస్తున్న వ్యవస్థ మార్పు కోసం కెవిపిఎస్ నిరంతర పోరాటాన్ని నిర్వహిస్తూనే ఉంది. ఈ మూఢాచారాలు, సాంఘిక, ఆర్థిక అసమానతలు పోయి జిల్లా అభివద్ధి దిశలో పయనించాలనే దిశగా సామాజిక శక్తులు, అభ్యుదయవాదులు, మేధావులు, విద్యావంతులు అందరూ ఐక్యమై ఉద్యమించాల్సిన అవసరం ఉంది.



కోడుమూరు మండలం అనుగొండ గ్రామంలో దళితులకు క్షవరం చేయిస్తున్న డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాస రావు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాది తదితరులు (ఫైల్)

వాస్తవ కథనాలకు కేరాఫ్ ప్రజాశక్తి

- నగేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, కర్నూలు.



పీడిత ప్రజల పక్షాన నికరంగా నిలబడి, వాస్తవాలను వెలికి తీయడంలో కేరాఫ్ అడ్రస్‌గా ప్రజాశక్తి నిలుస్తుంది. నిరంతరం కార్మికులు, కర్షకులు, కష్టజీవులు, పేద ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుంది. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఒక వారధిగా నిలుస్తుంది. ప్రస్తుత సమాజంలో ఏది వాస్తవం ఏది అవాస్తవం నిర్ధారించుకోవడానికి ప్రజాశక్తి పత్రికను చూడాల్సిన పరిస్థితి ఉంది. యువతీ యువకుల అభిరుచులను, నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రపంచానికి చాటి చెబుతుంది. ప్రజాశక్తి మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

సమాజ మార్పునకు నిరంతర కృషి

- సి. గురు శేఖర్, ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్



ప్రజా సమస్యలపై వృత్తిదారుల సమస్యలపై అక్షరవాణిని వినిపిస్తూ సరికొత్త కథనాలతో సమాజం మేల్కొల్పు కోసం నిరంతరం కృషి చేస్తుంది ప్రజాశక్తి. తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొని 44వ వసంతంలోకి అడుగుపెడుతున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రికకు పాఠకులకు, ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ తరపున మా హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు.

శిక్షలు కఠినతరం చేయాలి

- ఎన్. అలివేలు, ఐద్వా జిల్లా కార్యదర్శి.

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్



పసి పిల్లలపై ,మహిళలపై అత్యాచారాలు, కిడ్నాపులు హత్యలు ఎక్కువయ్యాయి. వాటి నియంత్రణకు శిక్షలు కఠిన తరం చేసి ఎవరు చేసినా వారికి వెన్నులో వణుకు పుట్టే విధంగా శిక్షలు ఉండాలి. సైబర్ నేరాలు పెరిగి పోయాయి. వాటికి ముఖ్య కారణం మద్యం నీలి చిత్రాలు. ఇటీవల ముచ్చుమరిలో అత్యాచారం ,హత్య అందరిని కలిసి వేసింది. పట్టణ ప్రాంతాలే గాక గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇలాంటి సంఘటనలు ఎక్కువయ్యాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, శిక్షలు కఠిన తరం చేసి ప్రజల అభిమానాన్ని చూరగొనాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను, వైఫల్యాలను ఎండగట్టే విధంగా వాస్తవాలను ప్రచురించే ప్రజాశక్తి ప్రజల ఆదరాభిమానాలను పొంది అంచ లంచెలుగా ఎదగాలి. 44వ ప్రజాశక్తి వార్షికోత్సవం సందర్భంగా సిబ్బందికి శుభాకాంక్షలు.

శాస్త్రీయత వైపు అడుగులు వేయాలి



- డాక్టర్ ఆర్.దాసరి

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వృద్ధి చెందిన రోజుల్లో కూడా ప్రజలు మూఢవిశ్వాసాలు కలిగి ఉన్నారు. అనేకమంది శాస్త్రవేత్తల కృషి ఫలితంగా పలు ఆవిష్కరణలు జరిగాయి. మనం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు సైన్సు పరిష్కారం చూపుతుంది. సైన్స్ వాస్తవంపై ఆధారపడి పని చేస్తుంది. ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించాలి. ఈ నాటికీ కొందరు బూత వైద్యులను, నాటు వైద్యులను సంప్రదించి ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారు. మూఢ నమ్మకాలను వీడండి.. శాస్త్రీయత వైపు అడుగులు వేయండి.

ప్రజల గొంతుక ప్రజాశక్తి

- కోటముల్లా మహబూబ్ బాషా, ఎంఎస్ డెవలపర్స్, వైసిపి కోడుమూరు నియోజకవర్గ కార్యదర్శి.



ప్రజల గొంతుక ప్రజాశక్తి దినపత్రిక. ప్రజాశక్తి 44వ వసంతంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రస్తుత ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో వైఫల్యం చెందుతోంది. ఇలాగే కొనసాగితే ప్రజల్లో వ్యతిరేకత రావడం తథ్యం. మళ్లీ వైసిపికి పునర్వైభవం వస్తుంది. ప్రజలకు సుపరిపాలన అందిస్తుంది.

నిజాల పత్రిక ప్రజాశక్తి

- నగరూరు శమంతక మణి
కర్నూలు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్



ప్రజాశక్తి - కర్నూలు క్రైం

ప్రతినిత్యం ప్రజా క్షేమమే ధ్యేయంగా పని చేసే నిజాల పత్రిక ప్రజాశక్తి దిన పత్రిక అని కర్నూలు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నగరూరు శమంతకమణి అన్నారు. ప్రజాశక్తి 43 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. ప్రజాశక్తి నిత్యం ప్రజాసేవలో మునుగుతూ ప్రజల యోగక్షేమాలను గురించి ప్రస్తావించే పత్రికగా ఉంటోంది. నిజాలను నిక్కచ్చిగా, నిర్భయంగా రాసే ఏకైక పత్రికగా ఉంటోంది. ప్రజలకు ఏ కష్టమొచ్చినా అండగా తానున్నానంటూ భుజం తట్టే పత్రిక ప్రజాశక్తి అన్నారు. పీడిత, తాడిత, బడుగు, బలహీన, కార్మిక, కర్షక, సామాన్యుల నుంచి అందరూ సమానంగా ఉండాలని కాంక్షించే పత్రికగా ఉంటోందన్నారు. ప్రజాస్వామ్యానికి ఎక్కడ ఆటంకం ఏర్పడినా ప్రజల గొంతుకై గర్జిస్తుందన్నారు. అవినీ తిపరుల గుం డెల్లో సింహ స్వప్నంగా ప్రజాశక్తి ఉంటోందన్నారు. అన్యాయాలకు, అక్రమాలకు, దౌర్జన్యాలపై నిప్పుకణికై మండుతుందన్నారు. విలువలు కలిగిన ఏకైక పత్రికగా నిలబడిందన్నారు. ప్రజాశక్తితో తమ కుటుంబానికి ఉన్న అనుబంధం ఎన్నటికీ మరువలేమన్నారు. ప్రజాశక్తి తమ కుంటుంబంలో భాగమన్నారు. మూడు పూవులు ఆరు కాయలు అన్న చందంగా ప్రజాశక్తి దినదినాభివృద్ధి చెందుతూ మరింత వేగంగా విస్తరించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. అహర్నిశలు ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తున్న సిబ్బందికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

అంకిత భావంతో పని చేస్తాం

- టిడిపి నాయకులు తాహెర్ బేగ్, సోఫిబేగ్



ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

తరాలు మారిన ఏమాత్రం పార్టీని ఏనాడు మారలేదని తమ జీవితం తెలుగుదేశం పార్టీకే అంకితమని కర్నూలు మండలం, గార్గేయపురం టిడిపి మైనార్టీ సెల్ విభాగం నాయకులు తాహెర్ బేగ్, గ్రామ కమిటీ అధ్యక్షులు సోఫీబేగ్ సోదరులు తమ మనోగతాన్ని సంయుక్తంగా ప్రజాశక్తితో పంచుకున్నారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తరతరాలుగా టిడిపితోనే తమ అనుబంధాన్ని కొనసాగిస్తున్నామన్నారు. అంకిత భావంతో పార్టీకి సేవలు అందిస్తున్నామన్నారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పక్క చూపులు చూడకుండా కష్టకాలంలో ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా ఓర్చుకుంటూ పార్టీ కోసం నిలబడ్డామే తప్ప ఈనాడు వెనక్కు తగ్గింది లేదన్నారు. ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకొని తమ కుటుంబం రాజకీయ ప్రవేశం చేసిందన్నారు. తమ పెదనాన్న, నాన్న వారసత్వాన్ని అందిపుచ్చుకొని తమ బంధువర్గం అంతా గ్రామంలో ఏకతాటిపై నిలిచి పార్టీతరఫున సేవలందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో తమపై బంధువులపై అక్రమ కేసులు బనాయించి వేధించిన మడమతిప్పలేదన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి మెజారిటీని సాధిస్తే దాన్ని తిప్పికొడుతూ ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో గ్రామంలో 1300 పైగా ఓట్ల మెజారిటీ సాధించామన్నారు. పార్టీ నుంచి ఇప్పటివరకు ఎలాంటి పదవులను ఆశించలేదని పార్టీ తమ సేవలను తప్పకుండా గుర్తిస్తుందని ఆశాభావాన్ని వాళ్లు వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా టిడిపి విష్ణువర్ధన్‌రెడ్డి నాయకత్వంలో విజయం సాధించిందని, అది తమకెంతో ఆనందాన్నిస్తోందని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం విష్ణువర్ధన్‌రెడ్డి నాయకత్వంలో మరిన్ని సేవలను గ్రామంలో అందిస్తామని పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం : మాధవి కృష్ణ యాదవ్

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్



గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని కర్నూలు మండలం పంచలింగాల గ్రామ సర్పంచి జి.మాధవి కృష్ణ యాదవ్ అన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజాశక్తితో పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా సిసి రోడ్లు, డ్రెయినేజీ, విద్యుత్ దీపాలు అంటే అనేక సమస్యలపై దృష్టి సారించామన్నారు. అందులో ప్రధానంగా మంగళగిరి కురువగేరి తెలుగుగేరి దూదేకుల గేరిలలో సుమారు రూ.16 లక్షలతో సిసి రోడ్లు నిర్మించామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు స్థలవివాదంతో అపరిష్కృతంగా ఉన్న రోడ్డు సమస్యను సొంత డబ్బులతో స్థలం కొని రోడ్డు నిర్మాణానికి ఇవ్వడం ద్వారా పరిష్కరించామన్నారు. గాంధీ విగ్రహం నుండి మల్లేష్ అంగడి వరకు రూ.15 లక్షలతో సిసి రోడ్లు వేయించామన్నారు. పాండురంగ ఆలయం లింకు రోడ్డు ఎర్రన్న ఇంటి వరకు 12 లక్షల ఎనిమిది వందల చదరపు అడుగుల సీసీరోడ్లు డ్రైనేజీ నిర్మించామన్నారు. గ్రామాన్ని ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుతున్నామన్నారు. ఎస్‌సి కాలనీకి రూ.ఆరు లక్షలతో కొత్త మంచినీటి పైపులైను వేయించామన్నారు. సుంకులమ్మ గుడి నుంచి మాలగిరి వరకు 8 లక్షలతో సిసి రోడ్లు వేయించామన్నారు. భవిష్యత్తులో రాష్ట్రమంత్రి ఎమ్మెల్యే నిధులతో గ్రామపంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

చైతన్య పత్రిక ప్రజాశక్తి

- ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈ నాగరాజు



ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా కార్మికులకు, కర్షకులకు, ఉద్యోగులకు, మేధావులకు ముందుగా ఉద్యమ వందనాలు. కళ కల కోసం కాదు, కళ ప్రగతి కోసం అంటూ ప్రజలను చైతన్య పరుస్తూ, ప్రాచీన కళారూపాలను, కవులు, కళాకారులను, అట్టడుగున ఉన్న ప్రజలను ఉద్యమాల వైపు చైతన్య పరుస్తూ కళలను, కళాకారులను కాపాడుకోవాలంటూ అనునిత్యం పనిచేస్తుంది.



కార్మికుల తరపున పోరాడే పత్రిక

- కె.బసవరాజ్. జిల్లా కార్యదర్శి, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్

ప్రజా పోరాటాల మరియు కార్మిక, కర్షకుల తరపున అనునిత్యం పోరాడే ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ తరపున శుభాకాంక్షలు.

ప్రజాశక్తికి వార్షికోత్సవ శుభాకాంక్షలు



- ఎస్.అబ్దుల్లా, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి

డబ్బే పరమావధిగా పత్రిక నడుపుతున్న నేటి సమాజంలో డబ్బుకు తావివ్వకుండా, రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా విలువలే ఆస్తిగా, చైతన్యమే వారసత్వంగా ప్రజలకు అందిస్తున్న ప్రజాశక్తి పత్రికకు 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. 44 సంవత్సరాలుగా పత్రికను భుజానమోస్తున్న ప్రజాశక్తి సిబ్బందికి నా అభినందనలు.



కార్మికులకు అండ ప్రజాశక్తి

- జె. దివాకర్, రాష్ట్ర కోశాధికారి, ఏపీ పిటిడి (ఆర్టీసీ) స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్

కార్మిక వర్గ పోరాటాలు..అందులో రవాణా రంగంలోని సమస్యలను ప్రజల ముందుంచి, పరిష్కార దిక్సూచిగా, వెన్నుదన్నుగా నిలిచి ప్రజా రవాణా సంస్థ అయిన ఆర్టీసీకి, అందులోని ఉద్యోగ కార్మికులకు ఎల్లవేళలా అండదండలు అందజేస్తున్న ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

ప్రజల వాణి ప్రజాశక్తి



- జంధ్యాల రఘుబాబు, రాష్ట్ర కార్యదర్శి, సాహితీ స్రవంతి

నిర్మొహమాటంగా, సూటిగా, నిష్కర్షగాప్రజా సమస్యల్ని వార్తల్లో ప్రతిబింబించే ప్రజాశక్తి సామాన్యుడి దినపత్రిక. పాలకుల నిర్లక్ష్యానికి ప్రజలు గురికాకుండా కాపాడేది కూడా ప్రజాశక్తే. రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాహిత్య వ్యాసాలనూ వినూత్నంగా అందించే ప్రయత్నం, తపన ప్రజాశక్తిలో కనబడతాయి. 44వ వార్షికోత్సవ సందర్భంగా ఇవే మా శుభాకాంక్షలు.

వాస్తవాలను ప్రతిబింబించే పత్రిక ప్రజాశక్తి

ఆర్.సునీయ కుమార్ ,జోనల్ వర్కింగ్ కమిటీ మెంబర్ , కర్నూల్ బ్రాంచ్ సెక్రెటరీ, కర్నూలు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్



ప్రజాశక్తి పత్రిక ప్రజల వాయిస్‌ని ఆధారం చేసుకుని వచ్చిన ఏకైక దినపత్రిక.ఈరోజు కార్పొరేట్ రంగంతో ముడిపడిన దినపత్రికలు, సొంత ప్రయోజనాల కోసం మీడియా రంగం ముడిపడి ఉన్న ఈ సమయంలో ప్రజల వాయిస్ తన వాయిస్ గా ప్రజాశక్తిగా ప్రజల మధ్యలో వాణి వినిపిస్తున్న ఏకైక దినపత్రిక అని చెప్పడానికి ఆనందిస్తున్నాను. ఇన్సూరెన్స్ రంగమే కాకుండా అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడమే కాకుండా ప్రజల నాడిని, వారి హక్కుల గురించి ప్రజల మధ్యకు తీసుకువస్తూ, ప్రజా చైతన్యాన్ని నింపుతున్న పత్రిక ప్రజాశక్తి నేడు 44వ వార్షికోత్సవ జరుపుకుంటున్న సందర్భంగా ప్రజాశక్తి ప్రగతి సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజాశక్తి పత్రిక 44వ వార్షికోత్సవ సందర్భంగా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అనుబంధ సంస్థ అయిన ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ శుభాకాంక్షలు.

వాస్తవాల మణి మకుటం : ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

ప్రజాశక్తి - కర్నూలు క్రైం



వాస్తవాల మణి మకుటం ప్రజాశక్తి దినపత్రిక అని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజాశక్తి తట్ల తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రజాశక్తి దినపత్రిక ప్రజల పత్రిక. ఎప్పటికప్పుడు సమాజంలోని స్థితిగతులను అధ్యయనం చేసి వాస్తవాలను వార్తలుగా పాఠకులకు వండి వార్చుతుంది. ఎల్లప్పుడూ సామాన్యుల శ్రేయస్సే సమాజ శ్రేయస్సుగా భావించి పని చేస్తుంది. ప్రతి అక్షరం ప్రజల పక్షంగా ఉంటుంది. దౌర్జన్యాలను, నిరంకుశత్వాలను ఎండగట్టి ప్రజలకు అండగా నిలుస్తుంది. పాలకులు తమ కర్తవ్యాన్ని మరచి అడ్డదారిలో వెళుతున్నప్పుడు వారి మార్గాన్ని నిక్కచ్చిగా వ్యతిరేకించి సరైన మార్గాన్ని నిర్దేశించే మార్గదర్శి. కుల, మత, వర్గ, లింగ, ప్రాంతీయ అసమానతలు లేని సమాజాన్ని పునర్నిర్మాణం కోసం కంకణబద్ధంగా ముందుకు సాగే పత్రిక. ప్రజాశక్తి దినదినాభివద్ధి చెందుతూ ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

ప్రజా పోరాటాలకు ప్రజాశక్తి వెన్నెముక

డాక్టర్ బాచిమంచి భరత్, ఎండో క్రైనాలజిస్ట్, భరత్ ఆస్పత్రి



ప్రజాశక్తి 44వ. వార్షికోత్సవం జరగడం అభినందనీయం. సోవియట్ యూనియన్‌లో సోషలిజం కోల్పోయి తర్వాత ఇప్పుడు చైనా సోషలిజం కొత్తపద్ధతిలో ప్రపంచంలో ఎంతో అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది. ఈ తరుణంలో ఇప్పుడు జరుగుతున్న ప్రజా పోరాటాల్లో మార్పుల్ని భారత దేశంలో ఉన్న ప్రత్యేకమైన పరిస్థితుల్ని అర్థం చేసుకొని ప్రజలందరికీ అర్థమయ్యేలా వివరించడంలో ప్రజాశక్తి దినపత్రిక ఎంతో ముఖ్యమైన భూమిక పోషిస్తోంది. భవిష్యత్తు పోరాటాలన్నిటికీ ప్రజాశక్తి పత్రిక వెన్నెముకగా వ్యవహరిస్తోంది. ఇదే క్రమశిక్షణతో భవిష్యత్‌లో భారతదేశ ప్రజలకు సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రజాశక్తి దినదినాభివద్ధి చెందుతూ ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

ప్రజల పక్షాన నిలబడే పత్రిక

- పి.సిద్ధయ్య, మేనేజింగ్ డైరెక్టర్ న్యూ స్నేహ బిల్డర్స్ అండ్ డెవలపర్స్, కర్నూలు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్



ప్రజాస్వామ్యంలో ప్రజాశక్తి మాత్రం ఎల్లప్పుడూ ప్రజా పక్షపాతిగా ఉంటూ వారి సమస్యల్ని బహిర్గతం చేయడమే కాక కళలు, సాహిత్యం, సాంస్కృతిక పరమైన అంశాలను అందిస్తూ వ్యక్తి ఉన్నతికి పాటుపడుతోంది. ఒక సమగ్ర దిన పత్రికగా తానేమిటో ఎప్పుడో నిరూపించింది. కరోనా సమయంలో కూడా తట్టుకొని నిలబడగలిగింది. అటువంటి ప్రజాశక్తికి ప్రజలు, ఉద్యోగులు, మేధావులు ఇలా అందరూ సహకారం అందిస్తూ వస్తున్నారు. ప్రజాశక్తిని కాపాడుకోవాల్సిన అవసరం అందరి భుజాలపై ఉంది. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తికి ప్రత్యేక అభినందనలు...

పార్కుల అభివృద్ధే ప్రజల ఆరోగ్యానికి రక్ష



ఇరిగినేని. పుల్లారెడ్డి,
పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

వివిధ కారణాలతో కాలుష్యం పెరగడంతో పాటు ఎండ వేడిమి పెరిగి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి చల్లటి వాతావరణం కావాలంటే పార్కుల మరింత వేగంగా అభివృద్ధి చేయాలి. కర్నూలు నగరంలో వెంకటరమణ కాలనీ, అశోక్ నగర్, రామలింగేశ్వర నగర్, కల్లూరు ప్రాంతాలలో చట్ట ప్రకారము లేఔట్ అప్రూవల్‌తో ఏర్పడిన ప్రతి కాలనీలో ఒకటి నుండి నాలుగు వరకు పార్కు స్థలాలు వదిలారు. కానీ బిల్డర్స్ చట్టంలో ఉండే లోపాలను ఉపయోగించుకొని పార్కు స్థలాలను వదలకుండానే వేల ప్లాట్లు విక్రయిస్తూ వందల భవనాలు నిర్మించి విక్రయిస్తున్నారు. దీనికి కారణం ప్రభుత్వ జీఓ ప్రకారం అనుమతి లేని లేఔట్లలోని పార్కు స్థలాలు వదలకుండానే ప్లాట్లకు మార్కెట్ విలువపై 14 శాతం చెల్లిస్తే భవనం నిర్మించుకోవడానికి నగరపాలక సంస్థ అనుమతినిస్తోంది. ఇలాంటి నిధులతో స్థలం స్థలాలను సేకరించి పార్కుల అభివృద్ధి చేయాలి కానీ ఎక్కడ అలాంటి నిర్మాణాలు చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు.





అందం సరే.. ఆరోగ్యం ఎక్కడ?

ప్రభుత్వ ఆదేశాల మేరకు అందమైన నగరాల నిర్మాణాల కోసం పెద్ద మొత్తంలో ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారు. రంగులపై రంగులు వేసిన ఎవ్వరికీ అభ్యంతరం లేదు. వీటిపై చూపిస్తున్న శ్రద్ధ స్థానిక ప్రజలకు మంచి గాలిని ఆరోగ్యాన్ని అందించే పార్కుల అభివృద్ధి లేదు. వాహనాలు, పెరగడం వల్ల రోడ్లపై నడక ప్రమాదకరంగా మారింది. వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు పార్కుల్లో తమ సమయాన్ని గడపాల్సి ఉంది. సభ్యులంతా కలిసి పార్కులో వాకింగ్ చేయడం,పిల్లలను ఆటలాడిస్తూ కాలం గడిపేందుకు పార్కులు కరువే పరిస్థితి వస్తూ ఉన్నాయి.

కర్నూలు సమీపంలోని గ్రామాలు నగర పాలక సంస్థలో విలీనం కాకముందే నగరపాలక సంస్థ పరిధిలో 300 పైగా పార్కులు ఉన్నట్లు సమాచారం. అందులో కొన్ని ఆక్రమణలకు గురి అయ్యాయి. మరోపక్క ఆర్థిక, అధికార బలం గల రియల్ ఎస్టేట్ వ్యాపారులు లేఅవుట్ అప్రూవల్ చేయించుకున్న అనంతరం అందులో వదిలిన పార్కు స్థలానికి బదులుగా ఇతర ప్రాంతాల్లో భూమిని ఇస్తూ పార్కులను కూడా ప్లాట్లేసి అమ్ముకుంటున్నారు. పార్కు స్థలాలను పార్కుల అభివృద్ధికి తప్ప ఇతర అవసరాలకు ఉపయోగించుకోకూడదని సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చింది.

అయినప్పటికీ ప్రభుత్వం నగరపాలక సంస్థ వివిధ అవసరాలకు స్థలాలను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో 250 పార్కు స్థలాలు ఉన్న, పార్కుల కోసం 155 మాత్రమే పార్కు స్థలాలను కోసం గుర్తించారు. కాలనీ డెవలప్మెంట్ కమిటీలు ఏర్పడి పార్కుల సంరక్షణ మేము చూసుకుంటా మంటే ఆ ప్రాంతాల్లో మాత్రమే కర్నూల్ నగరపాలక సంస్థ పార్కులను అభివృద్ధి చేసి వారికి అప్పజెప్పడం జరుగుతోంది. అలాంటి వాటిలో ప్రధానంగా వెంకటరమణ కాలనీలో మూడు, ప్రేమ్ నగర్‌లో ఒకటి, వీనస్ కాలనీ ఒకటి, సీతారాం నగర్‌లో ఒకటి, ఎస్బిఐ కాలనీలో ఒకటి, అమ్మ ఆసుపత్రి దగ్గర గఫూర్ నగర్ సైన్స్ పార్క్ ఒకటి, చాణిక్యపురి కాలనీలో నాలుగు, కార్టూన్ పార్క్ ఒకటి, 19 వ వార్డు నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలో నాలుగు, కస్తూరి నగర్ గుత్తి పెట్రోల్ బంక్ దగ్గర ఒకటి, ఐటిసి వెనకాల ఒకటి, వెంకటరమణ కాలనీ ఎంపీ దగ్గర ఒకటి మొత్తము 20 పార్కులు మాత్రమే చూడడానికి అందంగా తీర్చిదిద్ది ఆయా పార్కులలో పిల్లలు ఆడుకునే వస్తువుల నుండి పెద్దలు వ్యాయామం చేసుకునేందుకు, నడక నడిచేందుకు వాకింగ్ ట్రాక్లు ఏర్పాటు చేశారు. విశ్రాంతి తీసుకునేందుకు సిమెంట్ బల్లలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కాలానుగుణంగా పార్కులను అభివృద్ధి చేసి అక్కడ ఎంట్రీ ఫీజు వసూలు చేసే పరిస్థితి రానుంది. దీనివల్ల భవిష్యత్తులో సామాన్య ప్రజలు ఉచితంగా పార్కుల్లో తిరిగే పరిస్థితి లేదు. నగర వాసులు వారంలో ఒకరోజు ఆహ్లాదంగా గడపాలన్న డబ్బులు చెల్లించాల్సిందే అనే పరిస్థితి రానుంది. ఇంకా ఇప్పటికీ కాంపౌండ్ వాల్సు లేని స్థలాలు 43 దాకా ఉన్నాయి. వాటిని పరిరక్షించుకోవాలంటే వెంటనే పార్కు స్థలాలకు చుట్టూ కాంపౌండ్ వాల్ లేదా కంచెను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దాదాపు 200 పార్కులకు పైగా చుట్టూ సిమెంటు ఫోల్లు నాటి వదిలేశారు. కల్లూరు నియోజకవర్గంలో నంద్యాల చెక్ పోస్ట్ ప్రాంతాల్లో ఎక్కువగా అభివృద్ధికి నోచుకోని పార్క్ ప్రదేశాలు ఉన్నాయి. అక్కడ ఎలాంటి సిమెంట్ పోల్స్, కంచె ఏర్పాటు చేసిన దాఖలాలు కూడా లేవు. ఆ ప్రాంతాలన్నీ పిచ్చి మొక్కలతో కంపచెట్లతో నిండి పందులకు ఆవాసాలుగా, మురికి కుంటలుగా దోమలకు నిలయంగా మారాయి.

అభివృద్ధి కానీ ప్రాంతాల్లో ఉన్న ఖాళీ పార్కు స్థలాల్లో మర్రి, రావి, మర్రి, కానుగ వేప లాంటి మొండి చెట్లను దాటితే నీళ్ల లేకుండానే పెరుగుతాయి. ప్రతి పార్కును కూడా ఒక వనం లాగా తయారు చేయాలి. వున్న పార్కు స్థలాలను కాపాడుకుంటూ,ప్రతి వెంచర్లో పార్కు స్థలాలని వదిలారని వాటిని అభివృద్ధి చేయాలని, ఇప్పటికే నగరవాసులపై రకరకాల పన్నులు వసూలు చేస్తూ ఉన్నారు. కావున పార్కులను అభివృద్ధి చేసి ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండా నగర ప్రజలకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని అందిస్తూ, ఆరోగ్యాన్ని అందించే విధంగా మేధావులు, ప్రజా సంఘాలు, పర్యావరణ పరిరక్షకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు, ప్రజా ప్రతినిధుల పైన, నగరపాలక సంస్థపై ఒత్తిడి తేవాలనీ పట్టణ పౌర సంక్షేమ సంఘం కోరుతోంది.

ఎడ్యుకేషన్ హబ్ కలేనా..?



యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేశ్ కుమార్

రాయలసీమ ముఖద్వారం కర్నూలు జిల్లా చుట్టూ అనేక ఉన్నత విద్యాసంస్థలు న్నాయి. ఈ విద్యాసంస్థలు ఉన్నప్పటికీ కేవలం ఉత్సవ విగ్రహాలులాగా ఉన్నాయి. ఈ విద్యాసంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎటువంటి ప్రోత్సాహం లేదు. కర్నూలును ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చి దిద్దుతామని పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ ఎక్కడా ఆచరణకు నోచుకోవడం లేదు. మూడు విశ్వ విద్యాలయాలు, ఒక కేంద్రీయ విద్యా సంస్థ ఉన్నప్పటికి వాటిని పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విద్యాసంస్థల అభివృద్ధికి నిధులను కేటాయించి బలోపేతానికి చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్‌యూకు తగిన గుర్తింపు ఏది..?

రాయలసీమ విశ్వవిద్యాలయాన్ని విద్యార్థులు పోరాటం చేసి సాధించుకున్నారు. ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసారు. కానీ దీనిని రాష్ట్రస్థాయి యూనివర్సిటీగానే పరిమితమైంది. ఎక్కడా యూని వర్సిటీ అభివృద్ధికి చర్యలు తీసుకున్న దాఖలు లేవు. ఈ వర్శిటిలో నిరం తరం వివాదాలకు దారి తీస్తుంది. కానీ అభివృద్ధిపై ఎక్కడా చర్చ కొనసా గడం లేదు. ఈవర్సిటీలో పరిపాలన కొరవడింది. నకిలీ పిహెచ్‌డి పట్టాలను వర్సిటి మంజూరు చేయడం పట్ల వివాదస్పదమైంది. వర్సిటీలో పనిచేసిన ఉన్నతాధికా రులు అభివృద్ధికి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అనేక మంది ఉన్నతాధికారుల హయాంలో అవినీతి అక్రమాలు చోటు చేసుకోవడం పట్ల కూడా వర్శిటీకి మాయని మచ్చగా మారింది. నకిలీ ధృవీకరణ పత్రాలతో ఉద్యోగ నియమాకాలు చోటు చేసుకున్నట్లు కూడా సిబిసిఐడి లాంటి దర్యాప్తు సంస్థ విచారణ చేపడుతుంది. వర్సిటిలో మానవ వనరులను అభివృద్ధి చేసేకోర్సులు లేవు. కర్నూలు చుట్టూ మైనింగ్ కార్యకలాపాలు, ఇండస్ట్రీయల్ హబ్, ఆటవీ సంపద విస్తారంగా ఉంది. ఇలాంటి వాటికి సంబంధించిన కోర్సులు వర్శిటిలో లేకపోవడం దుర్మార్గం. పరిశోధనాత్మక విద్యకు కూడా సరయిన ప్రోత్సా హం లేదు. వర్సిటిలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టడంతో పాటు హాస్టల్‌లో మౌలిక సదుపాయాలను కల్పించాలి. వర్శిటిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయించాలి.



రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో దాదాపుగా 10 డిపార్ట్‌మెంట్లు ఉండగా అందు లో కేవలం ముగ్గురు మాత్రమే ప్రొఫెసర్లు ఉన్నారు. సాధారణంగా ఒక్కో డిపార్ట్‌మెంట్‌కు ఒక ప్రొఫెసర్, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, ఐదు మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాలి. దాదాపుగా 80 మంది దాకా ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీలో ప్రొఫెసర్ల నియామకాలను చేపట్టడం లేదు.

పేరుకు మాత్రమే క్లస్టర్ యూనివర్సిటీ

కర్నూలునగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీకళాశాల, కెవిఆర్‌మహిళా డిగ్రీకళాశాల, సిల్వర్ జూబ్లి కళాశాలలను కలుపుతూ ప్రత్యేకంగా కర్నూలు క్లస్టర్ యూనివర్శిటీని ఏర్పాటు చేసింది ప్రభుత్వం.ఈ వర్శిటీకి ఇప్పటివరకు సొంత భవనాలు లేవు. సిల్వర్ జూబ్లి కళాశాల భవనాలలోనే వర్శిటి పరిపాలన కొనసాగిస్తున్నారు. ఈ మూడు కళాశాలలను క్లస్టర్ వర్సిటీ పరిధిలోకి తెచ్చినా విద్యార్థులకు ఒరిగిందేమిలేదు. కేవలం వైస్‌చాన్సలర్, రిజిస్ట్రార్ మినహా మిగిలిన వర్శిటిలో పనిచేసే విభాగాలకు అధికారుల నియామకాలు చేపట్టలేదు. మూడు సంవత్సరాలుగా ఈ వర్శిటి నామమాత్రంగానే పనిచేస్తుంది. కర్నూలు నగర శివార్లలోని జగన్నాథగట్టు సమీపంలో వర్సిటీకి భవన నిర్మాణాలు చేపడుతున్నా ఇప్పటివరకు పూర్తి కాలేదు. భవన నిర్మాణ పనులకు నిధులను విడుదలచేయడంలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి నిధులను మినహాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను ఖర్చు చేసిన దాఖలాలులేవు. ఈ వర్సిటీని రాష్ట్రస్థాయిలో రోల్‌మోడల్ యూనివర్సిటీగా మార్చాలి. దీనిని ప్రైవేటు పరంచేసే విధంగా అడుగులు పడుతున్నాయి. ప్రైవేటు పరం కాకుండా ప్రభుత్వ అధీనంలో పెట్టుకొని అభివృద్ధిచేయాలి.

ఉర్దూ యూనివర్సిటీ ఉన్నట్లా...లేనట్లా...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభన అనంతరం



ఏర్పడిన ఉర్దూయూ నివర్సిటీని కర్నూలులో నెలకొల్పారు. రాష్ట్రంలో అత్యధికంగా ముస్లిం జనాభా కల్గిన కర్నూలు జిల్లా పరిధిలో ఉర్దూ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. దీనికి ఇప్పటివరకు సొంత భవనాలు లేవు. కేవలం అద్దెభవ నాల లోనే తరగతులను నిర్వహిస్తున్నారు. ఓర్వకల్ పరిసర ప్రాంతంలో కేగాయించిన 150 ఎకకరాత భూమి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసిం ది. ఇక్కడ భవన నిర్మాణపు పనులను కూడా చేపట్టి నిధుల విడుదల కాకపోవడంతో నిలిచిపోయాయి. ఉర్దూ భాషాభివృద్ధికి ప్రభుత్వం దృష్టిసారిస్తే తప్పనిసరిగా వర్శిటి అభివృద్ధికి నిధులను కేటాయించాల్సి ఉంటుంది. దీనికి ప్రత్యేకంగా నిధులను కేటాయించి పరిపాలన యంత్రాంగాన్ని నియమించాలి.

బేసిక్ ఇంజనీరింగ్‌కు ప్రాధాన్యత

- కె.వి. సుబ్బారెడ్డి, ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాలల జిల్లా అధ్యక్షులు



కళాశాల ప్రస్థానం ఎప్పుడు ప్రారంభించారు?

నేను ముందు 1990లో ఆళ్లగడ్డలో స్కూలు ఆ తదుపరి అక్కడే జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలు స్థాపించాను. ఆ తర్వాత మదనపల్లిలో ఎల్‌కేజీ టు ఇంజనీరింగ్, ఎల్‌కేజీ టు పీజీ, ఎల్‌కేజీ టు బిఈడి, ప్రిస్టేజ్ విద్యా సంస్థలు నెలకొప్పాను. ఆ తదనంతర కాలంలో కోయిలకుంట్ల, ఎమ్మిగనూరులో కూడా కొన్ని సంస్థలు స్థాపించాను. వయస్సు మీద పడడుతుండడంతో అక్కడ ఎంప్లాయిస్ ఎవరున్నారో వాళ్ళకి ఆ సంస్థలు అప్పజెప్పాను. కర్నూల్‌లో 2007లో ఒకే సారి ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ నాలుగు కాలేజీలు ప్రారంభించాను. 2008లో ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రారంభించాను. అంచలంచలుగా ఎదిగి అన్ని సంస్థలు ఈ రోజు అటానమస్‌గా ఉన్నాయి. దాదాపు పది వేల మంది స్టూడెంట్స్, రెగ్యులర్ ఎంప్లాయిస్ 800 మంది, ఇండైరెక్ట్ ఎంప్లాయిమెంట్‌లో దాదాపు కొన్ని వందల మంది జీవిస్తున్నారు. కాబట్టి ఏదో రకమైన ఉపాధి కల్పించడం మన బాధ్యత అని భావించి మదనపల్లి లాంటి అభివృద్ధి చెందిన ప్రాంతానికి రావడం జరిగింది. ఎందుకంటే ఇది నా సొంత జిల్లా, సొంత జిల్లాకు ఏదైనా చేస్తే అది సంతృప్తి అనే ఉద్దేశం. ఈ రోజు విద్య అనేది చాలా ఖరీదుగా మారింది. ఉదాహరణకు.. స్కూలు విద్యను పరిశీలిస్తే.. కర్నూలులో టెన్త్ క్లాస్ విద్యార్థులకు రూ. 1,50,000 తీసుకుంటున్నారు. అదే ఆళ్లగడ్డలో నేను నా స్కూల్లో టెన్త్ క్లాస్ వాళ్లకు కేవలం రూ. 1000 మాత్రమే ఏడాదికి తీసుకుంటాను. మిగతా క్లాసులైతే నెలకు రూ. 30ల ఫీజుతో స్కూలు నడిపాను. ఈ రోజు మా విద్యార్థులు ఒక్కొక్కరు నెలలకు రూ. 10 లక్షలు జీతం తీసుకునే స్థాయికి ఎదిగారు. ఇటీవల వాళ్ళు ఓల్డ్ స్టూడెంట్స్ యూనియన్ పెట్టినప్పుడు వాళ్ళ ఆనందం మాటల్లో చెప్పలేను. రాయలసీమ అనేది వెనుకబడిన ప్రాంతం, కరువు కాటకాలతో అల్లాడిపోతున్న ప్రాంతం. ఇక్కడ విద్యను రీజనబుల్‌గా అందించాలని అంశంతో ఉన్నాము. వేరే హాస్టల్లో ఫీజులు రూ. 90వేలకు తక్కువ లేవు. మా హాస్టల్ ఫీజులు రూ. 45వేలు మాత్రమే ఉంది. అలాగే నాణ్యమైన భోజనం, విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నాము. నేడు విద్య అనేది వ్యాపారంగా మారింది. అధికారుల అవినీతికి అడ్డూ అదుపు లేకుండా పోతుంది. మాకు టెక్ మహీంద్రా కంపెనీ దగ్గర నుంచి ప్రతి కంపెనీ వస్తుంది. తిమ్మారెడ్డి అనే వ్యక్తి హైదరాబాదులో ఎవరికి ట్రైనింగ్ ఇచ్చిన దాదాపు రూ. 50 లక్షలు ఆపైన ప్యాకేజీ వస్తుంది. అతనితో సంప్రదించాను. అతని రావడానికి సిద్ధంగా ఉన్నాడు.నా కూతురు కూడా ఒక పెద్దకంపెనీలో హెచ్‌ఆర్ మేనేజర్‌గా ఉంది. ఆమెకి హెచ్‌ఆర్ మేనేజర్లు అందరూ అందుబాటులోనే ఉంటారు.

భవిష్యత్తులో ఏ కోర్సు తీసుకుంటే ప్రాధాన్యత ఉంటుంది?

నా దృష్టిలో బేసిక్ ఇంజనీరింగ్ అనే దాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ప్రపంచానికి ప్రమాదం. ఒకనాడు ఇంజనీరింగ్ అంటే సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసేసి ఐటి కోర్సెస్ వైపు పరుగులు తీసుకున్నారు. బేసిక్ ఇంజనీరింగ్‌లో జీతం తక్కువగా వచ్చినా ప్రశాంతంగా ఉండొచ్చు. అయితే పరిగెత్తి పాలు తాగేకంటే నిలబడినీళ్లు తాగమని మన పెద్దలు ఊరికేచెప్పలేదు. ఈనాడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు రూ. 70 వేలు లేదా లక్ష రూపాయలు తీసుకుంటున్నారు. ప్రస్తుత పరిశ్రమ శాఖ మంత్రి టీజీ భరత్ కేంద్ర ప్రభుత్వం సహాయంతో ఇందులో మొట్ట మొదటిగా రాబోయే ఉద్యోగాలు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, నేరుగా సాఫ్ట్‌వేర్ కంపెనీ రావు. 2000 సంవత్సరంలో అసలు కంప్యూటర్ సైన్స్ చదివిన వారికి ఉద్యోగాలు లేక నానా అవస్థలు పడ్డారు. స్టాగ్నేషన్ వస్తే కంప్యూటర్ సైన్స్ వారు ఎందుకు పనికిరారు.కె.వి సుబ్బా రెడ్డి వ్యాపార వేత కాదు.. విద్యా వేత్త కాబట్టి మేము అన్నీ బ్రాంచీలను నడుపుతున్నాం. నష్టం వచ్చినా సరే సమాజానికి ఒక మంచి దారి చూపిస్తాము.

జిల్లాలో ఎలాంటి పరిశ్రమలు నిర్మిస్తే ఉపాధి పొందవచ్చు?

అనంతపూర్ జిల్లాలో కియా పరిశ్రమ వచ్చింది. కర్నూల్‌లో ఇప్పటి వరకు మనం చెప్పుకో దగ్గ పరిశ్రమలు రాలేదు. గత ప్రభుత్వం ఆ పరిశ్రమలు తీసుకురావడంలో విఫలం అయ్యింది. జిల్లా పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్ చొరవ తీసుకొని జిల్లాకు పెద్దపెద్ద కంపెనీలు, పరిశ్రమలు ఏర్పాటు చేసి జిల్లా యువతకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఉపయోగంగా ఉంటుంది.

విలువలతో కూడిన విద్యను అందించడమే మా లక్ష్యం

- పి.బి.వి సుబ్బయ్య, కరస్పాండెంట్, రవీంద్ర హైస్కూల్



నేడు విద్య వ్యాపారంగా మారింది. పోటీ ప్రపంచంలో పేద విద్యార్థులకు విలువలతో కూడిను విద్యను అందించి వారి ఉన్నత స్థానాల్లో చూడాలనే లక్ష్యంతోనే విద్యా సంస్థలను నెలకొల్పి ముందుకెళ్తున్నాము.

1985 నుంచి అబ్బాస్ నగర్ వెంకయ్యపల్లి సంస్థలతో కరెస్పాండెంట్‌గా పని చేశాను. కర్నూలు పట్టణంలోనే గాక రాష్ట్రంలోనే చక్కని రిజల్ట్ తెచ్చు కోవడంలో తగిన విద్య విలువలు, మెలకువలతో సాధించాను. దానికి ఛైర్మన్ పుల్లయ్యదే సంపూర్ణ సహకారం.

విద్యా రంగంలో నిలదొక్కుకోడానికి మీరు చేసిన కృషి, ప్రాతినిథ్యాన్ని వివరించండి?

ఎన్ని కార్పొరేట్ స్కూళ్ల వచ్చినప్పటికీ తమకున్న ప్రణాళిక విలువలతో కూడిన విద్యను సమాజానికి అందిస్తున్నాము. ఐఐటి రామయ్య శిష్యరికం, వారి విశ్లేషణ విధానం, వారి చిత్తశుద్ధి మాకు చాలా ఉపయోగపడింది. ఎల్లప్పుడూ సలహాలు, సూచనలు పెరట్లో కూరగాయలు లాగా అందుబాటులో ఉంటాయి.

మీతోపాటు మీ అబ్బాయి, సభ్యులు ఇందులో భాగమవ్వడానికి కారణం?

మా అబ్బా యి ఎంటెక్ చదివినప్పటికి ఉద్యోగానికి వెళ్లి పల్లెవాటి నుంచి ప్లే స్కూల్ పైన మహా నగరాలైన చెన్నై, బెంగళూరు, హైదరాబాదులో పరిశోధించి వాటికి తగ్గ విలువలతో, ఆలోచన విధానంతో మధ్య తరగతి కుటుంబాలకు అనుకూలించే విధులతో ఏర్పాటు చేశాము.

జిల్లాలో విద్యా వెనుకబాటుపై మీరేమి చెప్పాలనుకున్నారు?

పాఠశాల విద్యా వ్యవస్థలో రెండు తెలుగు రాష్ట్రాల్లో కర్నూల్‌లో పట్టుత్వమైన విధానము ఉంది. అన్ని జిల్లాలు, రెండు తెలుగు రాష్ట్రాలు కర్నూలును మెచ్చుకుంటాయి.

ప్రజాశక్తి వార్షికోత్సవం సందర్భంగా కొన్ని మాటలు...

ప్రజాశక్తి అనగానే మాకు కష్ణయ్య గుర్తొస్తారు. వారితో కలిసి పని చేసిన రోజులు మధుర జ్ఞాపకాలు. కష్ణయ్య సంపారకులుగా పని చేశారు. ప్రజాశక్తి అనగానే ప్రజలకు ఒక ఆయుధం అనే పేపర్ అని మాత్రమే నేను చెప్పగలను. ఎంత మందికి అందుబాటులో ఉంటే అంత ప్రయోజనం ఎక్కువగా ఉంటుంది. వాస్తవాలను వెలికి తీసిన సమాజం ముందు ఉంచే పెద్ద ఆయుధం ప్రజాశక్తి. ఏ పేపర్ అయినా కొంచెం అనుకూలంగా రాస్తావేమో. గానీ ప్రజాశక్తి మాత్రం వాస్తవాలను ముందు పెడుతుంది.

'రియల్ ఎస్టేట్'కు పునాది పరిశ్రమలు



- జిల్లాలో కనిష్ట స్థాయికి పడిపోయిన వ్యాపారం - ప్రభుత్వ సహకారం లేకుండా అసాధ్యం
- ఓర్వకల్లు క్యారిడార్ ప్రకటన అభినందనీయం - అమలుకు స్థానిక ప్రభుత్వం బాధ్యత అవసరం
- కర్నూలు క్రెడాయ్ కన్వీనర్ నగరూరు శ్రీనివాస రావు



ప్రజాశక్తి - కర్నూలు క్రైం

రియల్ ఎస్టేట్ వ్యాపారానికి పునాది పరిశ్రమలని, ప్రపంచవ్యాప్తంగా నగరీకరణ శరవేగంగా దూసుకువెళ్లుతోందని కర్నూలు క్రెడాయ్ కన్వీనర్ నగరూరు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన పలు విషయాలు వెల్లడించారు. ఆయన మాటల్లోనే.. 'నగరీకరణలో అత్యంత కీలక భూమిక పోషించే రంగంగా స్థిరాస్థి నిర్మాణ రంగం ఉంది. ఒక నగర అభివృద్ధిని అంచనా వేసేందుకు నిర్మాణ పరంగా చేపట్టిన అభివృద్ధిని బట్టే అక్కడి అభివృద్ధిని ముందుగా ఒక అంచనాకు వస్తారు. అంటే అక్కడ స్తిరాస్థి నిర్మాణ రంగానికి ఉన్న ప్రత్యేకత స్థానం ఏమిటన్న విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఆ రంగం జిల్లాలో తీవ్ర ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటోంది. సాధారణంగా స్థిరాస్తి, నిర్మాణ రంగం అంటే అదేదో కేవలం కొంతమంది డబ్బున్న వ్యక్తుల వ్యవహారం మాత్రమే కాదు. పైకి ఆ విధంగా కనిపించినప్పటికీ అది సమాజంలో ప్రతి ఒక్కరికీ సంబంధించిన అంశంగానే చూడాలి.

జీవితంలో కూడు, గూడు, గుడ్డ అన్నవి అత్యంత ప్రాధాన్యతాంశాలుగా చెప్పుకుంటాం. ఈ ప్రాధాన్యతలో కూడు తర్వాత తల దాచుకోవడానికి గూడు రెండో ప్రాధాన్యతాంశంగా ఉందన్నది జగమెరిగిన సత్యం. ఈనేపథ్యంలో పేదవాడి నుంచి అత్యంత ధనికుల వరకు వారివారి తాహతులను అనుసరించి ప్రతిఒక్కరూ ఎంతో కొంత స్థలం కొనుగోలు చేయడం, ఇంటిని నిర్మిచుకోవడమన్నది ప్రతి ఒక్కరి జీవితంలో కలగా ఉంటుంది. అందుకే స్థిరాస్తి, నిర్మాణ రంగంతో ప్రతి ఒక్కరి జీవితం తప్పని సరిగా ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ముడిపడి ఉంటుంది. ఆర్థిక రంగంతో పాటు వివిధ రంగాల్లో ఇది బలమైన పునాదిని కలిగి ఉంటుంది.

కుదేలవుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం

జిల్లాలో ఆర్థిక పునాదిగా ఉండే రంగాల్లో ప్రధానంగా విద్య, వైద్యం, ఆటోమొబైల్ రంగం, రియల్ ఎస్టేట్ రంగం అత్యంత ప్రాధాన్యత రంగాలుగా ఉన్నాయి. ప్రస్తుతం రియల్ ఎస్టేట్, నిర్మాణం అతిపెద్ద రంగంగా జిల్లాలో విస్తరించింది. దీనికి అనుబంధంగా అనేక రంగాలు ఆధారపడి ఉన్నాయి. జిల్లాలో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షల మందికి ఉపాదిని, ఉద్యోగ అవకాశాలను కల్పించే వనరుగా ఈ రంగం కొనసాగుతోంది. కరోనాకు ముందు, జిల్లా విభజనకు ముందు దీని ప్రాభవం ఘోరంగా దెబ్బతింది. కరోనా సమయంలో భూముల రేట్లు క్షీణిస్తాయని అందరూ ఊహించినప్పటికీ ఏమాత్రం తగ్గలేదు. దీనికి తోడు కొనుగోలు చేసే వారు కూడా పెద్దగా కొనుగోళ్లపై పెద్దగా ఆసక్తిని చూపలేదు. ప్రాపంచికంగా చూపిన ఆర్థిక మాంధ్యం ప్రభావం ఒక కారణమైతే, జిల్లాలో స్థానికంగా చోటు చేసుకున్న భౌగోళిక మార్పులూ మరో కారణం కాకపోలేదు. ఉమ్మడి జిల్లాలో విభజనకంటే ముందు రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగానే కొనసాగింది. అనంతరం ఈ రంగంలో భారీ ఎత్తున ప్రభావం పడింది. నూతనంగా నంద్యాల జిల్లాగా విడిపోయాక జిల్లా ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోయిందనడంలో ఎలాంటి సందేహమూ లేదు. అత్యధికంగా ఆర్థిక వనరులైన ఇరిగేషన్, వ్యవసాయం, మైనింగ్, పరిశ్రమలు, పర్యాటక కేంద్రాలు అత్యధికంగా నంద్యాల జిల్లాలోకి వెళ్లిపోయాయి. దీనితో కర్నూలు జిల్లాలో కొనుగోలు శక్తి పూర్తిగా పడిపోయింది. దీనికి పెట్టుబడులు పెద్దఎత్తున జిల్లా నుంచి తరలివెళ్లాయి. దీంతో రియల్ వ్యాపారం పూర్తిగా నేల చూపులు చూస్తోంది. దీనికి తోడు భూముల రేట్లు ఏమాత్రం తగ్గడం లేదు. నిర్మాణ రంగానికి సంబంధించిన ఇసుక, సిమెంటు, ఇనుము రేట్లు భారీ ఎత్తున పెరగడంతో ప్రజలు అటువైపు పెద్దగా ఆసక్తిని చూపడంలేదు. ఇతర రంగాలపై ప్రభావం స్థిరాస్తి, నిర్మాణ రంగంపై ఆధారపడి అనుబంధంగా అనేక రంగాలు పని చేస్తున్నాయి.

ఉపాధికి వేదికగా నిర్మాణ అనుబంధం రంగం

సిమెంటు, ఇనుము, ఇటుక తయారీ రంగం, రవాణా రంగం, ఎలక్ట్రిసిటీ, కార్పెంటర్, ప్లంబర్, బండలు, టైల్స్, కంకర, ట్రాన్స్‌పోర్టు, నిర్మాణ కార్మికులు వంటి రంగాలతో పాటు అనేక ఇతర అనుబంధ రంగాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. జిల్లాలో 70 నుంచి 80 శాతం మంది ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ రంగాల మీద పడి పని చేసే వారే అత్యధికంగా ఉంటున్నారు. దీనివల్ల భారీ ఎత్తున ఉపాదిని, రోజువారి ఉపాధిని నష్టపోవాల్సి వస్తుంది. మరో వైపు రియల్ వ్యాపారులు అప్పు చేసి పెట్టిన పెట్టుబడులు చేతికి రాక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. అసలు కూడా చేతికి అందక తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి.

ప్రభుత్వ ఆదాయ వనరు రియల్ ఎస్టేట్ వ్యాపారం

రియల్ ఎస్టేట్ రంగంలో భూమి వస్తువుగా చేతులు మారడం వల్ల ప్రభుత్వానికి వివిధ రూపాల్లో ఆదాయం లభిస్తోంది. ఒక లే అవుట్‌లో అపార్టుమెంటు కడితే రెవెన్యూ, మున్సిపల్ అప్రువల్ చార్జీలు, మున్సిపల్ టాక్స్, జిఎస్టీ, రూపాల్లో ప్రాజెక్టు వ్యాల్యూను బట్టి రూ. వేల నుంచి లక్షల్లో ఆదాయం చేకూరుతుంది. నిర్మాణ రంగంలో ఉన్న ఓ విశ్లేషణ ప్రకారం.. ఒక వ్యక్తి రూ. పది కోట్లతో వెంచర్ వేస్తే ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉచితంగా రూ. 10 కోట్ల ఆదాయంతో పాటు టాక్సుల రూపంలో సుధీర్ఘకాలం ఆదాయం లభిస్తుంది. ఇంతటి ప్రాధాన్యతను సంతరించుకున్న ఈ రంగానికి ప్రభుత్వం నుంచి కూడా తగిన చేయూత నందించాల్సిన అవసరం ఉంది. దీనికోసం ప్రజలు మోసపోకుండా ఉండేందుకు స్పష్టమైన రియల్ ఎస్టేట్ విధానాన్ని రూపొందించాల్సి ఉంది. అప్రువుడ్ లే అవుట్ విధానాన్ని తప్పని సరిగా అమలు చేయాలన్న నిర్ణయం మంచిదే. కానీ అంతకు ముందు అవగాహన లేమితో ప్రజలు నాన్ లేఅవుట్‌లలో ప్లాట్లను కొనిఉంటారు. అలాంటప్పుడు విధానాలు సరిగా లేకపోతే నష్టపోయేది మాత్రం సామాన్యులే. నిర్ధిష్ట విధానాలను నిర్దిష్ట తేదీలలో రూల్స్‌ను రూపొందించినప్పుడే సమస్యలకు తావుండదు. కొన్ని సందర్భాల్లో రెవెన్యూ, మున్సిపల్, రిజిస్ట్రార్, కుడా శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల కూడా సమస్యలు తలెత్తున్నాయి. ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుంది. వాటిని నియంత్రించి స్పష్టమైన విధానాన్ని కఠినంగా అమలు చేయాలి.

నూతన ప్రాజెక్టులతోనే అభివృద్ధి సాధ్యం

జిల్లాల విభజనతో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. జిల్లాలో ఆర్థిక వనరులు అసమాన పంపిణీకి దారి తీయడం వల్ల జిల్లాలో కొంత నష్టం చోటు చేసుకుంది. దీన్ని అధిగమించాలంటే నూతనంగా ప్రభుత్వ ప్రాజెక్టులను నిర్మాణంతోనే అది సాధ్యమవుతుంది. జిల్లాలో భారీ పరిశ్రమలు, హైకోర్టు, జాతీయ విద్యాసంస్థలు, తాగు సాగునీటి ప్రాజెక్టులు, వైద్య సంస్థలు నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇటీవల హైదరాబాదు-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడారును ప్రకటించింది. అందులో భాగంగా ఓర్వకల్లు పేరును ప్రస్తావించడం సంతోషకరమైన విషయం. దీనికోసం ప్రకటించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం రాబట్టుకోగలిగినప్పుడే జిల్లా తన ప్రాభవాన్ని తిరిగి సంతరించుకుంటుంది. అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుంది.

ప్రజాశక్తి ప్రజల పత్రిక

- ఎం.డి.అంజిబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి



ప్రతి అక్షరం ప్రజల కోసం, ప్రజల పక్షం..ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంలో ప్రజాశక్తి సిబ్బందికి మరియు ఏజెంట్లకు పాఠకులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. లాభార్జన ధ్యేయంగా పత్రికలు నడుపుతున్న ఈ రోజుల్లో ప్రభుత్వాలకు లొంగిపోయి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మారిపోయి మొత్తం ప్రజానీకాన్నే గందరగోళం పరుస్తున్న ఈ రోజుల్లో ప్రజాశక్తి వాస్తవాలను వెలికితీస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న కార్మికులు, రైతులు, యువకులు, విద్యార్థులు, మహిళలు సామాజిక శక్తులు వారి సమస్యలను పరిశోధించి, శోధించి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజాశక్తి ఈ 44 సంవత్సరాలలో దాని ఎదుగుదల అనన్య సామాన్యం దీనికి కారణం ప్రజలకు ప్రజాశక్తి మీద ఉన్న నమ్మకం. ప్రజల నమ్మకమే పెట్టుబడిగా దినదిన అభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతున్న ప్రజాశక్తి సమాజంలోని ప్రతి అంశాన్ని విశదీకరిస్తూ మరింత ఎదుగుదలకు దోహదపడాలని కోరుకుంటున్నాను.



దినదినాభివృద్ధి చెందాలి

- ఎస్ఎ.సుభాన్, అవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు

పత్రికా రంగంలో ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువెళ్లడంలో ముందుండి ప్రజల ఆదరణ చేరుకుంటున్న శక్తి ప్రజాశక్తి దినదిన అభివృద్ధి కావాలని కోరుకుంటున్నాను. సమాజ శ్రేయస్సు కోరి భవిష్యత్తు తరాల మేలుకై అభివృద్ధి కోసం వక్ఫ్ స్తిర, చర ఆస్తులను రక్షించాల్సిన పాలకులే బక్షకులకు, కబ్జాకోరులకు అండగా ఉండడం దారుణం. మైనార్టీలపై కక్షపూనిన కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాలలో సవరణల పేరుతో వక్ఫ్ ఆస్తులను కొట్టేసే చట్ట సవరణను వ్యతిరేకించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వక్ఫ్ ఆస్తులను ఆదాయాలను మైనార్టీల అభివృద్ధికై ఉపయోగించాలి.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే పత్రిక

- డి.వెంకట్ స్వామి, ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్



ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే పత్రిక ప్రజాశక్తి అని ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకటస్వామి అన్నారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడారు. పేద ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే రవి కిరణం ప్రజాశక్తి. కార్మికులు, ఉద్యోగుల పక్షాన నిలబడి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వానికి వినిపించే ప్రచార సాధనం ప్రజాశక్తి. రాజ్యాంగ విలువలను రక్షించే పనిలో ఉక్కు కవచంగా నిలుస్తుంది. ప్రజా ఉద్యమాలకు నిత్యం ఊపిరి పోస్తుంది. కుల, మత, ప్రాంతీయ భేదాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసే దిశగా వార్తలను అందిస్తుంది. మూఢ విశ్వాసాలను వ్యతిరేకిస్తూ అభ్యుదయభావ వాదుల సంఘం అభివద్ధికి బాటలు వేస్తుంది. ధనవంతుల చేతిలో మీడియా బందిగా మారిన తరుణంలో ప్రజాశక్తి మాత్రం నిష్పక్షపాతంగా తప్పులను ఎత్తిచూపుతుంది. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే వారధిగా నిలుస్తోంది. పత్రిక ఇలాగే భవిష్యత్తులోనూ దినదిన అభివద్ధి చెందుతూ ప్రజల మన్ననలు పొందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ప్రజాశక్తికి శుభాకాంక్షలు...

రెండు జిల్లాల్లో పాణ్యం నియోజకవర్గం

ఒకే నియోజకవర్గం రెండు జిల్లాల్లోనూ భాగాలుగా విడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజనలో సగం కర్నూలు జిల్లాలో, సగం నంద్యాల జిల్లాల పరిధిలోకి వెళ్లింది.

పాణ్యం నియోజక వర్గంలో కల్లూరు, ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం మండలాలు ఉన్నాయి. నందికొ ట్కూరు నియోజక వర్గంలో ఒక గ్రామం, ఆత్మ కూరులో 13 గ్రామలు ఉన్న గడివేముల మండలం పునర్విభజనలో పాణ్యం నియోజ కవర్గంలో చేరాయి. ఓర్వకల్లు మండలంలో 2 గ్రామాలు, కోడుమూరు నియోజకవర్గంలో, 18 గ్రామాలు నందికొట్కూరు నియోజకవర్గంలో ఉండేవి. పునర్విభజన తరువాత ఓర్వకల్లు మండలం మొత్తం పాణ్యం నియోజక వర్గంలో చేరింది.

కర్నూలు మండలం నుంచి ఒక గ్రామం, కోడుమూరు నియోజక వర్గం నుంచి గ్రామాలు కలిసి కల్లూరు మండలంగా ఏర్పడ్డాయి. ఆ మండలం మొత్తం ఈ నియో జకవర్గంలో చేరింది. తాజాగా చేపట్టిన జిల్లాల పునర్విభజనలో భాగంగా కర్నూలు జిల్లాలోకి కల్లూరు, ఓర్వకల్లు మండలాలు, నంద్యాల జిల్లాలోకి పాణ్యం, గడివేముల మండలాలు చేరాయి. 2019 ఎన్నికల నాటికి 2,88,031 మంది ఈ నియోజకవర్గంలో ఓటర్లుగా ఉన్నారు....

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

పాణ్యం నియోజకవర్గంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి 2019లో ఆరో సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. టిడిపి తరపున పోటీ చేసిన గౌరు చరితారెడ్డి మీద 43,857 ఓట్ల మెజార్టీతో వైసిపి నుంచి కాటసాని గెలుపొందారు. 2014 ఎన్నికల్లో వైసిపి తరపున గౌరు చరితారెడ్డి, టిడిపి తరపున ఏరాసు ప్రతాప్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి బరిలో నిలవగా కాటసాని మీద 11,647 ఓట్ల మెజార్టీతో గౌరు చరితారెడ్డి గెలిచారు. 2009 ఎన్నికల్లో కాటసాని విజయం సాధించారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఓడిపోయారు. ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీ చేసిన విష్ణువర్ధనరెడ్డి మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు.

1993లో ముఖ్య మంత్రి కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి కోసం కాటసాని రాంభూపాల్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఆ తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో కోట్ల గెలుపొందారు. కోట్ల రెండు సార్లు ఎమ్మిగనూరులో, ఒక సారి డోన్‌లో గెలిచారు. ముఖ్యమంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పాణ్యం నియోజకవర్గంలో అయ్యపురెడ్డి రెండు సార్లు గెలిచారు. ఆయన మరో సారి నందికొట్కూరు, ఇంకో సారి మిడుతూరులో నెగ్గారు. పాణ్యంలో ఒక సారి కాంగ్రెస్ తరపున అయ్యపురెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒక సారి ఎంపిగా గెలిచారు.

ప్రతిపక్ష నేతగా, మంత్రిగా కూడా పని చేశారు. 1983లో పాణ్యంలో టిడిపి తరపున గెలిచిన చల్లా రామకృష్ణారెడ్డి, 1999, 2004లో కాంగ్రెస్ తరపున కోయిలకుంట్లలో గెలుపొందారు.



44వ. వసంతాల వేడుక

నలభై నాలుగు
వసంతాల వేడుక
విలువలకు రంగులద్దిన
ప్రజాపోరాటాల గొంతుక
విశ్వసనీయతకు ప్రతిబింబమైన ప్రజావేదిక

నిబద్ధతకు నిలువెత్తు రూపమై
అన్యాయాల్ని ప్రశ్నించే దశ్యమై

సామాన్యుడి చెమటబిందువై
పీడితప్రజలజి
అరుణారుణ సింధువై

ఉద్యమాలకు ఊపిరిగా
కర్షక కార్మికుల దీపదారిగా..
అక్రమార్కులకు సింహాస్వప్నంగా
అవినీతిపరుల గుండెలపై పాశుపతాశ్రంగా
అవనికి వెలుగులు నింపే మగువల కన్నీటిని తుడిచే సహచరిగా

అక్షరాలను ఆయుధాలుగా మార్చే
ప్రగతిశీల కవులకు
కరవాలమై
ప్రజా చైతన్యపు వెలుగులు విరజిమ్ముతూ
సమ సమాజ
నిర్మాణానికి దారులు
పరుస్తున్న ప్రజాశక్తి
అణగారిన ప్రజల
విముక్తి..

- కెంగార మోహన్,
రాష్ట్ర అధ్యక్షులు,
సాహితీ స్రవంతి.



ప్రాచీన కర్నూలు చరిత్రకు ఆధారాలు తొమ్మిది శాసనాలు



సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్

సింధు లోయ నాగరికతకన్నా ప్రాచీనమైనది తుంగభద్ర లోయం నాగరికత. ప్రాచీన తెలుగు లిపి క్రీ.పూ. 3000-2500 మధ్యన ఉన్నట్లు ధ్రువ పడింది. లభిస్తున్న తొలి తెలుగు పదము 'ఆంధ్రలోకము' అనే పదము. ఆ పదము (క్రీ.పూ.3000-2500 మధ్యకాలం నాటి కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలోని కర్నమడకల(కణ్వమడకలలో లభించింది. అమరావతిలో లభించిన 'నాగబు' పదం కన్నా ఇది చాలా పూర్వానిది) జలప్రళయాల ఆనవాళ్ళు, రాతి యుగపు ఆనవాళ్ళు, ప్రాచీన చిత్రలేఖనాలు, ప్రాచీన లిపులు మొదలయినవి తుంగభద్రలోయ నాగరికత విలసిల్లిన ప్రాంతం(కర్నూలు ప్రాంతంలో బహిర్గతం కావటం కర్నూలు ప్రాంతపు పురాసంస్కృతికి దర్పణం పడతాయి. 'తుంగభద్ర' పేరును ప్రప్రథమంగా పేర్కొన్న శాసనం క్రీ.శ.800 నాటిది. ఇది కర్నూలు ప్రాంతం లోనిది. తుంగభద్ర పేరు తెలుగు సాహిత్యంలో ప్రప్రథమంగా పాల్కురికి సోమనాథుని (క్రీ.శ.1190 1320 మధ్యకాలం) పండితారాధ్య చరిత్ర పర్వత ప్రకరణంలో కనబడుతుంది. అది కర్నూలు ప్రాంతంలో గల క్షేత్రాల వర్ణన సందర్భంలోనిది.

లిపిబద్ధంగా ఉన్న 'నాగబు' అనే తెలుగుమాటను అమరావతిలో కనుగొన్నారు. ఆ మాట క్రీ.శ. రెండవ శతాబ్దాన శిల్పించబడిందని చరిత్ర తవ్వకాల్లో వెలుగులోకి వచ్చింది. దానికన్నా చాలా పూర్వం తెలుగు మాటలు తుంగభద్ర నదీలోయ నాగరికతలో కనుగొనబడ్డాయి. ఈ విషయాన్ని పరిశోధకులు చాలా ఏళ్ళ క్రితమే గుర్తించారు. అయితే 'నాగబు' పదానికి వచ్చినంత ప్రచారం ఈ ప్రాచీన తెలుగు లిపులకు రాలేదు. ప్రచారం లేకపోవటానికి కారణాలు అనేకం ఉండొచ్చు. గార్గేయపురం దగ్గరలో ఉన్న కన్యకటకల్ అనబడే కన్నమడకల గ్రామంలో ఒక మర్రి చెట్టు కింది నుంచి తవ్వితీసిన ఆరు అడుగుల శివలింగాన్ని నిర్గుణానంద స్వామి అనే వారు 1977 ప్రాంతంలో చూపించారు. ఆ శివలింగం మీద 4 అడుగుల వెడల్పు ఉన్న మట్టి ఇటుక ఉండింది. దానిమీద ఏదో లిపి ఉంది. ఆ లిపికి ఇంతవరకూ ఎవరూ అర్థం చెప్పలేకపో యారు. అయితే ఆ ఇటుక మీద వ్రాయబడింది ప్రాచీన తెలుగు లిపి అని మాత్రం పరిశోధకులు పేర్కొన్నారు. ఇక వరుసగా క్రీ.పూ. 3000-2500 నుండి క్రీ.శ .800వ శతాబ్దం దాకా వేరువేరు కాలాలలో రాయబడిన ప్రాచీన తెలుగు లిపికి సంబంధించిన 9 రకాల శాసనాల గురించి పరిశీలిద్దాం. అంతటి మహత్తరమైన చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలిచిన ఈ క్రింది తొమ్మిది శాసనాలను పరిశీలిస్తే..

1వ శాసనం: మౌలిక భారతీయ లిపి (Proto-Indian Script) లో వున్న ఈ శాసనం క్రీ.పూ.3000-2500 నాటిది. రెండు పంక్తులుగా వున్న ఈ శాసనాన్ని ఎడమ నుంచి కుడి వైపుగా చదవాలి. శాసనభాష తెలుగు శాసనంలోని పాఠం 'అన్‌ధిరలోహము' (ఆంధ్రలోకము) కర్నూలు జిల్లా - ఓర్వకల్లు మండలం - కన్నమడకలలో లభించినది. ఈ శాసనం ఆంధ్రప్రదేశ్లోనే అత్యంత ప్రాచీనమైన తెలుగు శాసనంగా ప్రముఖ పరిశోధకులు గుర్తించారు. అయితే తగిన ప్రచారం లేకపోవటం వల్ల ఈ విషయం ఇంకా ప్రజలలోకే గాక పరిశోధక పండితలోకంలోకి కూడా వెళ్ళలేదు. ఇది ప్రపంచంలోనే తొలి తెలుగు పదంగా గుర్తించబడింది. అంతటి చరిత్రను కల్గిన ఈ శాసనం కర్నూలు జిల్లాలో లభించటం జిల్లా ప్రజలకు గర్వకారణం.

2వ శాసనం: మౌళిక భారతీయ లిపి (Proto-Indian Script) మరియు (Ancient Telugu) ప్రాచీన తెలుగు లిపిలో వున్న పైశాసనం 'వడుకు' భాషలో వుంది. (వడుకు అంటే తమిళ దేశానికి ఉత్తరంగా వున్న 'ఆంధ్రం'అని భావం) ఈ శాసనం ఎడమనుండి కుడికి రాయబడింది. శాసనపాఠం 'లిచ వడుకాలు'. ఈ శాసనం క్రీ.పూ. 1000 నాటిది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలోని కేతవరంలో ఈ శాసనం లభించింది. The inscription has certain special correspondences with the Indias script and to the vattam orthography in a remote way అని పరిశోధకులు ఈ శాసన విశేషాన్ని తెలిపారు.

3వ శాసనం: ఈ శాసనం హరప్పన్ , ప్రాచీన తెలుగు లిపిలో వుంది. శాసనభాష తెలుగు. ఇది ఎడమ నుండి కుడికి రాయబడింది. శాసనపాఠం అన్‌అధిరపతి (ఆంధ్రపతి) క్రీ.పూ.800 నాటి ఈ శాసనం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలోని కన్నమడకలలో లభించింది.

4వ శాసనం: రెండు పంక్తులుగా వున్న ఈ శాసనపాఠం 'పొల్లావరం'. ఈ శాసనం మౌలిక తెలుగు బ్రాహ్మి , ఓఘం , పట్టం మరియు గ్రీకు లిపులలో వుంది. శాసన భాష మౌలిక ప్రాచీన తెలుగు. ఎడమ నుండి కుడికి చదివే ఈ లిపి క్రీ.పూ .500 నాటిది. శాతవాహనుల కన్నా ముందుకాలంలో ఈ శాసనం రాయబడిందని పరిశోధకులు నిర్ణయం. ఈ లిపి కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలోని బొల్లవరం గ్రామం దగ్గర వుండే గిబ్బతీగల అనే రాళ్ళపై వుంది.

5వ శాసనం : ప్రాచీన తెలుగు - బ్రాహ్మ లిపిలో వున్న ఈ శాసనపాఠం 'గిబ్బతీగల' ఈ శాసనభాష ప్రాచీన తెలుగు భాష. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం బొల్లవరం గ్రామ సమీపాన వుండే రాళ్ళ గుట్ట దగ్గర ఈ శాసనం లభించింది. శాసనకాలం క్రీ.పూ.400. ఈ శాసనం కుడినుంచి ఎడమవైపుగా రాయబడివుండటం విశేషం. క్రీ.పూ.4 వ శతాబ్దం నుంచీ నేటి వరకు కూడా బొల్లవరం సమీపాన వుండే రాళ్ళగుట్టకు గిబ్బతీగల అనేపేరు వ్యవహారంలో నిలిచివుండటం విశేషం.

6వ శాసనం: తెలుగు / ఆంధ్ర - బ్రాహ్మీ లిపిలో ఈ శాసనం ఉంది. శాసనభాష తెలుగు, శాసనపాఠం 'అన్‌ధిరమ్' (ఆంధ్రము) ఐదు పంక్తులుగా వున్న ఈ శాసనం కింది నుంచి పైకి చదవాలి. శాసనకాలం క్రీ.పూ.300 కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలోని కన్నమడకలలో ఈ శాసనం లభించింది. ఈ శాసనం అశోకుని కాలానికి చెందింది.

7వ శాసనం: తెలుగు - బ్రాహ్మి లిపిలో ఉన్న ఈ శాసనం క్రీ.పూ. 4 వ శతాబ్దం నాటిది. ఒకే పంక్తిగా ఉన్న ఈ శాసనం ఎడమనుండి కుడికి వ్రాయాలి. శాసనభాష తెలుగు శాసనంలోని పాఠం. యు.చిత్‌థాన్‌తము (యు.సిద్ధాంతము) ఇది ఓర్వకల్లు మండలం కేతవరంలో లభించింది.

8వ శాసనం: నాగరి , తెలుగు గ్రంథ లిపిలో గల ఈ శాసనంలోని భాష తెలుగు, శాసన కాలం క్రీ.పూ.625. శాసనపాఠం " కేశవులు మువ్వడి". ఇది రెండు పంక్తులుగా ఉంది. ఎడమ నుంచి కుడికి చదవాలి.

9వ శాసనం: 'తుంగభద్ర' అనే పదాలు గల ఈ లిపిని అచ్చతెలుగు లిపిగా పరిశోధకులు గుర్తించారు. భాష కూడా తెలుగు భాష. లిపి కాలం క్రీ.శ.800. తెలుగు శాసన లిపులలో తుంగభద్ర పేరు క్రీ.శ .800 లో కనిపిస్తుంది. కాగా తెలుగు సాహిత్యంలో పాల్కురికి సోమన గారి (క్రీ.శ.1190-1320 మధ్యకాలం) పండితారాజ్య చరిత్ర పర్వత ప్రకరణంలో కనిపిస్తుంది. కష్ణానదికి తుంగభద్రానది ఉపనది . తుంగభద్రకు ఉపనది హంద్రీనది. హంద్రీకి బంద్రి, అంద్రి అని కూడా వ్యవహారం ఉంది. ఆ నది పేరు దాదాపు 1400 సం.ల నాటి ఒక తామ్రశాసనంలో "అందిరి" అని పేర్కొనబడింది. అంద్రి నదివలననే 'ఆంధ్ర' అనే పేరు కలిగిందని మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు పేర్కొన్నారు. నేడు కేవలం కర్నూలు జిల్లాలోనే మాత్రమే కనబడే 'అంధ్రి' (హంద్రీ) నది జలప్రళయాలవల్ల తన గతిని నిడివిని మార్చుకొనివుండవచ్చు. కేతవరంలో లభించిన ప్రాచీన తెలుగు లిపులలో ఆంధ్రము, ఆంధ్రలోకము అనే పదాలు కన్పిస్తాయి. ఆ అంశాలన్నింటికి ఏదో సంబంధం తప్పక ఉంటుంది. అపరిశీలితమై ఈ అంశాన్ని గురించి మరింత లోతుగా పరిశోధనలు జరుప వలసి వుంది.

అందరూ చదవాలి.. అందరూ ఎదగాలి

- జి. పుల్లయ్య, రవీంద్ర విద్యా సంస్థల వ్యవస్థాపకులు



"అందరూ చదవాలి..అందరూ ఎదగాలి. వృత్తిపట్ల అంకిత భావం విద్యాసంస్థ స్థాపనవైపు రావాల్సి వచ్చంది. విద్యార్థుల తల్లిదండ్రులు చూపిన చొరవ ...విద్యార్థులను తీర్చిదిద్దాలనే లక్ష్యం పెట్టుకుని విద్యాసంస్థలను స్థాపించాం. మా తమ్ముడు, మా పిల్లలు, కుటుంబమంతా విద్యాసంస్థలను అభివృద్ధి చేసి వీలయినంత ఎక్కువ మందికి మంచి జ్ఞానాన్ని ఇవ్వాలని వచ్చాం. క్రమశిక్షణతో కూడిన సమాజాన్ని తయారు చేయడంలో మా వంతు పాత్ర పోషిస్తున్నాం." అని రవీంద్రవిద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య అన్నారు.

విద్యా సంస్థలను స్థాపించాల్సిన ఆలోచన ఎలా వచ్చింది?

పుల్లయ్య: అప్పట్లో రోజుల్లో సమాజంలో ఎక్కువగా టీచర్లకే గౌరవం దక్కేది. టీచర్ అవ్వాలని భావించేవారు. అలాంటి ఆలోచనతో టీచర్ రంగంలోకి దిగడం జరిగింది. అప్పటి పరిస్థితుల్లో విద్యా వ్యవస్థలో మంచి ప్రజాస్వామిక వాతావరణం ఉండేది. తర్వాత ఒక ఎయిడెడ్ సంస్థలో ఆ వాతావరణం లేకపోవడంతో అందులో నుంచి బయటికి వచ్చాను. తర్వాత పంచాయతీ సమితిలో పని చేస్తూ కూడా అక్కడ సరైన వాతావరణం లేకపోవడంతో మంచి ఉపాధ్యాయున్ని అని పించుకున్నా. అయినా అక్కడ రాజీనామా చేసి రావాల్సి వచ్చింది. ప్రజలకు చదువు చెప్పడం వ్యక్తి గతమైన ఆశం. అప్పటి ఆర్థిక అవసరాలను బట్టి ట్యూషన్లు చెప్పేవాణ్ణి. విద్యార్థుల మీద అభిమానం ఉంది కాబట్టి 1984లో పాఠశాలను ప్రారంభించాను.

మీరు ఈ స్థాయికి చేరడానికి కారణాలు?

పుల్లయ్య: వృత్తి పట్ల ఉన్న మక్కువతో, ఎల్లప్పుడూ పిల్లలతో, ఉపాధ్యాయులతో ఉండే అవకాశం ఉంటుంది. కొంత మంది పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడు వాళ్లకు మనం ఆదర్శంగా ఉండాలి. మొదట పాఠశాలలు ఏర్పాటు చేశాను. పేద విద్యార్థులు పదో తరగతి పూర్తి అయ్యాక చదువులను మధ్యలోనే మానేసేవాళ్లు. అప్పుడు తల్లిదండ్రుల నుంచి ఒక రకమైన ఒత్తిడి ఉండేది. మీరే ఇంటర్, డిగ్రీ కాలేజీలు ప్రారంభిస్తే తమ పిల్లలు బాగుండేవాళ్లు అని ఒత్తిడి ఎక్కువగా ఉండేది. పిల్లల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో.. 'అందరూ చదవాలి.. అందరూ ఎదగాలి' అనే ఉద్దేశ్యంతో ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశాను.

ఈ పోటీ వాతావరణంలో విద్యా సంస్థల ఏర్పాటుకు మీ కృషి?

పుల్లయ్య: పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థిని ఉన్నతంగా చూడాలనే ఉద్దేశ్యంలో ప్రత్యేక దృష్టి సారించాల్సి వచ్చింది. సర్వీసెస్ పాయింట్ ఆఫ్వ్యూలో మన దగ్గర పని చేసిన స్టాఫ్ అందరికీ ఒకేరకమైన సూచనలు ఇచ్చే వాళ్లం. ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థిని భవిష్యత్తు ఉపాధ్యాయులమైన మన చేసుత్లోనే ఉంది. ఆ విద్యార్థిని మనం ఏ స్థాయికి తీసుకుపోగలమనే నమ్మకంతో ఉపాధ్యాయులందరూ మనస్ఫూర్తిగా కష్టపడి పని చేసే వాతావరణం కల్పించాను. అలాగే ఈ విద్యా సంస్థల్లో తమ పిల్లలను చేర్పిస్తే వారి భవిష్యత్తుకు ఒక పునాది ఏర్పడుతుందని తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని కలిగించాం. ఇక్కడ ఉపాధ్యాయులను ఎంపిక చేసే విధానంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటాం. ఇక్కడి వాతావరణానికి సరైన వ్యక్తిగా ఉండాలి. ఉపాధ్యాయునిగా పని చేసేందుకు సామర్థ్యం ఉండాలని ఎంపిక చేసుకుంటాం. విద్యార్థులతో ఉపాధ్యాయుడు స్నేహ పూర్వకంగా ఉండాలనే వాతావరణం కల్పిస్తాం. ఒత్తిడితో కూడుకున్నది గాకుండా సాధారణమైన వాతావరణంలోనే పిల్లలకు చక్కగా చెప్పచ్చు అనేది రుజువు చేశాం.

ఐఐటి, నీట్ మోడల్కు ధీటుగా మన స్కూల్ ఉండడానికి కారణం?

కార్పొరేట్ సంస్థలు ఐదు, ఆరు తరగతుల్లోనే ఐఐటి, నీట్ వంటి పేర్లు పెట్టడం అది కేవలం ఎటువంటిదంటే ఇంగ్లీష్లో ఒక సామెత "The Old Wine but New Bottle" అని ఉంది. అంటే కొత్త సీసాలో పాత సారా.. అంటే వాళ్లు పాత దానికి కొత్త లేబుల్ వేసి అమ్మడం తప్పా లోపల ఏమీ ఉండదు. మన దగ్గర కొత్త లేబుల్ లేకుండానే చదువుల్లో ముందుకు దూసుకెళ్తున్నాం.

భవిష్యత్తులో ఒక యూనివర్సిటీ ఏర్పాటు చేసే ఆలోచన మీకు ఉందా?

పుల్లయ్య: భవిష్యత్లో యూనివర్సిటీ స్థాపించడం అనేది అనేక అంశాల మీద ఆధారపడి ఉంది. ముఖ్యంగా ఆర్థిక అంశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. మనమేదైనా పై స్థాయి మెట్టును ఎంచుకుంటే అందులో వెనుకంజ వేయకుండా ముందుకెళ్లాలి. మన దగ్గర శక్తి సామర్థ్యాలు ఉన్నాయా లేవా అనేది ముఖ్యం. అటు వంటి శక్తి సామర్థ్యాలు ఏర్పడినప్పుడు తప్పకుండా యూనివర్శిటీని స్థాపిస్తాను.

మీ అబ్బాయి సైతం విద్యా సంస్థల వైపు ఉండేందుకు కారణం?

పుల్లయ్య: మా అబ్బాయి మోహన్.. బీటెక్ అయిపోయిన తర్వాత వీసా కోసం ప్రయత్నం చేసి చేతికి అందే సమయంలో అతనిలో అతనే ఆలోచించి అక్కడికి వెళ్లడం కన్నా.. ఇక్కడే ఉండడం మంచిదని భావించి విద్యా సంస్థల వైపు దృష్టి సారించారు. అలా నా తర్వాత మోహన్ వచ్చారు. ఆ తర్వాత మోహన్ భార్య మమత ఆమె ఉస్మానియా యూనివర్సిటీలో గోల్డ్ మెడలిస్ట్, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, మా రెండో అబ్బాయి భూపేష్ ఇతని భార్య పావని ఇద్దరు సాఫ్ట్వేర్ రంగంలో మంచి జీతంతో ఉన్నారు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి ఇద్దరు మా విద్యా సంస్థల్లో భాగమయ్యారు. స్కూలు పెట్టిన పరిస్థితుల్లో అప్పుడు మాతమ్ముడు సుబ్బయ్య నాగార్జున డిగ్రీకాలేజీలో చదివారు. 1991లో ఇక్కడికివచ్చి సుబ్బయ్య, రమణసార్ మంచి సహకారం అందించారు. మాకు వచ్చిన పెద్ద ఆస్తి ఏంటంటే అందరికీ విద్యా సంస్థ మీద ఆసక్తి తప్పా వేరే ఉద్దేశం లేదు.

భవిష్యత్లో సౌత్ ఇండియాలోనే మంచి కాలేజీగా చూడవచ్చు అంటారా?

పుల్లయ్య: ఇంజనీరింగ్ కాలేజీలతో పాటు ఇనిస్టిట్యూట్స్కు మంచి భవిష్యత్తు ఉంది. ఎలాగంటే మనం చెప్పుకున్న పేర్లన్నీ ఉదయం లేచి నప్పటి నుంచి వారి ఆలోచన అంతా ఇనిస్టిట్యూట్స్ గురించి ఉంటుంది తప్పా వేరే ఆలోచన లేదు. రెండోది ఏమంటే ఇనిస్టిట్యూట్స్లో చేరినటువంటి వాళ్లకు వీలైనంత వరకు న్యాయం జరగాలనే ఉద్దేశం తప్పా వేరే లేదు. మా పిల్లలకు సైతం వారికి తగ్గ అర్హతలు ఉన్నాయి. కావున నేడు మారుతున్న సమాజానికి అనుగుణంగా దూసుకుపోయే సామర్థ్యాలు వారికి ఉన్నాయి. నేను కళాశాలలు పెట్టడానికి కారణం మా అబ్బాయి మోహన్ ప్రోత్సాహమే.

అధునాతన టీచింగ్ పద్ధతులు, సౌకర్యాలు ఎలా ఉన్నాయి?

పుల్లయ్య: కాలానుగుణంగా వచ్చే మార్పులకు, సాంకేతికంగా వచ్చే మార్పులకు అనుగుణంగా వాళ్లకి కళాశాల తీర్చిదిద్దడానికి సామర్థ్యత అలాగే శ్రద్ధ ఉంది. వీటన్నింటికి మించి స్నేహ పూర్వకమైన వాతావరణంలో నివసించడం చాలా ముఖ్యం. స్కూలు పెట్టినప్పుడు నుంచి జూనియర్ కాలేజీ వచ్చి నప్పుడు చాలా మంది మిత్రులు ఉన్నారు. స్కూల్ కొనసాగిస్తున్నప్పుడే చాలా ఇబ్బందిగా ఉంటుంది. అలాంటిది కాలేజీ పెట్టి ఇంకా ఎక్కువ ఇబ్బంది ఎందుకు పడతావు అన్నారు. అలాగే జూనియర్ కాలేజ్ నుంచి ఇంజనీరింగ్ కాలేజి పెట్టినప్పుడు ఇప్పుడు పడిన ఇబ్బంది సరిపోదా అంటున్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధి ప్రజాశక్తి



ఎంఏ.హఫీజ్‌ఖాన్ , మాజీ ఎమ్మెల్యే ,కర్నూలు

ప్రజల తరుపున వాస్తవాలను వెల్లడించే ప్రజాస్వామ్య వారధిగా ప్రజాశక్తి నిలుస్తోందని కర్నూలు మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ అన్నారు. 44వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ఆయన మాటల్లో.... నిత్యం ఏ మూలన ఏ అన్యాయం జరిగినా వెంటనే స్పందించి వార్తగా మారుస్తుంది. సమాజంలో జరిగే చీకటి కోణాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకొస్తుంది. ప్రజలను చైతన్యం చేసే కరదీపికగా ప్రజాశక్తి పని చేస్తోంది. దౌర్జన్యాలకు, దాడులకు ఏమాత్రం అదరక, బెదరక ప్రజలకు అండగా నిలుస్తుంది. పీడితజాతుల గొంతుగా మారి నినదిస్తుంది. సామాన్యుల కష్ట సుఖాల్లో తోడునీడగా ఉంటుంది. అవినీతి పరుల గుండెల్లో సింహస్వప్నమై నిలిచింది. మంచిని ప్రోత్సహిస్తూ చెడును చీల్చి చెండాడే సురకత్తి ప్రజాశక్తి. ఇలాంటి పత్రిక సమాజంలో ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యపడుతుంది. సమాజంలో అంతా సమానమే నని, కుల, మత, ప్రాంతీయ, లింగ బేధాలు లేని సమసమాజం రావాలన్నదే ప్రజాశక్తి ప్రధాన లక్ష్యంగా పని చేస్తుంది. విలువలకు ప్రతిరూపంగా పత్రిక నిలుస్తోందన్నారు. పత్రిక దినదినాభివృద్ధి సాధించి ప్రజలకు చేరువకావాలి.

1981 నుంచి పాఠకుడిని



డాక్టర్ శంకర్‌శర్మ, సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు

నిజాయితీగా, నిర్భయంగా , రాగద్వేశాలకు అతీతంగా ప్రజలపక్షాన నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురించే పత్రిక ప్రజాశక్తి. 1981 దినపత్రికగా వచ్చినప్పటి నుండి పాఠకుడిని. అప్పట్లో మెడికల్ విద్యార్థిగా గోల్డ్‌మెడల్ పొందిన నాది, డాక్టర్ సుధాకర్ ఫొటోలతో ప్రజాశక్తిలో వార్త వచ్చింది. ప్రధానంగా రాష్ట్రంలో అప్పట్లోనే గుర్తింపు పొందిన కర్నూలు మెడికల్ కళాశాలలో వామపక్ష ప్రజాతంత్ర విద్యార్థి సంఘంలో ఉన్నాం. వామపక్షప్రజాతంత్ర ఉద్యమ విస్తరణకు ఆరోజుల్లో మా వంతుకు కృషి చేశాం. పార్టీ వీవ్స్ కోసం పత్రిక ఉన్నట్లు కనబడినా ప్రజల సమస్యలను వెలికితీయడంలో, వాస్తవాల విశ్లేషణ చేయడంలో, ఊహాజనిత వార్తలు లేకుండా వార్తలు ప్రచురించే పత్రిక ప్రజాశక్తి ముందుంది. సంపాదకీయంలో , ప్రపంచ పరిణామాలను వివరించడంలో , లోతైన విశ్లేషణలు ఇవ్వడంలో ప్రజాశక్తికి ఏపత్రిక సాటిరాదు. సామాన్యుల సమస్యలను వివరణాత్మకంగా ప్రచురించే పత్రిక ఇతర పేరున్న పత్రికలతో పాటు సమానంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నా. ప్రజలు ఈపత్రికను ఆదరించాలని కోరుతున్నాను. అభివృద్ధికి సేవాదృక్పదంతో సహకరించాలి.



ప్రతిదీ పెండింగే.. పారేదెలా..

- ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తేనే ఉపయోగం

- సాగునీటి ప్రాజెక్టులపై పాలకులకు కొరవడిన చిత్తశుద్ధి

గుండ్రేవుల, రాయలసీమ ప్రాజెక్టులకు దీర్ఘకాలిక ప్రణాళిక పెద్ద బడ్జెట్‌తో కూడుకున్నవి. వాటి కంటే ముందుఉన్న ఆయకట్టును స్థిరీకరించుకోవడానికి తక్షణం యుద్ధ ప్రాతిపదికన ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టుల పెండింగు పనులను పూర్తి చేయాలి. అందులో కర్నూలు జిల్లాకు అత్యంత ప్రయోజనకరంగా ఉన్న తుంగభద్రపై ఆధారపడిన లోలెవల్‌కెనాల్ (ఎల్‌ఎల్‌సి)ని ఆధునీకరించాలి. మిగులు జలాల మీద ఆధారపడిన హంద్రీనీవా ఎత్తిపోతల ప్రాజెక్టు కాలువలను పూర్తి చేసి చెరువులను నింపే కార్యక్రమం చేయాలి. వేతవతి, హగరి లిఫ్టులను పూర్తి చేయాలి. గాలేరు-నగరి సృజలస్రవంతి (జిఎన్‌ఎస్‌ఎస్) పూర్తిచేస్తే బనకచర్ల రిజర్వాయర్ ద్వారా చిత్తూరు, తిరుపతి జిల్లాలకు గ్రావిటి ద్వారా నీరందించే అవకాశం ఉంది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ (ఎస్‌ఆర్‌బిసి) కు 25వ ప్యాకేజీ వైడనింగ్ పనులు పూర్తి కాలేదు. అది పూర్తయాతే 20 టిఎంసిల నీటిని తీసుకునే అవకాశం ఉంది. తెలుగుగంగ, ఎస్‌ఆర్‌బిసి, సోమశిలకు వెళ్లే కాలువలకు పూర్తిస్థాయిలో నీటిని అందించే అవకాశం ఉంది. ఎన్‌టిరామారావు తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు ప్రారంభించిన తెలుగుగంగ ప్రాజెక్టు పనులలకో కూడా అనేకచోట్ల పనులు పూర్తి కాలేదు.

భవిష్యత్తులో రూ.కోట్లు ఖర్చు చేసి రాయలసీమ ప్రాజెక్టు పూర్తి చేసినా, పోతిరెడ్డిపాడును ఆధునీకరించినా నీటిని వినియోగించడానికి కింద ఆయకట్టుకు నీరందించడానికి, చెరువులు నింపడానికి కాలువల పనులు పూర్తి చేయక పోతే వృథా అయ్యే అవకాశం ఉంది. కాలువలన్నీ పూర్తి చేస్తే రాయలసీమ ప్రాజెక్టుద్వారా మొత్తం ఆయకట్టుకు సాగుకు కావల్సిన నీటిని అందించే అవకాశం ఉంది. కాని ప్రస్తుతం రాయలసీమ ప్రాజెక్టుపై ట్రిబ్యునల్‌లో తెలంగాణా ప్రభుత్వం కేసు వేయడం వల్ల పనులు నిలిచిపోయాయి. రాయలసీమది అలా ఉంటే గుండ్రేవుల కూడా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జాయింట్ ప్రాజెక్టు దీనికి అనేక అడ్డంకులు ఎదురయ్యే అవకాశాలున్నాయి. మనకు కేటాయించిన నీటిని వాడుకోవాలన్నా కొన్ని ఇద్దిరి మధ్య సయోధ్య కుదురాల్సినవి ఉన్నాయి. నీటి వాటాను ఎపికి 69 శాతం, తెలంగాణాలకు 39శాతం కేటాయించాలని కెఆర్‌ఎంబి చెబుతోంది. కాని తెలంగాణ వాళ్లు అదికుదరదు సగం వాటా కావాలంటున్నారు. ఆర్‌డిఎస్‌నుంచి మనకు కేటాయించిన నాలుగు టిఎంసిలను వాడుకోవడానికి ఒక పక్క టెండర్లు పిలిచారు. గజిట్ నోటిఫికేషన్ రాలేదు. లేక పోయినా పరవాలేదు. పనులు చేయవచ్చని ఇరిగేషన్ అధికారులు అంటున్నారు. ఇలాంటి చిక్కు ముడులు , కోట్లు ఖర్చుచేసే ప్రాజెక్టుల పేరు చెప్పి పాలకులు కాలయాపన చేస్తున్నారు. మైనర్ ఇరిగేషన్‌కు తెలుగు రాష్ట్రాలకు 811 టిఎంసిలు కేటాయించారు. ఎపికి 599 టిఎంసిలు మైనర్‌ఇరిగేషన్‌కు ఇచ్చారు. అందులో మన ఉమ్మడి జిల్లా వాటా ఎంత ఎంత వినియోగిస్తున్నామో లెక్కలు లేవు... ముందుగా అక్కడక్కడా పెండింగులో ఉన్న పనులకు నిధులు కేటాయించి పూర్తి చేస్తే మరింత ఆయకట్టు పెరిగే అవకాశం ఉంది. రాయలసీమ జిల్లాలకు న్యాయం జరిగే అవకాశం ఉంది. ఇన్ని పెండింగు పనులలో ఒక్కో ఏడాది ఒకటి రెండయినా ఎంచుకుని పూర్తి చేస్తే కొన్ని ప్రాంతాలకయినా సమృద్ధిగా నీరందించవచ్చు. స్థానిక ప్రజాప్రతినిధులు , ఇరిగేషన్ అధికారులు వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవల్సిన ఆవశ్యకత ఎంతయినా ఉంది.

మనది టేలాండు స్టేట్ అంటారు. కృష్ణా, తుంగభద్ర నదులు నీళ్ల మనరాష్ట్రం తరువాత నేరుగా సముద్రంలో కలుస్తాయి. నదిపారే చిరవి రాష్ట్రం కావడం వలన ఇరిగేషన్ పరిభాషలో టేలాండు స్టేట్ అంటారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు తరువాత బచావత్ ట్రిబ్యునల్ తీర్పును కొంత మార్పు చేసింది. 40 యేళ్ల నుంచి వరద జలాలను డిసెంట్ ఆర్డర్‌లో లెక్కించి వాటాను నిర్ధారిస్తారు. కృష్ణనదిలో మిగులు వరద జలాలను 75 శాతం లెక్కించి మన రాష్ట్రం వాటాను నిర్ధారించింది బచావత్ ట్రిబ్యునల్, అదే బ్రిజేష్ కుమార్ కమిటీ మాత్రం 65 శాతానికి లెక్కించి ఆంధ్రప్రదేశ్ వాటాను నిర్ధారించింది. దీంతో మనకు నష్టం జరుగుతుంది. దీని వలన టేలాండ్ స్టేక్‌కు నష్టం అనేది నిపుణులు చెబుతున్నారు.

ఇలాంటి చిక్కుముడులు తొలిగిపోవాలంటే ఉన్నవారిలో నిపుణులైన ఇంజనీర్లు, లేదా రిటైర్డు ఇంజనీర్లతో ప్రభుత్వం ఒక కమిటి వేసి అధ్యయనం చేసి ప్రాధాన్యతా క్రమాన్ని ఎంచుకుని పూర్తి చేయాలి. సమస్యలన్నింటినీ పరిష్కరించాలి. అలాంటి చొరవ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి తీసుకోవాలి.

కర్నూలు జిల్లా చుట్టూ నీటి వనరులే. ఎగువన వేదవతి, తుంగభద్ర, దిగువన కృష్ణా, కుందూ నదులతో పాటు హంద్రీ, గాలేరు నదులు కూడా జిల్లాగుండా ప్రవహిస్తాయి. నీటి వనరులు పుష్కలంగా అందుబాటులో ఉన్నప్పటికీ పాలకుల చిత్తశుద్ధి లోపం కర్నూలు జిల్లాను ప్రతియేటా కరువు కాటకాలకు గురి చేస్తోంది. కర్నూలు జిల్లాలో మొత్తం 29,85,418 ఎకరాల సాగుకు అనువైన భూమి ఉంటే ఇందులో సాగునీటి వసతి ఉండే భూములు 8,97,955 ఎకరాలు మాత్రమే. అంటే జిల్లా విస్తీర్ణంలో సాగుకు యోగ్యమైన భూముల్లో 30 శాతం భూమికి మాత్రమే సాగునీటి వసతి ఉంది. మిగిలిన 70 శాతం భూమికి కూడా సాగు నీటిని అందించే అవకాశం ఉన్నప్పటికీ పాలకులు ఆ వైపుగా ఆలోచించడం లేదు. జిల్లాలో ఒక్క ఎకరా కూడా నీటి వసతి లేని మండలాలు, నియోజకవర్గాలు ఉన్నాయంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అవగతమవుతోంది. డోన్ నియోజక వర్గంలో మూడు మండలాలున్నాయి. ఒక్క మండలానికి కూడా సాగు నీటి వసతి లేని పరిస్థితి ఉంది. అలాగే పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాల్లోనూ పలు మండలాల్లో సాగునీటి వసతి లేని పరిస్థితి ఉంది. ప్రాజెక్టుల కింద స్థిరీకరించిన ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించినా కోడుమూరు నియోజకవర్గంలో దాదాపు అన్ని మండలాలకు సాగునీరు అందే పరిస్థితి ఉంది. తుంగభద్ర దిగువ కాలువ కింద స్థిరీకరించిన ఆయకట్టు ఏటేటా కుచించుకుపోయి ఇప్పుడు కేవలం 20 నుంచి 25 శాతం భూమికి మాత్రమే సాగునీరు అందుతున్న పరిస్థితి ఉంది. ఒక్క కెసి కెనాల్ కింద మాత్రమే స్థిరీకరించిన ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు అందుతోంది. మిగిలిన అన్ని ప్రాజెక్టులలోనూ 50 శాతం భూమికి కూడా సాగునీరు అందని పరిస్థితి ఉంది. ప్రాజెక్టుల వారీగా తీసుకుంటే జిల్లాలో సాగునీటి పరిస్థితి ఈ కింది విధంగా ఉంది.

(మిగతా వార్త 27వ పేజీలో..)

తుంగభద్ర దిగువ కాలువ

తుంగభద్ర దిగువ కాలువ కింద హాలహార్వి, హొళగుంద, ఆదోని, కౌతాళం, కోసిగి, మంత్రాలయం, పెద్దకడుబూరు, ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల, క్రిష్ణగిరి, సి.బెళగల్, కోడుమూరు, గూడూరు, కల్లూరు, కర్నూలు మండలాల్లో 1,51,134 ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టు ఉంటే ఇప్పుడు కేవలం 30 లేదా 40 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతోంది. దిగువనున్న కోడుమూరు, పాణ్యం నియోజకవర్గాల్లోని మండలాలకు ఒక్క ఎకరాకు కూడా సాగు నీరు అందని పరిస్థితి ఉంది. రాష్ట్ర సరిహద్దులోకి 724 క్యూసెక్కులు వస్తే దిగువ వరకు నీరందే పరిస్థితి ఉన్నా ఎగువన కర్నాటకలో ఏటా జరుగుతున్న జల చౌర్యంతో 300 క్యూసెక్కులకు మించి నీరు రాకపోవడంతో ఎల్‌ఎల్‌సి ఆయకట్టు పూర్తిగా కుంచించుకు పోయింది. తుంగభద్ర డ్యాం నుంచి ఆంధ్రప్రదేశ్ సరిహద్దు వరకు సమాంతర కెనాల్ ద్వారా కానీ, పైప్‌లైన్ ద్వారా కానీ నీటిని తీసుకువస్తే దిగువ కాల్వ కింద ఉండే ఆయకట్టుకు పూర్తిస్తాయిలో నీటిని అందించే పరిస్థితి వస్తుంది.

కెసి కెనాల్ ..

బ్రిటిష్ పాలకుల చొరవతో కడప-కర్నూలు కాలువ (కెసికెనాల్) రూపుదిద్దుకుంది. జిల్లాలోని కర్నూలు, నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా, పాములపాడు, వెలుగోడు, బండి ఆత్మకూరు, మహానంది, నంద్యాల, గోస్పాడు, శిరివెళ్ల, రుద్రవరం, ఆళ్లగడ్డ, చాగలమర్రి, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కోయిలకుంట్ల మండలాల్లో దాదాపు 2,69,956 ఎకరాలకు సాగునీరు అందుతోంది. కెసి కెనాల్‌లో స్థిరీకరించిన ఆయకట్టు 1,73,627 ఎకరాలు. బండి ఆత్మకూరు నుంచి దిగువన కడప వరకు శ్రీశైలం నీటితో సాగయ్యే కెసి ఆయకట్టుకు సమస్య లేకున్నా సుంకేసుల ద్వారా సాగయ్యే 33,000 ఎకరాలకు ప్రతియేటా సాగునీటికి సమస్యనే. సుంకేసులలో నిల్వ సామర్థ్యం లేకపోవడంతో తుంగభద్ర ఎండిపోగానే 0 నుంచి 120 కిమీ దాకా ఉండే



అయకట్టు అంతా సంక్షోభంలోకి వెళ్లే పరిస్థితి ఉంది. ఈ ఆయకట్టును పరిరక్షించేందుకు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టినా అది పూర్తిస్తాయిలో పని చేయకపోవడంతో కర్నూలు మండలంలోని ఆయకట్టు ముప్పును ఎదుర్కొంటోంది.

గురురాఘవేంద్ర ప్రాజెక్టు

తుంగభద్ర దిగువ కాలువకు 24 టిఎంసిల నీటిని కేటాయిస్తే అవి ఏనాడూ పూర్తిస్థాయిలో రాకపోవడంతో తుంగభద్ర దిగువ కాలువ స్థిరీకరించిన ఆయకట్టుకు ప్రత్యామ్నాయంగా గురురాఘవేంద్ర ప్రాజెక్టును రూపొందించారు. మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాలో దాదాపు 10 ఎత్తిపోతల పథకాలను చేపట్టి 5.37 టిఎంసిల నీటిని తుంగభద్ర నీటిని ఎత్తిపోసి 66 వేల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును రూపొందించారు.

ఎస్‌ఆర్‌బిసి

ఎస్‌ఆర్‌బిసి కింద పాణ్యం, బనగానపల్లె నియోజకవర్గాల్లో 1,55,638 ఎకరాలు స్థిరీకరించిన ఆయకట్టు ఉంది. 1,36,686 ఎకరాలకు సాగునీరు అందుతోంది. 25వ ప్యాకేజీ దగ్గర వైడనింగ్ పనులు పూర్తికాలేదు. పైనుంచి ఎక్కువ నీటిని వదిలితే కిందికి వెళ్లలేని పరిస్థితి ఉంది.

తెలుగుగంగ ప్రాజెక్టు

కర్నూలు జిల్లాలో తెలుగుగంగ కింద 1,14,500 ఎకరాలు స్థిరీకరించిన ఆయకట్టు ఉంది. శ్రీశైలం, నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో సాగునీటిని అందిస్తోంది. ఇన్నేళ్లయినా ఇప్పటికీ చాలాచోట్ల పెండింగు పనులు ఉన్నాయి. వాటిని పూర్తి చేస్తే తప్ప అనుకున్న లక్ష్యం నెరవేరని పరిస్థితి.

ఆర్‌డిఎస్ కుడికాలువ

కరువు ప్రాంతంలో చేపట్టే మరో కీలకమైన ప్రాజెక్టు. కోసిగి మండలం బొమ్మలాపురం గ్రామం నుంచి మొదలయ్యే ఈ కెనాల్ మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో 40వేల ఎకరాలకు సాగునీటిని అందించేలా ప్రాజెక్టును రూపొందించారు. ఇందుకోసం రూ. రూ.1985 కోట్లతో టెంటర్లను కూడా ప్రభుత్వం ఖరారు చేసింది.అయితే ఇక్కడ బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ప్రకారం ఇంకా గజిట్ పబ్లికేషన్ రాలేదు. ఎప్పటికీ వస్తుందో స్పష్టత లేదు. దీనికి హైలెవల్‌లో ఉన్నతాధికారులు చొరవ తీసుకుని పూర్తి చేయాలి.

ప్రతిదీ పెండింగే... పారేదెలా..

గాజులదిన్నె ప్రాజెక్టు

మధ్యతరహా ప్రాజెక్టుగా ఉండే గాజులదిన్నె ప్రాజెక్టు కింద గోనెగండ్ల, కోడుమూరు, క్రిష్ణగిరి, దేవనకొండ మండలాలలో 25,460 ఎకరాల స్థిరికరించిన ఆయకట్టు ఉంది. ఈ ప్రాజెక్టు నీటిని ఎక్కువగా కర్నూలు తాగునీటి అవసరాల కోసం మళ్లిస్తుండడంతో ఇటీవలి కాలంలో గాజులదిన్నె ప్రాజెక్టు కింద ఆయకట్టు నీటిని కేవలం తాగునీటి అవసరాల కోసమే అన్నట్లుగా తయారైంది. ఈ ప్రాజెక్టుటోకి హంద్రీనీవా సుజల స్రవంతి నుంచి 3 టిఎంసిల నీటిని మళ్లిస్తే కర్నూలు, ఎమ్మిగనూరు, కోడుమూరు, డోన్‌లలో తాగునీటి అవసరాలతో పాటు ఈ ప్రాంతం కింద స్థిరీకరించిన ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీరందించవచ్చు. హంద్రినీవా సుజల స్రవంతికి 110 కిలోమీటర్ల వద్ద తూము ఏర్పాటు చేసి హంద్రీకి నీటిని వదిలేందుకు ప్రభుత్వం వద్ద రూ.5.14 కోట్ల ప్రతిపాదనలతో నాలుగు టిఎంసిలకు పెంచేందుకు పనులు పూర్తి చేశారు. ఆనకట్ట ఎత్తును పెంచారు. కాని ముంపు బాధితులకు పరిహారం ఇవ్వకపోవడంతో నీటిని ఇంకా నిలువ చేసుకుని పరిస్థితి లేదు. గేట్ల ఆధునీకరణ పనులు పూర్తి కాలేదు. నీరు వృధాగా సముద్రం పాలవుతుంది.



గుండ్రేవుల రిజర్వాయర్

తుంగభద్ర నదిపై హోస్పేట నుంచి సుంకేసుల దాకా మరో ప్రాజెక్టు లేదు. సుంకేసుల వద్ద బ్యారేజి ఉన్నా దాని సామర్థ్యం 1.2 టిఎంసిలు మాత్రమే. తుంగభద్ర నదిలో ప్రవాహం తగ్గిపోయినప్పుడంతా కెసి కెనాల్ ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారుతుంది. సుంకేసులకు ఎగువన గుండ్రేవుల వద్ద 20 టిఎంసిల సామర్థ్యంతో ఓ రిజర్వాయర్ నిర్మిస్తే కెసి కెనాల్ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడంతో పాటు పశ్చిమ ప్రాంతంలో తాగు, సాగు నీటి సమస్యకు కొంత పరిష్కారం చూపుతుంది. ఇందుకోసం టిడిపి ప్రభుత్వం రూ.2,800 కోట్లతో డిపిఆర్ తయారుచేసి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వైసిపి ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టుకు సానుకూలత ప్రదర్శిస్తున్నా ఇప్పటిదాకా అడుగు ముందుకు పడకపోవడం ఆందోళన కలిగించే అంశం. అయితే ఇది పక్క రాష్ట్రం తెలంగాణతో ముడిపడి ఉన్న జాయింట్ ప్రాజెక్టు దానికి ఇరురాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉంటేనే ఇది పూర్తియ్యే అవకావం ఉంది. తెలంగాణలో తుమ్మిళ్ల, మరో పేరుతో లిఫ్టులు ఏర్పాటు చేసుకుంటున్నారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుత టిడిపి ప్రభుత్వం చొరవ తీసుకుని పూర్తి చేయాలి.

హంద్రీనీవా సుజల స్రవంతి

హంద్రినీవా సుజల స్రవంతికి సర్‌ప్లస్ వాటర్ (మిగులు జలాలు) వాడుతున్నాం. కరువు ప్రాంతం గుండా ప్రవహించే ప్రాజెక్టు. కర్నూలు జిల్లాలో నందికొట్కూరు, పాణ్యం, డోన్, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో 80 వేల ఎకరాలకు సాగునీటిని అందించేలా కర్నూలు జిల్లాకు ఈ ప్రాజెక్టును రూపొందించారు. 2012లో లాంఛనంగా ఈ ప్రాజెక్టు ప్రారంభమై ఇప్పటికి 11 యేళ్లు అవుతున్నా పంట కాల్వలు పూర్తికాని పరిస్థితి ఉంది. ఈ ప్రాజెక్టు కింద తక్షణం పంట కాల్వలను ఏర్పాటు చేస్తే కరువునివారణకు ఈ ప్రాంతంలో కొంత పరిష్కారం దొరుకుతుంది. అలాగే ఈ కాలువ గుండా ఉండే 106 చెరువులకు నీటిని మళ్లిస్తే ఈ ప్రాంతంలో సాగునీటితో పాటు తాగునీటి సమస్యకూ పరిష్కారం దొరుకుతుంది. చెరువులు నింపాలని ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఫలితంగా ప్రభుత్వం మొదటి దశ కింద 68 చెరువులను నింపేందుకు చేపట్టిన పనులు నత్తనడకన నడుస్తున్నాయి. యుద్ధప్రాతిపదికన ఈ చెరువులు పూర్తి కావాల్సి ఉంది. దీని కింద మైక్రోఇరిగేషన్ (సూక్ష్మ సేధ్యం) ద్వారా ఆరుతడి పంటలు వేస్తే 1,80,000 ఎకరాలు సాగు చేసే అవకాశం ఉంది.



తుంగభద్రకు సమాంతర వరద కాలువ

తుంగభద్రా నదిలో ఏటా సగటున 100 టిఎంసిల నీరు వృధాగా దిగువకు పోతోంది. నీటిని నిల్వ చేసుకునే ప్రాజెక్టులు లేకపోవడంతో నీరు వృధాగా దిగువకు పోతున్న పరిస్థితి ఉంది. కౌతాళం మండలం మేళిగనూరు వద్ద నుండి ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు, కోడుమూరు, పాణ్యం మీదుగా కొత్తపల్లి మండలం వరకు సమాంతర కాల్వను తవ్వితే ఈ ప్రాంతంలో ఉండే చెరువులకు నీటిని మళ్లించవచ్చు. అదనంగా ఈ కాలువ వెంట రిజర్వాయర్లను చేపడితే జిల్లాలో మరింత ఆయకట్టును అభివృద్ధి చేయవచ్చు. ఎపిఎస్ఆర్‌సి సాటిలైట్ సర్వేలోకేషన్ తీసుకుని అనుకూలతను బట్టి మనకు కావల్సిన చోట రిజర్వాయర్ నిర్మించవచ్చు. దీనిపై ప్రభుత్వం చొరవచూపాలి. కర్ణాటక ఆంధ్రసరిహద్దులో తమ్మిగనూరు ఆనకట్టనుంచి పంప్ చేసుకుని కావల్సిన రిజర్వాయర్‌కు నింపుకునే అవకాశం ఉంది. హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి, కెసి కెనాల్‌కు కూడా దీనిని నుంచి వాడుకోవచ్చు. ప్రస్తుతం తుంగభద్రలో సిల్టు పేరుకుపోయి హెచ్ఎల్‌సికి ఇచ్చే నీటి వాటాలో 10 టిఎంసిలు తగ్గిపోయింది. కెసి కెనాల్‌కు ఇచ్చే 10 టిఎంసిలను హెచ్ఎల్‌సికి ఇచ్చే పరిస్థితి ఏర్పడింది.

వేదవతి ప్రాజెక్టు

కరువు కాటకాలకు చిరునామాగా ఉండే ఆలూరు నియోజకవర్గంలో చేపట్టిన ప్రాజెక్టు, వేదవతి నది నుండి గూళ్యం వద్ద ఎత్తిపోతల పథకాల ద్వారా నీటిని తోడి హాలహార్వి, మొలగవల్లి రిజర్వాయర్‌లలోకి నీటిని పంపడం ద్వారా ఈ ప్రాంతంలో 80 వేల ఎకరాలకు సాగునీటిని అందించవచ్చు. ఈ ప్రాజెక్టు కింద హాలహార్వి, హోళగుంద, ఆలూరు, ఆదోని, కౌతాళం, చిప్పగిరి మండలా లకు సాగు, తాగు నీటిని అందించవచ్చు.

ఈ ప్రాజెక్టుకు కూడా ప్రభుత్వం రూ. 1942 కోట్లతో టెంటర్లు వేసి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పనులను కొత్త ప్రభుత్వం నిలిపివేయడం ఆందోళన కలిగించే అంశం.

రాయలసీమకు సమృద్ధిగా నీరందాలంటే....

- జి.విశ్వనాథం - రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



రాయలసీమ జిల్లాలలకు సమృద్ధిగా నీరంది పూర్తి ఆయకట్టు సాగులోకి రావాలంటే కర్ణాకట రాష్ట్రం పశ్చిమ కనుమలలో శరావతి నదిపై నిర్మించిన లింగనమక్కి డ్యాం నుంచి ఒక టెన్నల్ ఏర్పాటు చేస్తే సాధ్యమవుతుంది. అని రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.విశ్వనాథం తెలిపారు. ఆయన మాటలలో... ప్రజాశక్తి 44వ వార్సికోత్సవ సందర్భంగా జిల్లా సమగ్రాభివృద్ధిపై చర్చ నడుపుతున్నాం. కర్నూలు, రాయలసీమ జిల్లాల దుర్భిక్షం దూరం చేయడానికి ఎలాంటి ప్రాజెక్టులు నిర్మిస్తే సాధ్యమవుతుందని ప్రజాశక్తి ప్రతినిధి కోరగా ఆయన ఇలా స్పందించారు. టెన్నల్ ద్వారా తుంగ నదికి కలిపితే గ్రావిటీ ద్వారా తుంగభద్రలలో కలుస్తుంది. ఇది రెండు రాష్ట్రాలకు ఉపయోడపడే ప్రాజెక్టు .టెన్నల్ ఖర్చు తప్పమిగతా పెద్దగా ఖర్చు రాదు. అది రెండు రాష్ట్రాల మధ్య హైలెవల్‌లో చర్చించి అవగాహనతో మాత్రమే సాధ్యమవుతుంది. శివమొగ్గ ప్రారంతం కూడా సాలినా 500 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవుతుంది. వర్షాధారంపై ఆధారపడిన ఏరియా కాబట్టి ఆప్రాంతానికి కూడా సాగునీటిని ఇచ్చే అవకాశం ఉంది.

కర్ణాకట రాష్ట్రంలో ఏటా 2000 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవుతుంది. దాదాపు 2000 టిఎంసిలు అరేబియా సముద్రంలో కలిసి పోతుంది. మనం లింగనమక్కి డ్యాం దగ్గర టెన్నల్ నిర్మిస్తే దాదాపు 300 టిఎంసిలు రామలసీమకు ఉపయోగించవచ్చు. కనీసం 200 టిఎంసిలు తెచ్చుకున్నా తుంగభద్రడ్యాం నీటికంటే రెండింతలు అదనంగా నీరు వస్తుంది. అనంతపురం జిల్లాకు పూర్తిగా గ్రావిటీ ద్వారా నీటిని ఇచ్చే అవకావం ఉంది. రాయలసీమ అన్ని జిల్లాల్లో కొన్ని కాలువలు నిర్మించుకుంటే రాయలసీమ అంతా సశ్యశ్యామలం అవుతుంది. కర్ణాటక రాష్ట్రం నీటి ఆధారిత హైడ్రాలిక్ విద్యుత్తును ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. మన రాష్ట్రం సోలార్ పవర్ ఉత్పత్తి చేస్తుంది. కర్ణాటకకు సోలార్‌పవర్ తక్కువ ధరకు సరఫరా చేస్తామని ఒప్పందం చేసుకోవచ్చు. అనంతపురం ఏడాది సరాసరి 550 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదు అవుతుంది. కర్నూలు అయితే 650 మిల్లీమీటర్లు ఉంటుంది. కాబట్టి ఎండలు ఎక్కువగా ఉండటం వలన మనం సోలార్ పవర్ ఉత్పత్తి చేస్తున్నాం. ఒక వేల 200 టిఎంసిలు సాధించుకోగలిగితే ఒక్క అనంత పురం జిల్లాకు 40 నుంచి 50 టిఎంసిలకు పైగా గ్రావిటీ ద్వారా అందించవచ్చు. ఇది చాలా మంచి ప్రాజెక్టు ముఖ్యమంత్రి , కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చర్చించాలి. కేంద్రం నుంచి పర్యావరణశాఖ ఇంకా కొన్ని శాఖల అనుమతులు కావాలి. రెండు రాష్ట్రాలు హైలెవల్ చర్చలు జరగాలి. అప్పుడే సాకారం అవుతుంది.

ఎరువుల వ్యాపారంలో అగ్రస్థానం

రాయలసీమకే ఆదర్శం పసుపుల వ్యవసాయ సహకార సంఘం

ఏడాదికి రూ. 30 కోట్లు లావాదేవీలు -సెక్రెటరీ ఎడ్లపల్లి మురళీధర్ చౌదరి

రైతులకు సరసమైన ధరలకు ఎరువులను అందించి వ్యాపార పరంగా రాయలసీమలోనే అగ్రస్థానంలో పసుపుల వ్యవసాయ సహకార సంఘం నిలిచిందని ఆ సంఘం సెక్రటరీ ఎడ్లపల్లి మురళీధర్ చౌదరి అన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జులై వరకు రూ. 85 లక్షలు వ్యాపారం నిర్వహించిందని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.30 కోట్లు సంఘంగా వ్యాపారాన్ని నిర్వహించి రాయలసీమలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ప్రస్తుతం రైతుల వ్యవసాయానికి ఉపక్రమించిన నేపథ్యంలో 26 రకాల ఎరువులను రైతులకు అందుబాటులో ఉండేలా గోడౌన్లలో స్టాక్



ఉంచామన్నారు. ధాన్యాన్ని వర్షం నుంచి పరిరక్షించుకోవడానికి టార్పలిన్ పట్టాలు కూడా విక్రయించేందుకు అందుబాటులో ఉంచామన్నారు. సూపర్ మార్కెట్ ద్వారా అన్ని రకాల నిత్యావసర సరుకులను రైతులకు చౌకగా అందిస్తున్నామన్నారు. త్వరలో లాకర్లు గోల్డ్ లోన్లు రైతులకు పాన్ కార్డులు మీసేవ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటాయన్నారు. నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా రూపంలో రూ. 6.42 లక్షలు ఏడాదికి సహకార సంఘానికి ఆదాయం చేకూరుతోందన్నారు. సూపర్ బజార్లు కలిగి ఉన్న సహకార సొసైటీలో కూడా రాయలసీమ స్థాయిలో తమదే మొదటి స్థానంలో ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలతో ప్రజలకు రైతులకు అన్ని విధాల సహకారాన్ని అందజేయడం మే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

వార్తలను వార్తలుగా రాసే పత్రిక

ప్రజాశక్తి దినపత్రిక వార్తలను వక్రీకరించకుండా వార్తలుగా ఇస్తుంది. ఇతర పత్రికల మాదిరిగా కమర్షియల్ ధోరణితో కాకుండా పేదలు, కార్మికుల పక్షాన నిలడడే పత్రిక. అవసరాల కోసం స్థాండు మార్చుకోకుండా న్యూస్‌ను న్యూస్‌గా ఇస్తున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అన్నిరంగా వార్తను ఇవ్వగలుతున్నారు. ఒక నిబద్ధతతో నడుస్తున్న ప్రజాశక్తి పాఠకునిగా నేను గర్వపడుతున్నా. మరింత ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని అభివృద్ధిపథంలో నడవాలని కాంక్షిస్తున్నాను. 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తికి, సిబ్బంది, యాజమాన్యానికి శుభాకాంక్షలు.



-లింగేశ్వర్‌రెడ్డి, నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్, కర్నూలు.



శ్రమజీవుల వాణి ప్రజాశక్తి

శ్రమజీవుల వాణి ప్రజాశక్తి దినపత్రిక. ప్రజాశక్తి దినపత్రిక పీడిత ప్రజల సమస్యలకు పరిష్కార మార్గంగా నిలుస్తోంది. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో దోపిడి వర్గ విధానాలకు వ్యతిరేకంగా, దోపిడికి గురయ్యే వర్గాల పక్షాన నిలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారానికి దిక్సూచి ప్రజాశక్తి. రైతాంగ పరిస్థితులు వారి బాధలు, ఉద్యోగ సమస్యలు, ఉద్యోగులపై ప్రభుత్వ నిర్బంధ కాండలకు వ్యతిరేకంగా వారి హక్కుల కోసం పోరాడుతోంది. దళితులు, గిరిజనులు మహిళల సమస్యలపై ఎలుగెత్తి చాటే పత్రిక ప్రజాశక్తి. రాగ ద్వేషాలకతీతంగా ప్రజా పక్షపాతిగా పీడిత ప్రజలకు నిరంతరం కృషి చేస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.దినదినాభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షిస్తున్నాను. **-సురేష్,ఎజిఎం, శ్రీ చైతన్య స్కూల్స్**

ప్రజల పక్షాన నిలబడే పత్రిక



నిత్యం ప్రజల పక్షాన నిలబడుతూ వారి సమస్యలను ప్రభుత్వం ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజాశక్తి ముందుంటుంది. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ అభివృద్ధిలో భాగంగా 44 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రజాశక్తికి 44 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-డాక్టర్ చంద్రశేఖర్, కార్డియాలజిస్టు, కర్నూలు హార్ట్అండ్‌బ్రెయిన్ హాస్పిటల్



ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను. సమాచారాన్ని అందవేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని కోరుకుంటున్నాం. ప్రజాశక్తి యాజమాన్య ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాశక్తి ప్రజలకు మరింత చేరువ కావాలి. 44 ఏళ్ల చరిత్రలో అనేక రకాలుగా అభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతున్న పత్రిక ప్రజాశక్తిపత్రిక. వాస్తవాలను ముద్రిస్తూ సకాలంలో ప్రజల ముంగిట ఉంటూ, ప్రజా చైతన్యానికి కరదీపికగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ.. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తి పత్రికలో పని చేసే సిబ్బందికి, విలేకరులకు హృదపూర్వక శుభాకాంక్షలు.

-చంద్రశేఖర్, ఎక్సెల్ నీట్ అకాడమీ, కర్నూలు



ప్రజాశక్తి దినదినాభివద్ధి చెందాలి

44 ఏళ్ల చరిత్రలో అనేక రకాలుగా అభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతున్న పత్రిక ప్రజాశక్తి దిన పత్రిక. వాస్తవాలను ముద్రిస్తూ సకాలంలో ప్రజల ముంగిట ఉంటూ, ప్రజా చైతన్యానికి కరదీపికగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ.. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తి పత్రికలో పని చేసే సిబ్బందికి, విలేకరులకు హృదపూర్వక శుభాకాంక్షలు.

డాక్టర్ పి.సుధాకర్ రావు-సుశీల నేత్రాలయ

వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి సమాచారాన్ని అందవేస్తూ మరింత చేరువ కావాలని కోరుకుంటున్నాం. 44 ఏళ్ల చరిత్రలో అనేక రకాలుగా అభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతున్న పత్రిక ప్రజాశక్తి . జాతాయ, అంతర్జాతీయ వార్తలను అనునిత్యం సేకరిస్తుంది. దిన పత్రిక ప్రపంచ స్థాయిలో జరుగుతున్న సంఘటనలను విశ్లేషణాత్మకంగా వ్యాసాలు ఇస్తుంది. ప్రజాశక్తిలో పని చేసే సిబ్బందికి, విలేకరులకు హృదపూర్వక శుభాకాంక్షలు.

మహేశ్వర రెడ్డి, మేడికవర్ హాస్పిటల్స్,కర్నూలు



ప్రజా చైతన్య కరదీపిక

- పాలకుర్తి తిక్కారెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు



ప్రజలను నిరంతరం చైతన్య పరిచే పత్రిక ప్రజాశక్తి. ప్రజల కష్టాలు, నష్టాలను బేరీజు వేసి పాలకుల దృష్టికి తెచ్చేలా వార్తలు ఉంటాయి. ప్రజల పక్షాన, పేదలు, కార్మికులు, విద్యార్థి, యువజన రంగాల వారి పక్షాన పని చేస్తోంది. నిజాయితీగా, నిర్భయంగా , రాగద్వేశాలకు అతీతంగా ప్రజలపక్షాన నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురించే పత్రిక ప్రజాశక్తి. సంపాదకీయంలో , ప్రపంచ పరిణామాలను వివరించడంలో , లోతైన విశ్లేషణలు ఇవ్వడంలో ప్రజాశక్తికి ఏపత్రిక సాటిరాదు. సామాన్యుల సమస్యలను వివరణాత్మకంగా ప్రచురించే పత్రిక ఇతర పేరున్న పత్రికలతో పాటు సమానంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నా. ప్రజాశక్తి లాంటి పత్రిక సమాజానికి ఎంతో అవసరం. పాఠకులు, ప్రజలు అదరించి ముందుకు తీసుకెళ్లాలి.

ప్రజల వాణి ప్రజాశక్తి



శాస్త్ర, సాంకేతిక అంశాలలో ప్రజలను చైతన్య పరుస్తుంది. ప్రజల వాణి ప్రజాశక్తి దినపత్రిక. ప్రజాశక్తి దినపత్రిక పీడిత ప్రజల సమస్యలకు పరిష్కార మార్గంగా నిలుస్తోంది. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో దోపిడి వర్గ విధానాలకు వ్యతిరేకంగా, దోపిడికి గురయ్యే వర్గాల పక్షాన నిలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారానికి దిక్సూచి ప్రజాశక్తి. రైతాంగ పరిస్థితులు వారి బాధలు, ఉద్యోగ సమస్యలు, ఉద్యోగులపై ప్రభుత్వ నిర్బంధ కాండలకు వ్యతిరేకంగా వారి హక్కుల కోసం పోరాడుతోంది. దళితులు, గిరిజనులు మహిళల సమస్యలపై ఎలుగెత్తి చాటే పత్రిక ప్రజాశక్తి.దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.దినదినాభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షిస్తున్నాను.

-డాక్టర్ ఎస్‌వి.చంద్రశేఖర్ ,ఎండి, జెమ్‌కేర్ కామినేని, కర్నూలు.



ప్రజల పక్షాన నిలబడే పత్రిక

విశ్లేషణాత్మక కథనాలురాసే పత్రిక, శ్రామిక ప్రజలు, ఉద్యోగుల పక్షపాతి ప్రజాశక్తి. నిత్యం ప్రజల పక్షాన నిలబడుతూ వారి సమస్యలను ప్రభుత్వం ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజాశక్తి ముందుంటుంది. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ అభివృద్ధిలో భాగంగా 44 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రజాశక్తికి 44 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-డాక్టర్ హేమంత్, న్యూరాలజిస్టు

వాస్తవాల ప్రతిబింబం ప్రజాశక్తి



వాస్తవాలకు ప్రతిబింబంగా ప్రజాశక్తి నిలుస్తుంది. ఎలాంటి ఒడిదుడుకులకు బెదరకుండా వాస్తవాలను నిక్కచ్చిగా రాసే పత్రిక మరింత అభివృద్ధి చెందాలి. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ప్రజాస్వామ్యాని కి బావుటా అవుతోంది. ప్రజాశక్తి మరెన్నో వార్షికోత్సవాలు జరుపుకోవాలి. సిబ్బందికి, విలేకరులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-డాక్టర్ సురేంద్రబాబు, న్యూరాలజిస్టు.



ప్రజాశక్తి అంచలంచెలుగా ఎదగాలి

పి.నిర్మల శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్

విద్యార్థి ,యువజన, మహిళ ,కార్మిక కర్షక ఉద్యోగులకు, ప్రజాశక్తి సిబ్బందికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రజాశక్తి చందాలదారులుగా చేరి ప్రజాశక్తిని ఆదరించాలి. ప్రజాశక్తి అంచలంచెలుగా ఎదిగి ప్రజల ఆదరాభిమానాలను పొందాలని మనసారా కోరుకుంటున్నా.

ప్రజాశక్తికి శుభాకాంక్షలు




ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో సమాజంలోని ప్రజల సమస్యలను వెలికితీస్తూ ఒక దిక్సూచి లా పని చేస్తుంది. ప్రజాశక్తి నిరంతరం ప్రజలతో ఉంటూ దాదాపు 44 సంవత్సరాలు కొనసాగడం చాలా గొప్ప విషయం. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తి పత్రికలో పని చేసే సిబ్బందికి, విలేకరులకు హదపూర్వక శుభాకాంక్షలు.

-డాక్టర్ ఆది మూలపు సతీష్, (డైరెక్టర్) మైపర్ కాలేజ్, కర్నూలు

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

నగర ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు...

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి | శ్రీ టి.జి.భరత్ గారు పరిశ్రమల శాఖ మంత్రి | శ్రీ బస్తిపాటి నాగరాజు గారు ఎంపి., కర్నూలు. | శ్రీమతి గౌరు చరితరెడ్డి గారు ఎమ్మెల్యే, పాణ్యం. | శ్రీ బొగ్గుల దస్తగిరి గారు ఎమ్మెల్యే, కొడుమూరు. | శ్రీ బి.వై.రామయ్య గారు మేయర్, నగరపాలక సంస్థ, కర్నూలు. | శ్రీ పి.రంజిత్ బాషా గారు ఐ.ఎ.ఎస్ జిల్లా కలెక్టర్, కర్నూలు. | శ్రీ పి.వి.రామలింగేశ్వర్ గారు కమిషనర్ (ఎఫ్.ఎ.సి), కె.ఎం.సి., కర్నూలు.

శ్రీమతి ఐ.సధ్య గారు డి.సి.పి., ఇన్‌చార్జ్, కె.ఎం.సి, కర్నూలు. | శ్రీమతి కె.శశిలత గారు ఎ.సి.పి-1, కర్నూలు. | శ్రీ ఎస్.రగంస్వామి గారు ఎ.సి.పి-2, కర్నూలు.

- భవనాలను క్రమబద్ధీకరించు కుందాం - నగరాభివృద్ధికి పాటు పడుదాం.
- మొక్కలను నాటుదాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం - ఆహ్లాదాన్ని పంచుదాం.
- ఆక్రమణలను నివారిద్దాం - నగర సౌందర్యానికి సహకరిద్దాం.


    

శ్రీ పి.సబ్రీష్ గారు టి.పి.ఎస్, కర్నూలు. | శ్రీ ఇ.దామోదర్ గారు టి.పి.ఎస్, కర్నూలు. | శ్రీ మస్రత్ అలిఖాన్ గారు టి.పి.బి.ఒ., కర్నూలు. | శ్రీమతి పి. మంజులమ్మ టి.పి.ఎస్, కర్నూలు. | శ్రీ హెచ్.కె.ఎన్.జి మేగశ్యామ్ టౌన్ సర్వేయర్, కర్నూలు.

పట్టణ ప్రణాళిక విభాగం - నగర పాలకసంస్థ , కర్నూలు.

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

నగర ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు...

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి | శ్రీ టి.జి.భరత్ గారు పరిశ్రమల శాఖ మంత్రి | శ్రీ బస్తిపాటి నాగరాజు గారు ఎంపి., కర్నూలు. | శ్రీమతి గౌరు చరితరెడ్డి గారు ఎమ్మెల్యే, పాణ్యం. | శ్రీ బొగ్గుల దస్తగిరి గారు ఎమ్మెల్యే, కొడుమూరు. | శ్రీ బి.వై.రామయ్య గారు మేయర్, నగరపాలక సంస్థ, కర్నూలు. | శ్రీ పి.రంజిత్ బాషా గారు ఐ.ఎ.ఎస్ జిల్లా కలెక్టర్, కర్నూలు. | శ్రీ పి.వి.రామలింగేశ్వర్ గారు కమిషనర్ (ఎఫ్.ఎ.సి), కె.ఎం.సి., కర్నూలు.

ఆర్.ఓ -1, **ఆర్.ఓ -2,**

ఆర్.ఐ లు :

టి.అబ్దుల్ వాజిద్, ఎస్.మన్సూర్ బాష, జి.శ్రీకాంత్, పి.సాదిక్, హుస్సేన్, జి.సుహైల్ అహ్మద్, ఆర్.రాజు, కె.ఎం.డి.ఖలీలుర్ రహిమాన్

రెవెన్యూ విభాగం - నగరపాలక సంస్థ కర్నూలు.

వైద్య రంగంపై సమగ్ర సమీక్ష అవసరం

- ప్రజారోగ్య వేదిక నాయకులు బిఎల్ఎన్.ప్రసాద్‌శర్మ



ప్రజాశక్తి-ప్రత్యేక ప్రనిధి కర్నూలు

'వైద్యం సామాన్యునికి అందుబాటులో ఉండాలి. పెరిగిన టెక్నాలజీ దృష్ట్యా అధునాతన సాంకేతిక పరికరాలను ప్రభుత్వ ఆస్పత్రులతో ప్రభుత్వమే కొని ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానం, కేంద్రం ప్రభుత్వ తెచ్చిన వెల్‌సెంటర్స్ పద్ధతిని పటిష్టంగా అమలు చేయాలి. ఫారిన్ తరహాలో రెఫరల్ సిస్టమ్ రావాలి. వైద్యం పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి. అన్నింటిని మించి వైద్య రంగంపై సమగ్ర సమీక్ష చేయాలి. ఇవన్నీ అమలు కావాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యానికి బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలి.' అని కర్నూలు ప్రజారోగ్య వేదిక నాయకులు బిఎల్ఎన్.ప్రసాద్‌శర్మ పేర్కొన్నారు. ఆయన మాటల్లో...

ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాలు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయి. ప్రధానంగా మందులు ఉండటం లేదు. సిబ్బంది నియామకాల్లేవు. సీజనల్ వ్యాధులు బాగా పెరుగుతున్నాయి. తగిన మందులు లేవు. వైద్యులు, నర్సులు, సబ్‌స్టాఫ్ చేస్తున్న కృషికి సపోర్టుగా మందులు, పరికరాలు అందుబాటులో ఉంచాలి. బీపీ ఆపరేటర్లు, ఇసిజి మిషన్లు లేవు. ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో వైద్యం చేసే వారి నుంచి పైకి రెఫర్ చేసే సిస్టమ్ సరిగ్గా లేదు. మొబైల్, సూపర్ స్పెషాలిటీ సౌకర్యం కల్పించాలి. విజిట్స్ పెట్టాలి. ప్రత్యేక క్లీనిక్ నడపాలి. నెలకు ఒక సారి సర్జన్, ఫిజీషియన్ విజిట్ చేయాలి. ఇలాంటి స్థాయి వైద్యులు లేని చోట తప్పక నియమించాలి. జిల్లాలో రక్తహీనత పెరిగింది. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి. మహిళలకు ప్రత్యేకించి రాపిడ్ టెస్టులు చేపించాలి. రక్తంలో హిమోగ్లోబిన్ సరైన స్థాయిలో ఉండేలా చూడాలి. ప్రభుత్వ వైద్యం బలోపేతానికి రిటైర్డ్ వైద్యులతో కమిటీ ఏర్పాటు చేయాలి. కలెక్టర్లు, నిష్ణాతులైన వైద్యులతో కమిటీ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ వైద్యశాలలో ఎమర్జెన్సీ, క్యాజువాలిటీలో ఐదు రకాల సౌకర్యాలు ఉండాలి. సర్జికల్, మెడికల్, గైనిక్, సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలతో పాటు డిఎం స్థాయి వైద్యాధికారి పర్యవేక్షణ ఉండాలి. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పడకలకు తగిన సిబ్బంది లేరు. ప్రధానంగా ఎమర్జెన్సీలో యుద్ధప్రాతిపదికన సౌకర్యాలు కల్పించాలి. తమిళనాడు, కేరళ తరహాలో మారుమూల ప్రాంతాలకు కూడా వైద్యం అందించేలా యంత్రాంగం ఉండాలి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వైద్యరంగంలో మార్పులు రాకూడదు. స్థిరమైన విధానం ఉండాలి. టిబి వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారు. పౌష్టికాహార లోపం, ఆ జబ్బు వచ్చిన వారిపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల తగ్గడం లేదు. ప్రయివేటు వైద్యశాలలో ఆరోగ్యశ్రీ సేవలు బాగునప్పటికీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో అవినీతి పెరిగింది. దానిని అరికట్టాలి. ప్రభుత్వం కంటి వైద్యంపై ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలి. హిమోఫిలియా మందులు అందుబాటులో ఉంచాలి. వలసలు వెళ్లే వారి దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి వారికి మందులు అందించాలి. మారిన కాలంలో గుండె జబ్బులు, బీపీ, షుగర్ లాంటి జబ్బులు దరిచేరకుండా ఉండాలంటే వ్యాయామం, పౌష్టికాహారం, రోగ నివారణ చర్యల మీద అవగాహన పెంచుకోవాలి. వైద్యం కంటే ముందస్తు చర్యలు తీసుకోవడం ఉత్తమం. ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పౌష్టికాహార వస్తువులను పంపిణీ చేయాలి.

వైద్యం మానవుని జీవన సరళీలో ప్రధానంగా మారింది. గతంతో పోలిస్తే వైద్యులపై ఆధారపడే జనాభా పెరిగింది. శ్రమతగ్గడం, టెక్నాలజీ పెరిగి వృత్తిపరంగా ఒత్తిడి పెరగడం పౌష్టికాహార లోపం, ఆహారంలో మార్పులు ప్రధాన కారణం. వెయ్యి మందికి ఒక డాక్టర్ ఉండాలని గతంలో డబ్ల్యుహెచ్ఓ చెప్పింది. హాలోపతి, హోమియోపతి, ఆయుర్వేదం లేదా ఆయుష్, యునాని ఇతర ప్రభుత్వం గుర్తించిన వైద్యం, వైద్యులు అందుబాటులో ఉన్నారు. ప్రపంచీకరణ తర్వాత ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తగ్గింది. ఫ్యామిలీ డాక్టర్ విధానం ఉండాలి. ఎవిడెన్స్ మెడిషన్ పద్ధతి అనేది వచ్చింది. ఒక డాక్టర్ దగ్గరకు రోగి వచ్చినప్పుడు పూర్వాపరాలు, జీవన శైలి తెలుసుకోవాలి. అది తగ్గింది. 90 శాతం మంచి వైద్యం అందిందే వైద్యులు వచ్చారు. వ్యాపార ధోరణి ఉన్నా రోగికి మేలు చేయాలనే చూస్తున్నారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ పెరిగింది. ప్రభుత్వం దానిని కొనలేని స్థితిలో ఉంది. పెట్టుబడిదారులు కొంటున్నారు. రోబోటిక్ యంత్రాలు వచ్చాక ఆధిపత్య వైద్యం పెరిగింది. గతంలో సోషల్ ఓరియంటేషన్ పద్ధతి ఉండేది. సామాజిక దృక్పథం, ఛారిటీలతో నడిచే వైద్యకేంద్రాలకు గుర్తింపు పోయింది.
ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీని ఉపయోగించాలి. ప్రభుత్వ వైద్యశాలలను పటిష్ట పరచాలి. ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ద్వారా ప్రివెంటివ్, ప్రమోషన్ గుండెకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలి. వెల్‌నెస్ సెంటర్స్ పద్ధతిని కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రధానంగా ఆరోగ్యానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలి. ప్రయివేట్, కార్పొరేట్ వైపు ఆస్పత్రులు వెళ్లాయి. వైద్య ఖర్చులు పెరిగాయి. భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రయివేట్ ఆస్పత్రులపై ప్రభుత్వ పర్యవేక్షణ ఉండాలి. ఫారిన్ తరహాలో రెఫరల్ సిస్టమ్‌ను తీసుకురావాలి. మందులు సామాన్యులకు ఉచితంగా ఇవ్వాలి. రోగనిరోధక చర్యలు చాలా ముఖ్యం. వచ్చిన రోగికి ప్రథమంగా చికిత్స చేయాలి. వైద్యం పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన పెంచాలి. డయాబెటిక్ మందుల ధరలు తగ్గించాలి. మూడు నెలలకు వచ్చే మందులకు రూ.2500 దాకా ధర ఉంది. వాటిని రూ.5 నుంచి 600లకు తగ్గించాలి.

కర్నూలు జిల్లాలో 35 పీహెచ్సీ కేంద్రాలు, కోడుమూరు ఎమ్మిగనూరు పత్తికొండ మూడు కో లోకేటెడ్ కేంద్రాలు, జిల్లాలో అర్బన్ హెల్త్ కేంద్రాలు 28 వాటిలో కర్నూలు 18 ఆదోని ఆరు ఎమ్మిగనూరు నాలుగు. జిల్లాలోని పీహెచ్సీ కేంద్రాలలో మూడు వైద్యుల పోస్టులు, అర్బన్ హెల్త్ కేంద్రాలలో ఆరు వైద్యుల పోస్టులు ఖాళీలు ఉన్నాయి.

పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి

- జిల్లా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి
- విద్యారంగ రూపురేఖలు మారుస్తా
- కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

తనపై అత్యంత విశ్వాసం ఉంచి తనను ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రజాశక్తితో ముఖాముఖిగా మాట్లాడారు...

ఎంపీగా గెలిచేందుకు మీకు దోహదపడిన ప్రధాన అంశాలు ఏమిటి?

ఎంపీ : నేను ఓ సామాన్య ఎంపీటీసీ మెంబర్‌గా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించాను. ప్రజలు నేడు నాకు ఏకంగా ఎంపీగా విజయాన్ని అందించారు. ప్రధానంగా టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజల్లో తీవ్ర ప్రభావం చూపింది. గత ప్రభుత్వం తాము ఏమి చేసినా చెల్లుతుంది అని ధోరణిలో నిరంకుశంగా వ్యవహరించింది. ప్రజా ఆగ్రహానికి గురయింది. అభివృద్ధిని విస్మరించి కేవలం సంక్షేమ పథకాల పేరుతో ప్రజల సొమ్మును పప్పులు, బెల్లాల్లా పంచిపెట్టి రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారు. రాష్ట్రంలో 13 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారు. ప్రతి తలపై రూ.2.20 లక్షల అప్పు మోపి వెళ్ళారు. ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకున్నారు. అందుకే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని ఛీ కొట్టారు. 164 సీట్ల మెజారిటీని మా కూటమికి అందించారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో 2024 ఎన్నికలు ఫలితాలు ఓ చరిత్రగా నిలుస్తాయి.

కర్నూలు పార్లమెంటు పరిధిలో మీ ప్రణాళికలు ఏమిటి?

ఎంపీ : కర్నూలు అంటేనే కరువు, వలసలకు నిలయం. ఏదైనా విద్యార్థికి కర్నూలు దేనికి నిలయం అని ప్రశ్న వేస్తే ఆ విద్యార్థి కూడా సమాధానం ఇదే చెప్తాడు. అత్యంత వెనుకబడిన పార్లమెంటు, అత్యధిక జనాభా కలిగిన పార్లమెంటు కూడా కర్నూలే. ప్రచార పర్వంలో భాగంగా చంద్రబాబు నాయుడు సమక్షంలో అనేక సభలకు నేను స్వయంగా హాజరయ్యాను. అనేకమార్లు జిల్లాలోని పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల గురించి ప్రస్తావించాము. కరువును పారద్రోలాలి అంటే జిల్లాలో వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణ పనులను పూర్తి చేయాలి. జిల్లాలో సారవంతమైన నేలలున్నా సాగునీరు లేక వెలవెల బోతున్నాయి. మంచినీటికి తుంగభద్ర పెట్టింది పేరు. తుంగపానం గంగా స్నానం అన్న నానుడి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో జలవనరుల శాఖ మంత్రిని కూడా కలిసి విన్నవించాం. పోలవరానికి నిధులు కూడా సాధించాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా నన్ను గుర్తించి కేంద్రంతో జల వనరుల అభివృద్ధికి పాటుపడాలన్నీ ప్రత్యేక బాధ్యతను నాపై విశ్వాసం ఉంచి అప్పగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లాకు నిధులు రాబట్టి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తా.

విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం ఎలాంటి కృషి చేయబోతున్నారు?

ఎంపీ : ముఖ్యమంత్రి చంద్రబాబుకు విద్యారంగం వ్యవస్థపై ప్రత్యేక ప్రణాళిక దృష్టి పెంచారు. జిల్లాలో అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటి డిఎం, రాయలసీమ యూనివర్సిటీలు ఉన్నాయి. వీటి అభివృద్ధికి తప్పకుండా నా వంతు కృషి చేస్తాను. జిల్లాలో ఉర్దూ యూనివర్సిటీని ట్రిపుల్ ఐటి డిఎంను తీసుకువచ్చిందే తెలుగుదేశం పార్టీ. గత ప్రభుత్వం యూనివర్సిటీల అభివృద్ధిని గాలికి వదిలేసింది. నాడు నేడు పేరుతో అధోగతిపాలు చేసింది. ప్రస్తుతం కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ మేమే అధికారంలో ఉన్నాం. యూనివర్సిటీల అభివద్ధి కోసం నిధులను భారీ ఎత్తున సమీకరించి అభివృద్ధికి కృషి చేస్తాం. ఆదర్శ యూనివర్సిటీలుగా తీర్చిదిద్దుతాం. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వ నిధులు రాబట్టేందుకు యూనివర్సిటీల అభివృద్ధి కొరకు కేంద్ర విద్యా శాఖ మంత్రిని కూడా కలిసి చర్చించాను. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే తొలి సంతకం ఉద్యోగ నియామకాల దస్త్రంపై చేసిన విషయం తెలిసిందే. ఇదీ నిరుద్యోగ వ్యవస్థ నిర్మూలనపై ముఖ్యమంత్రికి ఉన్న నిబద్ధత.

జిల్లాలో నూతన పరిశ్రమల కోసం ఎలాంటి కృషి చేయనున్నారు?

ఎంపీ : రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెద్ద ఎత్తున కనిపిస్తోంది. గత ప్రభుత్వం ఎలాంటి ఉద్యోగ అవకాశాలు చూపకుండా అరచేతిలో స్వర్గం చూపించింది. నిరుద్యోగులను ఉత్తుత్తి హామీలతో మభ్యపెట్టింది. నిరుద్యోగ నిర్మూలన కోసం చంద్రబాబు నాయుడు దగ్గర నిర్దిష్ట ప్రణాళికలు ఉన్నాయి. అందులో భాగంగానే జిల్లా నుండి నేరుగా పరిశ్రమల శాఖ మంత్రిని ఏర్పాటు చేశారు. ఇప్పటికే జిల్లా పరిశ్రమల అభివృద్ధి గురించి ప్రాథమిక చర్చ సాగింది. భవిష్యత్తులో వీలైనన్ని పరిశ్రమలను జిల్లాకు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తాం.

జిల్లా కేంద్ర హాస్పిటల్‌ను ఎయిమ్స్ తరహాలో అభివృద్ధికి అప్‌గ్రేడ్ చేయడానికి చర్యలు తీసుకుంటారా?

ఎంపీ కర్నూలు ఏర్పడినప్పటినుంచి నాటి జనాభాకు అనుగుణంగా హాస్పిటల్‌ను ఏర్పాటు చేశారు. నేటికీ అదే సిబ్బంది , సౌకర్యాలు, కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఈ హాస్పిటల్‌కు చుట్టుపక్కల రాష్ట్రాలు, సుమారు ఆరు పొరుగు జిల్లాల నుంచి వైద్యం కోసం వస్తుంటారు. కర్నూలు జిల్లా కేంద్ర సర్వజన వైద్యశాలను ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేయడానికి తప్పకుండా కృషి చేస్తాను. ఇటీవలే కేంద్రంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశాను. ఆయన సానుకూలంగా స్పందించారు. దీనిని అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉంది.

జిల్లాలో రైల్వే, రహదారుల అభివృద్ధికి ఎలాంటి కృషి చేయనున్నారు?

ఎంపీ : జిల్లాలో కర్నూల్ నుంచి విశాఖపట్నం, అమరావతికి కనెక్టివిటీని పెంచే దిశగా రైళ్ళ రాకపోకలను కొనసాగించేందుకు ముఖ్యమంత్రి ద్వారా సంప్రదించి కేంద్ర ప్రభుత్వానికి రెఫరెండం చేసేందుకు కృషి చేస్తున్నాం. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాద్ బెంగళూరు క్యారిడార్‌తో పాటు పలు రహదారుల నిర్మాణాలకు ప్రణాళికలు చేపట్టారు. రాయలసీమ ముఖ ద్వారమైన కర్నూలు నుంచి అమరావతికి కూడా హైవే మార్గాలను రూ పొందించేందుకు గతంలోనే ప్రతిపా దించారు. కాగా వైసిపి అధికారంలోకి రావడంతో వాటిని మూలను పడేసింది. ప్రస్తుతం మేం అధికారంలోకి రావడంతో వాటిని నెరవేర్చేందుకు వేగంగా కృషి చేస్తున్నాం. ముఖ్యంగా మా గ్రామ పరిధిలో ఉన్న రైల్వే వ్యాగన్ నిర్మాణ పనులను కూడా పరుగులు పెట్టిస్తాం. రాష్ట్రంలో అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి మూడు పారిశ్రామిక క్యారిడార్లను ప్రకటించింది. అందులో ప్రధానంగా ఉమ్మడి జిల్లాలోని ఓర్వకల్లును గుర్తించడం నిధులు కూడా కేటాయించడం హర్షనీయంగా ఉంది.

ఎంపీగా ఎన్నికవ్వడం పట్ల మీ అనుభూతి ఏమిటి?

ఎంపీ : ప్రజలు గొప్పవారు. ఎంపీటీసీ స్థానం నుంచి ఎంపీగా నన్ను గెలిపించారు. సిఎం చంద్రబాబు అతి సామాన్యుడనైన నన్ను ఎంపీ సీటు ఇచ్చి ఎన్నికల్లో నిలబెట్టారు. ఎంపీగా గెలిచినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఇది అధికారం మాత్రమే కాదు, ఒక బాధ్యతగా భావిస్తున్నాను.

ఎంపీగా జిల్లా అభివృద్ధిలో మీ లక్ష్యం ఏమిటి?

ఎంపీ : జిల్లాలో ప్రజలు అత్యధిక మెజారిటీతో నాకు ఎంపీ స్థానాన్ని కట్టబెట్టారు. ముఖ్యమంత్రికి విష్ణువర్ధన్ రెడ్డికి, ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. జిల్లాను అన్ని విధాల సర్వతో ముఖాభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తాను. శక్తి వంచన లేకుండా జిల్లాలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఇతర అభివృద్ధి పనులు చేపట్టి జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటా. అదే నా ప్రధాన లక్ష్యం.

నిష్పక్షపాతంగా ప్రజల పక్షాన నిలిచిన పత్రిక ప్రజాశక్తి



ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

నిష్పక్షపాతంగా ప్రజల పక్షాన నిలిచి వాస్తవాలను ప్రచురించే పత్రిక ప్రజాశక్తి అని సిపిఐ జిల్లా కార్యదర్శి బి .గిడ్డయ్య అన్నారు. ఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా కష్టాలను ఓర్చుకుంటూ ప్రజలకు పాలకులకు వారధిగా ఉంటూ సూచనలు సలహాలు అందిస్తూ తనదైన శైలిలో ముందుకు నడుస్తుందని అన్నారు. నేటి పరిస్థితుల్లో మీడియా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉండే పత్రికలు కొన్ని అయితే ప్రజల ,కార్మికుల, ఉద్యోగుల, పక్షాన నిలిచి నిర్భయంగా వార్తలు అందిస్తుందన్నారు. అలాంటి పత్రిక 44 వార్షికోత్సవం జరుపు కుంటున్న సందర్భంగా ప్రజాశక్తి యాజ మాన్యానికి సిబ్బందికి హృదయపూర్వక శు భాకాంక్షలు.



ఇది ప్రజల పత్రిక

ప్రజాశక్తి దిన పత్రిక 44 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తి సిబ్బందికి, పాఠకులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రజాశక్తి మరిన్ని వార్షికో త్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజాశక్తి దినపత్రిక ప్రజల కోసం నిరంతరం చేస్తున్న వార్తా రచన కొనసాగించాలని, కార్మికులు, ఉద్యోగలను నిరంతర చైతన్య పరిచే పత్రికగా ప్రజాశక్తి వెలుగొందుతుంది. మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని కోరుకుంటున్నా.

-నదీమ్, జెమ్ కేర్ కామినేని హాస్పిటల్, జనరల్ మేనేజర్

ప్రజల కోసం నిలబడే పత్రిక

కె. విజయ్ కుమార్, ఐలు, ఆల్ ఇండియా కమిటీ సభ్యులు

ప్రజాశక్తికర్నూలు క్రైమ్

ప్రజల కోసం నికార్సుగా నిలబడే పత్రిక ప్రజాశక్తి అని ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐలు జాతీయ కమిటీ సభ్యులు కెంగార విజయ కుమార్ అన్నారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. కార్మికుల కర్షకుల కష్టసుఖాలను తెరపైకి తెచ్చిన పత్రిక ప్రజాశక్తి. పాలకుల ప్రభుత్వాల తప్పులను నిక్కచ్చిగా ఎండకట్టే పత్రిక ఇది. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వాస్తవాల ను సమగ్రంగా కూర్చి వార్తలుగా వడ్డించే పత్రిక. మూఢవిశ్వాసాలపై యుద్ధం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేసే ప్రక్రియను నియంత నిత్యం కొనసాగిస్తుంది. సమ సమాజ స్థాపన ధ్యేయంగా ప్రజలను



చైతన్య పరుస్తూ ఐక్యం చేసే ఉద్యమ పత్రిక. సుదీర్ఘకాలంగా ప్రజలకు మార్గదర్శిగా అభ్యుదయంగా నిలిచే పత్రికగా ఉంటుంది. ఇదే వరవడిని భవిష్యత్తును కొనసాగిస్తూ ముందుకు సాగాలని శుభాకాంక్షలు.

ప్రజల గొంతుక ప్రజాశక్తి

- టిడిపి పాణ్యం ఇన్చార్జి, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

ప్రజల గొంతుక ప్రజాశక్తి దినపత్రిక. ప్రజాశక్తి 44వ వసంతంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో హృదయపూర్వక శుభాకాంక్షలు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతూ సాగుతున్న ప్రజాశక్తి దినపత్రిక కాబోయే రోజుల్లో మరింత కీలక పాత్ర పోషించాలని కోరుకుంటున్నాను. మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని కోరుకుంటున్నా,



ప్రజల కోసమే ప్రజాశక్తి దినపత్రిక



- రామచంద్రయ్య, డిఆర్‌సి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఎండి

ప్రజాశక్తి దినపత్రిక 44వ వసంతంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉంది. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై బలమైన వాణిని వినిపించడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహిస్తుంది. వాస్తవాలను ప్రజలకు తెలియపరచడంలో ప్రజాశక్తి పాత్ర అభినందనీయం. రానున్న రోజుల్లో ప్రజాశక్తి మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని ఆశిస్తూ ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు 44వ వార్షికోత్సవ శు భాకాంక్షలు.

సుందర నగరంగా కర్నూలు

- నగర అభివృద్ధే లక్ష్యం - ప్రజాశక్తితో మేయర్ బివై రామయ్య



ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూల్లో నగరాన్ని సుందరమైన నగరంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ బివై.రామయ్య అన్నారు. నగర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తాను మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత రూ.720 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. ప్రజాశక్తి వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రజాశక్తితో ముఖాముఖిగా మాట్లాడారు...

నగర మేయర్‌గా కర్నూలు నగరాభివృద్ధికి ఏఏ అభివృద్ధి పనులు చేశారు?

మేయర్ : పాలకమండలి అధికారం చేపట్టిన తర్వాత నగర మేయర్‌గా రూ.720 కోట్లతో అభివృద్ధి పనులు చేశాం. అందులో ప్రధానంగా తాగునీరు, మురుగునీటి కాలువలు, పార్కులు, రోడ్లు, పారిశుద్ధ్యం తదితర పనుల కోసం ఖర్చు చేశాం.

నగరంలో కుక్కలు ఎక్కువయ్యాయి. వాటి నియంత్రణకు ఎలాంటి చర్యలు సుకుంటున్నారు?

మేయర్ : కర్నూలులో కుక్కలు ఎక్కువైన సంగతి వాస్తవమే వాటి నియంత్రణ కోసం గార్గేయపురం డంపు యార్డ్ వద్ద కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసేందుకు ఏర్పాట్లు చేశాం. అక్కడ రోజూ 25 కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసేందుకు మాత్రమే వసతులు ఉన్నాయి. దీనితో నగరంలో ఉన్న 52 వార్డులలో పూర్తిస్థాయిలో కుక్కలను నియంత్రించలేకపోతున్నాం. అందుకని గత కౌన్సిల్ సమావేశంలో ప్రతిరోజు 50 కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని తీర్మానం చేశాం.

నగరంలో పారిశుధ్యం పడకేసింది. దీంతో దోమలు ఎక్కువయ్యి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

మేయర్ :కర్నూలు నగర జనాభా కనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులు లేరు. గత సంవత్సరం కాలువలో సిల్టు తీసేందుకు 180 మంది కార్మికులను తీసుకొని పనిచేయించాం. కాంట్రాక్టు సమయం సంవత్సరం పూర్తి అయినందున వారిని తొలగించాం. మళ్లీ కౌన్సిల్లో 200 మందిని తీసుకోవాలని తీర్మానం చేయడం జరిగింది. ప్రభుత్వం నుండి అనుమతి అందిన వెంటనే టిఎల్ఎఫ్ (టౌన్ లెవెల్ ఫెడరేషన్) ద్వారా కార్మికులను తీసుకుంటాం.

నగరంలోని పార్కుల స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయి. వాటి రక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

మేయర్ : గతంలో పార్కులు అన్యాకాంతం అయిన మాట వాస్తవం. ప్రస్తుతం అలాంటి జరగకుండా రక్షణ వలయాలు ఏర్పాటు చేస్తున్నాం ఆ ప్రాంతాల్లో ఇది నగరపాల సంస్థ చెందిన స్థలం అనే బోర్డులు కూడా పెడుతున్నాం. నగరంలో కొన్ని పార్కులను సుందరంగా తీర్చిదిద్దాం. ప్రాధాన్యత క్రమాన్ని బట్టి పార్కులను అభివృద్ధి చేస్తాం.

నగరపాలక సంస్థలో అవినీతి పెరిగిపోయింది. దానినియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

మేయర్ : కేవలం నగరపాలక సంస్థలోనే కాదు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు కూడా అవినీతి కనిపిస్తుంది. అందుకు ప్రజలు కూడా కొంత కారణం. స్పీడ్ యుగంలో పనులు తొందరగా కావాలని తపనతో ప్రజలే అధికారులకు డబ్బులు ఇచ్చి పనులు చేయించుకొని పోతున్నారు. అలా చేయడం వల్ల అందుకు అలవాటు పడ్డవారు వారి పనులను పెండింగ్ చేస్తూ డబ్బులు రానిదే పనిచేయకుండా తయారయ్యారు. ఎవరైనా అలాంటి వ్యక్తులు ఉన్నట్లు మా దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకుంటాం.

నగరంలో వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. ట్రాఫిక్ యంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

మేయర్ : నగరంలో వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడు తుంది. ట్రాఫిక్‌లో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేవిధంగా రోడ్ల విస్తరణ చేసేందుకు చర్యలలో భాగంగా రోడ్డు విస్తరణలో పోయే షాపులు, ఇండ్ల యజమానులతో సమావేశాలు నిర్వహించి వారికి తగిన నష్టపరిహారం ఇచ్చి రోడ్లు వెడల్పు చేసే కార్యక్రమాన్ని చేయాలని చూస్తున్నాం. అందుకు నగర ప్రజలు కూడా సహకరించాలి. నగరంలో వాహనాల రద్దీని నియంత్రించేందుకు రోడ్ సేఫ్టీ సమావేశాలను కూడా నిర్వహించాం.

ఫుట్‌పాత్ కార్మికుల కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

మేయర్ : కర్నూల్ నగరంలో ప్రజలకు ఉపాధి అవకాశాలు లేక డిగ్రీలు చదువుకున్న ఉద్యోగాలు రాక స్వయం ఉపాధి అవకాశాలను ఎంచుకొని రోడ్లపై చిరు వ్యాపారాలు చేసుకుంటున్నారు. వారిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటే మా పొట్ట కొడతారా అని ప్రాధేయపడటంతో వారికి మున్సిపల్ స్థలాలలో చిన్న చిన్న షాపులు పెట్టుకోవడానికి రోడ్ సైడ్ వ్యాపారాలు చేసుకునే వారికోసం షెడ్లను ఏర్పాటు చేస్తున్నాం. వాటి ద్వారా వారు ఉపాధిని పొందవచ్చు.

నగరంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం ఎక్కువైంది. వాటి నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

మేయర్ : ప్రజారోగ్య విభాగం ఎంహెచ్ఓ ద్వారా సానిటరీ ఇన్స్పెక్టర్లు ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల వాడకపు దారులపై దాడులను నిర్వహిస్తూ జరిమానాలు విధిస్తున్నాం. క్యారీ బ్యాగులను వాడకుండా ఉండేవిధంగా వ్యాపారులో అవగాహన కల్పిస్తున్నాం.

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఉన్న షాపులు ఎన్ని ఉన్నాయి? షాపుల ద్వారా అద్దెలు ఎంత వసూలు అయ్యాయి? ఎంత బకాయి ఉంది?

మేయర్ : నగరపాలక సంస్థ పరిధిలో 416 షాపులు ఉన్నాయి. వాటి ద్వారా రూ.1,13,36,379లు అద్దెలు వసూలు అయ్యాయి. షాపుల అద్దెలు ఇంకా రూ.1,74,99,766లు వసూలు కావలసి ఉంది.

వాస్తవాలకు అద్దం ప్రజాశక్తి

సిట్ర సత్యనారాయణమ్మ వైసీపీ జిల్లా అధ్యక్షురాలు



వాస్తవాలకు అద్దం పట్టే పత్రిక ప్రజాశక్తి అని వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షురాలు సిట్రా సత్యనారాయణమ్మ అన్నారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె మాట్లాడారు. ప్రజాశక్తి అంటే మాకు ఎంతో అభిమానం. ప్రజల కోసం నిలబడే పత్రిక. నిజాలను నిర్భయంగా రాసేపత్రిక. పాలకుల తప్పులను ఎండగడుతూ ఎప్పటికప్పుడు వాస్తవాలను ప్రచురించే పత్రిక ప్రజాశక్తి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే దిశగా ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ప్రజాశక్తి నిలుస్తోంది. ఇలాంటి పత్రిక అభివృద్ధి చెందడం ద్వారా సామాన్యుల గొంతును ప్రభుత్వాలకు వినిపిస్తుంది. కార్మికులకు కర్షకులకు అండగా నిలబడుతుంది. గల్లీ రాజకీయాలు మొదలుకొని దేశ రాజకీయాల వరకు సవివరంగా వివరించే పత్రిక. ఇలాంటి పత్రిక దినదిన అభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు.

ప్రజల పత్రిక



ప్రజల పత్రిక ప్రజాశక్తికి 44వ వార్షికో త్సవం సంద ర్భంగా సిబ్బందికి, పాఠకులకు శు భాకాంక్షలు. ప్రజాశక్తి మరిన్ని వార్షికో త్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజాశక్తి దినపత్రిక ప్రజల కోసం నిరంతరం చేస్తున్న వార్తా రచన కొనసాగించాలని, కార్మికులు, ఉద్యోగలను నిరంతర చైతన్య పరిచే పత్రికగా ప్రజాశక్తి వెలుగొందుతుంది. మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని కోరుకుంటున్నా,.

-వెంకటేశ్వర్లు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు